ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 83, పేజీలు : 10+4 వెల : 6.50


దేశాభివృద్ధిలో సివిల్ సర్వీసెస్ అధికారులదే కీలకపాత్ర: వెంకయ్య నాయుడు 5లో

జి20 శిఖరాగ్ర సదస్సుకోసం భారత్‌కు జో బైడెన్

# ఎస్సీ, ఎస్టీ చట్టాలు మరింత కఠినం

## హత్యాచార బాధిత కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం, రూ. 10 లక్షల పరిహారం

## జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ, ఏప్రిల్23 , ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్టీ,ఎస్సీ అత్యాచార నిరోధక చట్ట పరిధిలో కేసుల విచారణ వేగవంతంగా జరగాలని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఈ కేసుల్లో బాధిత కుటుంబాలకు సతర్వ న్యాయం జరగాలన్నారు. ఎస్సీ.ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు, ఆయా ఫిర్యాదుల పరిష్కారంలో సాధిస్తున్న ఫలితాలపై సిఎం జగన్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు,ఉన్నత పోలీసు అధికారులకు కీలకమార్గ దర్శకాలు జారీ చేసారు.ఎస్టీ,ఎస్టీ వర్గాలకు సంబంధించి వచ్చిన అత్యాచార ఘటనలు,ఇతర అంశాలపై ఫిర్యాదులపై అధికారులు స్పందించాలని ఈ సందర్భంగా సిఎం జగన్ స్పష్టం చేసారు.ఈ కేసుల్లో ఫిర్యాదులు వచ్చినప్పుడు సంబంధిత ఫిర్యాదుదారుల పట్ల పోలీసు స్టేషన్‌లో మానవతాదృక్పథంతో వ్యవహరించాలన్నారు. ఫిర్యాదు స్వీకరణస్థాయిలో తమకు పోలీసు అండగా నిలవడం లేదనే అభిప్రాయం రాకూడదన్నారు.తమ హక్కుల రక్షణకు పోలీసులు, ఇతర యంత్రాంగం అండగా నిలుస్తాయనే నమ్మకం ఎస్సీ, ఎస్టీ వర్గాల ఫిర్యాదుదారులకు కలగాలన్నారు. తద్వారా ప్రభుత్వం తమ సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం తీసుకుంటున్న చర్యల పట్ల విశ్వసనీయత కలగాలన్నారు.

ప్రత్యేక కోర్టులపైనా, ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా, బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు. అణగారిన వర్గాలకు మంచి జరగాలన్నారు. ఆ ఉద్దేశంతో హోంమంత్రి మంత్రి పదవిని మళ్లీ ఏస్సీ మహిళ తానేటి వనితకు ఇచ్చామన్నారు.అణగారిన వర్గాలకు అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతోనే, వారికి కంఫర్ట్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పట్టణాభివృద్ధి, పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సరేష్‌ను నియమించామన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు,వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా,నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు. ఎస్సీఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు.ఎస్సీ,ఎస్టీల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు.అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ శోచనీయ పరిస్థితులుండవన్నారు. జరిగిందేదో జరిగిపోయిందన్నారు.ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ఇప్పటికి విపక్షం బుద్ధి మారలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సిఐడిలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తువింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్‌ఒపి పంపాలన్నారు.దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా, లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు. లోటు పాట్లును మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒకసారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు. ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్టీ, ఎస్సీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న నేరాల్లో బాధితులకు రూ.10లక్షల నష్టపరిహారంఇస్తున్న ఏకైక ప్రభుత్వం దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ అని ప్రశంసించారు. ఆరేళ్ల డేటాను చూస్తే 2021లో ఎస్సీ, ఎస్టీల హత్య కేసుల్లో భారీ తగ్గుదల ≫2



ఆదివారం చేవెళ్ల బిజెపి బహిరంగ సభలో ప్రసంగిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# వచ్చేది బిజెపి ప్రభుత్వమే

## సిఎం కెసిఆర్‌ను జైలుకు పంపిస్తాం

### తెలంగాణలో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తాం: అమిత్‌షా

**చేవెళ్ల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** చేవెళ్ల సభ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. వాటిని ఎస్సీ,ఎస్టీ,బీసీలకు కేటాయిస్తామని చెప్పారు. ఓవైసీ అజెండాపై సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారన్న అమిత్ షా కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని విమర్శించారు. మజ్లీస్ అంటే తమకు భయం లేదని, కాంగ్రెస్‌తో కలిసేందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో కెవిఆర్ గ్రౌండ్‌లో బిజెపి చేవెళ్ల లోక్ సభ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్, కెసిఆర్‌పై తీవ్ర విమర్శలు ≫2

## ఇకపై 8 యేళ్లవరకు ప్రైవేటు విద్యాసంస్థలకు గుర్తింపు

### రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,ఏప్రిల్23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యా హక్కు చట్టాన్ని సవరించింది. ఇప్పటి వరకు ప్రైవేటు పాఠశాలల గుర్తింపు మూడేళ్లవరకు ఉంది. ఇకపై ప్రైవేటు పాఠశాలలకు గుర్తింపును ఎనిమిదేళ్లకు పొడిగించింది.ఆ మేరకు ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎంఎల్‌సీలు కల్పలతారెడ్డి, ఎంవీ రామచంద్రారెడ్డి, చంద్రశేఖర రెడ్డిలతో పాటు ప్రైవేటు పాఠశాలల యాజమానులు ప్రభుత్వానికి ఈ విషయంలో వినతి పత్రాన్ని అందించారు.ఆ వినతి పత్రానికి స్పందించి ప్రైవేటు పాఠశాలల గుర్తింపును పెంచినట్లు ప్రభుత్వం తన ఉత్తర్వులో ప్రత్యేకంగా ప్రస్తావించింది. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ప్రతి ఏటా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు స్వయం ధృవీకరణ పత్రాలు సమర్పించేందుకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ప్రత్యేక పోర్టల్‌ను రూపొందించాల్సి ఉంటుంది. ఇందులో అగ్ని మాపక, శానిటరీ, ఆడిట్, తనిఖీల నివేదికలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఏదైనా పాఠశాలలో మూడేళ్లు వరుసగా 20 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత శాతం ≫2

## ఒక్క రోజులో 10,112 కరోనా కేసులు

### 29 మంది మృతి

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23:** భారత్‌లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 10,112 కొత్తకేసులు వెలుగులోకి వచ్చాయి. దీనితో క్రియాశీల కేసులు దేశం మొత్తం మీద ఇపుడు 67,806కి పెరిగాయి. కొవిడ్‌కేసుల పరంగా మొత్తం ఇపుడు 4,48,91,989మందికిపెరిగారు. మరణాలు కూడా 29 సంభవించడంతో మొత్తం మృతుల సంఖ్య దేశంలో 5,31,329కి పెరిగింది. ఇక రోజువారి పాజిటివిటీరేటు 7.03శాతంగా ఉంది. వారం ప్రాతిపదికన చూస్తే 5.43 శాతంగా ఉన్నట్లు వెల్లడి అయింది. క్రియాశీల కేసులు మొత్తం వైరస్ కేసుల్లో 67,806కి పెరిగాయి. అంటే 0.15శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ బులిటెన్ వెలువరించింది. జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.66శాతంగా ఉంది. అలాగే మరణాలరేటు కూడా 1.18శాతంగా ఉంది. ఇప్పటివరకూ దేశంలో రికవరీలు 4,42,92,854 మంది కోటుకు న్నట్లు బులిటెన్‌లో వెల్లడించింది.

# 40 కోట్ల సుపారీపై ఆరా

## 5వ రోజు భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిల విచారణ

### అవినాష్ రెడ్డి విచారణకు సిబిఐ చిన్న బ్రేక్





**హైదరాబాద్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఉమ్మడి ఏపి మాజీమంత్రి వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో హైదరాబాద్ కేంద్రంగా సిబిఐ విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు వరుసగా ఐదవ రోజు ఆదివారం కస్టడీలోకి తీసుకుని విచారించారు. చంచల్‌గూడ జైల్లో రిమాండులో వున్న వీరిని ఉదయం పది గంటల సమయంలో కస్టడీలోకి తీసుకుని వైద్య పరీక్షల తరువాత నేరుగా కోఠిలోని సిబిఐ కార్యాలయానికి తరలించి అక్కడ సాయంత్రం నాలుగు గంటల వరకు భిన్న కోణాల్లో ప్రశ్నించారు. వీరి కస్టడీ సోమవారంతో ముగియనుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో వివేకానంద రెడ్డి హత్యకు సంబంధించి వీలైనంత ఎక్కువ సమాచారం భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిల నుంచి సేకరించాలని భావిస్తున్న సిబిఐ అధికారులు వారిని వరుసగా ప్రశ్నించారు. ఈ కేసులో 40 కోట్ల సుపారి ఇచ్చింది ఎవరు? ఈ నిధుల్లో ఎవరెవరికి ఎంత ముట్టాయి...? వివేకా హత్య జరిగిన రోజున నిం దితులు మీ ఇంట్లో ఎందుకు వున్నారు? వివేకా హత్య కేసులో కీలకనిందితుడైన సునీల్ యాదవ్‌కు కోటి రూపాయలు బదిలీ చేసింది ఎవరు? ఈ డబ్బులు అప్పటికప్పుడు ఎవరు సమకూర్చారు? అని ఇద్దరిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమాచారం.

ఇదే సమయంలో వివేకా హత్య జరిగిన రోజున మీ రెండు సెల్‌ఫోన్లు ఎందుకు స్విచాఫ్ చేశారని భాస్కర్ రెడ్డిని ప్రశ్నించారని సమాచారం. ఇదే ప్రశ్న ఇంతకు ముందు కూడా భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు పలుమార్లు అడగడం గమనార్హం. వివేకా హత్య కేసులో నిందితుడుగా వున్న ఉదయ్ కుమార్ రెడ్డితో మీకున్న సంబంధాలు ఏమిటీ? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. దీంతో పాటు వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వుండి అప్రూవర్‌గామారిన దస్తగిరి వాంగ్మూలం గురించి సిబిఐ అధికారులు భాస్కర్ రెడ్డి, ≫2



సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

## సిఎం భోగాపురం పర్యటనకు

# సర్వం సిద్ధం

### ముఖ్యమంత్రి సభాస్థలి ఖరారు

### ఏర్పాట్లు ప్రారంభించిన యంత్రాంగం

**విజయనగరం, ఏప్రిల్ 23, ప్రభాత వార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి బహిరంగ సభ నిర్వహించే ప్రదేశం ఖరారయ్యింది. మే 3న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి, భోగాపురం మండలం ఎ.రాయవలససవరవిల్లి గ్రామాల వద్ద సిఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం అక్కడ బహిరంగ సభను నిర్వహిస్తారు. ఇక్కడినుంచే చింతపల్లి జెట్టీ నిర్మాణం, తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు పెండింగ్ పనులను ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగసభ స్థలాన్ని, సిఎం కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎంఎల్‌ఏ ≫2



## ఖలిస్థాన్ నేత

# అమృత్‌పాల్ అరెస్టు


### మోగా జిల్లాలోని గురుద్వారాలో లొంగుబాటు

### అసోంలోని డిబ్రూగర్ జైలుకు తరలింపు

**చండీగఢ్, ఏప్రిల్ 23:** ఖలిస్థానీ వేర్పాటువాద నేత, 'వారిస్ పంజాబ్ దె' చీఫ్ అమృత్‌పాల్‌సింగ్‌ను పంజాబ్‌లోని మోగా జిల్లాలో పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేశారు. రోడె గ్రామంలోని ఓ గురుద్వారాలో ఉదయం 7 గంటలసమయంలో అమృత్‌పాల్ లొంగిపోయాడని ట్విట్టర్ వేదిక ద్వారా పంజాబ్ పోలీసులు వెల్లడించారు. భద్రతా కారణాలరీత్యా అమృత్‌పాల్‌ను అసోంలోని డిబ్రూగఢ్ జైలుకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ అనంతరం అమృత్‌పాల్‌ను మొదట బఠిండా వాయుసేన కేంద్రానికి తరలించారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో డిబ్రూగఢ్‌కు తరలించారు. ప్రస్తుతం అదే జైలులో అతడి అనుచరులు కూడా ఉన్నారు.

అరెస్ట్‌కు ముందు అమృత్‌పాల్ గురుద్వారాలో ప్రసంగించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సందర్భంగా 'ఇది ముగింపు కాదు' అని అతడు వ్యాఖ్యా నించినట్లు తెలుస్తోంది. అమృత్ ≫2

# చందనోత్సవం ఏర్పాట్లు అస్తవ్యస్తం



## నిజరూప దర్శనానికి పోటెత్తిన భక్తులు

## అంతరాలయం దర్శనాల్లో ఇబ్బందులు

## ఏర్పాట్లపై శారదా పీఠాధిపతి ఆగ్రహం

**సింహాచలం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** వైశాఖ శుక్ల పక్ష తదియ పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి వారి నిజరూప దర్శనం సింహగిరిపై అంగరంగ వైభవంగా జరిగింది. సుమారు లక్షలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. సింహగిరిపై శనివారం అర్ధరాత్రి నుంచే ఆలయంలో వైదిక కార్యక్రమాలను అర్చకులు ప్రారంభించారు. తెల్లవారుజామున ఒంటి గంటకు స్వామికి సుప్రభాతసేవ నిర్వహించి మేల్కొలుపుతారు. అనంతరం 1.30 గంటల నుంచి విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం పూజలు నిర్వహించారు. రుత్విగ్వరుటణము, పంచ కలశ అవాహనం అనంతరం స్వామి దేహంపై నుంచి చందనాన్ని వెండి బొరిగెల సాయంతో వేరుచేస్తారు. చందనోత్సవం పూర్తిచేసి నిజరూపంలోని స్వామికి ఆరాధన నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున 2.30 నిమిషాలకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు స్వామి తొలిదర్శనం చేసుకున్నారు. 3.30 గంటల నుంచి 4గంటల వరకు దేవదాయశాఖనుంచి, ప్రభుత్వం తరపున నుంచి పట్టు వస్త్రాలు దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ స్వామివారికి సమర్పించారు. ప్రతిఏటా ఆలయ సంప్రదాయం ప్రకారం అనువంశిక ధర్మకర్తలైన పివిజి.రాజు వారుసులు తొలిపూజలు నిర్వహించారు. అనంతరంబోర్డు సభ్యులు, మంత్రులు, శాసనసభ్యులు, కలెక్టరు, న్యాయమూర్తులు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు దర్శించుకున్నారు. సాధారణంగా చందనోత్సవం సింహాద్రి అప్పన్నకు పెద్ద పండుగ ఈ రోజు కోసం సంవత్సరం తరబడి భక్తులు ఎదురు చూస్తుంటారు. మంత్రులు, శాసనసభ్యులు కూడా ప్రత్యేక దర్శనం పాసుల కోసం తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చారు. ఎన్ఎడి జంక్షన్ నుంచి పోలీసు పహరా కాశారు. సాహస్ర ఘటాభిషేకంతో చందనోత్సవం ముగిసింది.

**ఆచారాన్ని మంటగలిపేశారు. : శారదాపీఠాధిపతి**

ఇటువంటి చందనోత్సవం నా జీవితంలో చూడలేదు... విశాఖ శారదా పీఠాధిపతి శ్రీస్వరూపనందేంద్ర సరస్వతి శ్రీవరహలక్ష్మి నృసింహస్వామి వారిని చందన స్వామిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నా జీవితంలో ఇలాంటి చందనోత్సవం చూడలేదని పూర్తిగా సంప్రదాయన్ని మంటగలిపారు అని అన్నారు. భక్తులు పడరాని కష్టాలు పడ్డారని తనే స్వయంగా గంటల సమయం, ఇబ్బంది పడ్డారని స్వామిజీ ఆవేదన వ్యక్తం చేశారు. సింహాద్రినాథుని దర్శనానికి వచ్చిన స్వరూపనంద, స్వాత్మనంద సర్వసతి స్వాములకు ఘట్‌రోడ్డు నుంచి ఆలయంలోకి వెళ్లేవరకు అష్టకష్టాలు పడ్డారు. సింహగిరి చేరడానికి గంటన్నర సమయం పట్టింది. సింహచలంకి దేవాల ≫2

## పూంఛ్‌లో సైనిక వాహనంపై ఉగ్రవాదుల మెరుపుదాడి 5లో



తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బిజెపి బహిరంగసభలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తదితరులు

# 40 కోట్ల సుపారీపై ఆరా

≫ఉదయ్ కుమార్ రెడ్డిలను మరోమారు ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. వివేకా హ త్యకు గురికాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు ఎందుకు చెప్పాల్సి వచ్చిందని, నిజం చెబితే పులివెందులలో ఘర్షణలు చెలరేగే ప్రమాదం వుందని మీరు చెప్పిన మాటలు నిజమేనా? అని భాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిలను సిబిఐ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. దీంతో పాటు వివేకా హత్య జరిగిన ముందు రోజున శివ శంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్ రెడ్డిలు, సునీల్ యాదవ్‌లు మీ ఇంట్లో ఎందుకు వున్నారు.? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు మరోమారు ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ కేసులో కీలక నిందితుడుగా వున్న ఉదయ్ కుమార్ రెడ్డితో మీకు ఎంతకాలం నుంచి సంబంధాలు వున్నాయి? ఈ సంబంధాలు ఏమిటీ...? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమాచారం. ఇదే విషయమై ఉదయ్ కుమార్ రెడ్డిని కూడా సిబిఐ అధికారులు ప్రశ్నించి సమాధానాలు రాబట్టినట్లు సమాచారం. అప్పట్లో ఆయన హత్యకు ఆర్థిక లావాదేవీలు, కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధాల గురించి మాట్లాడని మీరు ఇప్పుడు వీటి గురించి పదే పదే మాట్లాడం వెనుక గల కారణాలు ఏమిటీ...? అని సిబిఐ అధి కారులు భాస్కర్ రెడ్డిని, సిబిఐ అధికారులు ప్రశ్నించారని తెలిసింది. మీరుచెబితేనే వివేకానంద రెడ్డినిహత్య చేసినట్లు దస్తగిరి చెబుతున్నాడు? ఇది నిజంకాదా?అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమాచారం. వివేకానంద రెడ్డి హత్య తరువాత అరెస్టయిన వారంతా ఆ తరువాత మీతో పలుమార్లు ఎందుకు భేటీ అయ్యారు? ఇందుకు గల కారణాలు ఏమిటీ? అని భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు ప్రశ్నించారని సమా చారం. కాగా ఆదివారం నాడు సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని విచారించలేదు. శనివారం కూడా ఆయనను విచారించని సంగతి తెలిసిందే. కాగా భాస్కర్ రెడ్డి, ఉదయ్‌కుమార్ రెడ్డిల కస్టడీ సోమవారంతో ముగియనుండడంతో చివరి రోజున అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారించే వీలుందని తెలుస్తోంది. ముగ్గురిని కలిపి మరోదఫా విచారించే వీలుందని సమాచారం. సోమవారం నాడు అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ చేయనుండడం, మంగళవారం నాడు హైకోర్టు కూడా తీర్పు వెల్లడించనుండడం విదితమే.

## విద్యాసంస్థలకు గుర్తింపు

≫ఉంటే కచ్చితంగా ఆ స్కూల్‌ను మూసివేయాలి. ఒక పాఠశాల అయిదేళ్లు వరుసగా మూసేసి ఉంటే దాన్ని పునఃప్రారంభించేందుకు కొత్త అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతి పాఠశాల అడ్మినిస్ట్రేషన్, ఆడిట్ నివేదికలను సెప్టెంబరు 30లోపు సంబంధిత అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. పాఠశాల భవనం ఆరు మీటర్లు కంటే తక్కువ ఎత్తు ఉంటే అగ్నిమాపకశాఖ అనుమతులు అవసరంలేదు. ఇసుక బకెట్, నీళ్ల బకెట్ లాంటి వాటిని తప్పని సరిగా అందుబాటులో ఉంచుకోవాలని ఉత్తర్వుల్లో నిర్దేశించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా అర్హత కలిగిన సిబ్బందిని నియమించుకోవాలని ప్రభుత్వం తన ఉత్తర్వులో స్పష్టం చేసింది.

# ఎస్సీ, ఎస్టీ చట్టాలు మరింత కఠినం

≫ కన్పించిందన్నారు. అత్యాచార కేసుల్లో(376ఐపిసి) 17శాతం తగ్గుదల కన్పించిందన్నారు. ఆస్తులకు నిప్పుపెట్టిన కేసుల్లో 46శాతానికిపైగాఇతర ఐపీసీ కేసుల్లో 11శాతంపైగా ఎస్సీ, ఎస్టీ 18శాతం పైగా తగ్గుదల కన్పించిందన్నారు. ఈ పరిధిలో కేసులను అత్యంత వేగవంతంగా పరిష్కరిస్తున్నామన్నారు. విజయవాడలో దివ్యాంగురాలైన యువతిపై అత్యాచార ఘటనలో నిందితులకు దిశ చట్టపరిధిలో అతివేగంగా శిక్షలు పడే విధంగా చేసిన అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎస్టీ, ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు. తప్పుచేసిన వారు తమ వారైనా సరే. సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు. అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారం, హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నేరవేరుస్తుందన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు. కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహారించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు. వారి పట్ల ఎవ్వరైనా నిర్లక్ష్యంగా వ్యవహారించిన సహించమన్నారు.. చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ, నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా, కఠినంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేసారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు, సూచనలపై తీసుకోవాలి ్న చర్యలపై అధికారులు పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఈ అంశంపై స్పష్టమైన విధి, విధానాలతో కార్యచరణకు దిగాలన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై. వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడులకు వ్యతిరేకంగా రూపొందించిన చట్టంపై ప్రజలం దరికి, కీలకంగా దళిత, గిరిజన, ఆదివాసీ వర్గాలకు విస్తృత ప్రచారంద్వారా అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను అడ్డుకునేందుకు యత్నించే అరాచక శక్తులను అత్యంత కఠినంగా అణచివేసేందుకు పూర్తి స్థాయి నిఘాను ఏర్పాటు చేసింది. ఎస్టీ., ఎస్సీ అత్యాచార చట్టాల పరిధిలో ఏ కేసు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలకు తీసుకోవాలని నిర్ణయించారు. ఎస్టీ, ఎస్సీ వర్గాలకు చెందిన బాలికలపై లైంగిక వేధింపులు, దాడులు, అత్యాచార ఘటనల్లో దోషులను నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించాలని నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా ఈ కుటుంబాలకు తక్షణం నష్టపరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అన్ని సందర్భాల్లో అండగా నిలిచేందుకు వీలుగా అత్యాచార నిరోధక చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎస్టీ, ఎస్సీ వర్గాల హక్కులకు భంగం వాటిల్లితే సహించేది లేదన్నారు. దళిత, ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చివెప్పారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా, నిర్లక్ష్యంగా వ్యవహారించిన ఎస్సై, సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు, హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు, రూ. 10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు. జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశంకావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.

# వచ్చేది బిజెపి ప్రభుత్వమే

≫ చేశారు. ప్రధాని కావాలని సిఎం కెసిఆర్ కలలు కంటున్నారు కానీ ఢిల్లీలో ప్రధాని కుర్చీ ఖాళీగా లేదన్న విషయాన్ని కెసిఆర్ గుర్తించుకోవాలని సూచించారు. వచ్చే ఇన్నికల్లో మళ్లీ బిజెపినే గెలుస్తుందని, దేశానికి ప్రధానిగా మోడీనే బాధ్యతలు చేపడుతారని తెలిపారు. కెసిఆర్ ముందు తన సిఎం సీటును కాపాడుకుంటే చాలని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని, బిజెపి సర్కార్ రావాలా? వద్దా? ఢీల్లీలోని ప్రధాని మోడీకి వినపడేలా ప్రజలు నినందించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. 9 ఏళ్ళుగా తెలంగాణలో అవినీతి పాలన సాగుతుందని, బిఆర్ఎస్ అవినీతి పాలనను చరమగీతం పాడి బిజెపి పాలనను తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. తెలంగాణలో అవినీతితో కూడిన కుటుంబ పాలనకు అంతం చేయాలని, అవినితికి పాల్పడుత్ను వారెంతటి వారైనా ఊరుకునేదిలేదని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కుతగిన గుణపాఠం చేప్పాలన్నారు. సిఎం కెసిఆర్ చేస్తున్న అవినతిని కేంద్ర ప్రభుత్వం గమనిస్తుందని, త్వరలో కెసిఆర్‌ను జైలుకు పంపిస్తామన్నారు. పేపర్ లీకెజీలపై ప్రశ్నించిన రాష్ట్ర అద్యక్షుడు బంది సంజయ్‌ను అరెస్ట్ చేస్తారా? ఎం తప్పు చేశాడని అరెస్ట్ చేశారు? అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టలకు బిజెపి నాయకులు కార్యకర్తలు ఎప్పుడు భయపడరని, బిజెపి నాయకులకు అండగా ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం అరెస్టలు చేయడం మొదులపెడితె సిఎం కెసిఆర్ ఇంట్లోఎవరు కూడ మిగులరన్నారు. తెలంగాణలో యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, యువత అందోళన చేందుతుంటే ప్రభుత్వంకు చీమకుట్టినట్లు కూడ ఖావడంలేదన్నారు. పేపర్ లీక్ ఘటనలపై సిఎం కెసిఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉద్యోగాలో కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తి చేయాడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్రంలో అమలు కానివ్వడంలేదని, కెసిఆర్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలను మోడీ సర్కార్‌నుండి దూరం చేయాలేవన్నారు. బిఆర్ఎస్ పెట్టి సిఎం కెసిఆర్ ప్రధాని కావాలని చూస్తున్నారని, పిఎం కూర్చి ఖాళీగా లేదని, పగటి కలలు కంటున్న సిఎంకు తగిన గుణపాఠం చేప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో మూడవ సారి కూడ ప్రధానిగా మోడీనే ప్రమాణం స్వీకారం చేస్తాడన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:23/04/23

DAY - SINGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 786332
2nd Prize Rs.7000/- 60124
3rd Prize Rs.3500/-
04029 13419 25760 29467 63588
67835 82150 85494 89410 97727
4th Prize Rs.200/-
0431 0482 2553 3154 5123 5690 5814
6538 8815 9988
5th Prize Rs.100/-
0372 1821 2397 3845 3924 4872 5300
6511 6636 9943
6th Prize Rs.50/-
0053 1410 2577 5452 6422 7459 8770
0130 1453 2602 5456 6445 7597 8787
0268 1483 2808 5611 6602 7621 8808
0324 1664 3020 5717 6696 7683 9169
0423 1666 3063 5726 6821 7985 9208
0585 1693 3114 5761 6829 7992 9625
0679 1858 3349 5858 6936 8167 9705
0798 1877 3400 5878 6978 8185 9839
0866 1911 3487 5897 7080 8380 9898
1027 2079 3555 5926 7205 8431 9954
1135 2108 4139 5964 7310 8449
1199 2164 4166 6001 7367 8462
1348 2396 4244 6093 7388 8549
1391 2458 4374 6207 7400 8575
1402 2546 5301 6274 7422 8596

DAY - KUIL SERIES Dr No:183
1st Prize Rs.100000/- 366794
2nd Prize Rs.7000/- 24170
3rd Prize Rs.3500/-
05620 12922 39703 41879 63935
71765 74547 85098 86162 88892
4th Prize Rs.200/-
0509 1529 2946 3245 4273 4720 5139
7678 8895 9888
5th Prize Rs.100/-
0390 1418 4781 6436 7323 7460 8502
8647 8806 9394
6th Prize Rs.50/-
0013 1116 2732 3861 5372 6516 9198
0100 1132 2765 3957 5588 6670 9437
0208 1260 2799 4019 5782 6795 9463
0446 1508 3065 4027 5802 6886 9503
0478 1514 3229 4179 5804 6963 9538
0604 1518 3337 4242 6072 6994 9788
0688 1673 3398 4758 6084 7742 9838
0721 1675 3457 4780 6126 8262 9865
0753 1787 3500 4860 6185 8281 9878
0782 2003 3580 4928 6233 8283 9955
0834 2146 3621 5030 6262 8449
0917 2345 3769 5208 6303 8507
0920 2513 3787 5326 6346 8805
1017 2611 3807 5351 6356 9032
1076 2639 3813 5360 6498 9162

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:23/04/23

DAY - ROSA SERIES Dr No:183
1st Prize Rs.100000/- 739826
2nd Prize Rs.7000/- 50651
3rd Prize Rs.3500/-
02471 23484 24514 35129 39524
46412 52496 53886 62632 90997
4th Prize Rs.200/-
0182 0702 0961 1881 2185 3491 4536
6209 6228 6266
5th Prize Rs.100/-
0181 0188 0988 1127 2233 2907 4202
6655 8167 8832
6th Prize Rs.50/-
0032 1044 2507 4280 6205 7947 9424
0038 1212 2565 4306 6282 8027 9491
0143 1244 2613 4307 6526 8166 9497
0162 1301 2664 4349 6548 8300 9522
0169 1382 2715 4355 6605 8517 9579
0228 1400 2777 4550 6699 8540 9636
0259 1836 2802 4634 6792 8856 9683
0364 1849 2995 4636 6794 8880 9746
0429 1875 3117 4696 6951 8935 9856
0435 1956 3224 4842 6958 8971 9995
0562 2011 3341 5325 7031 9020
0700 2046 3372 5460 7256 9047
0859 2338 3578 5510 7534 9093
0953 2394 3891 5703 7703 9197
0980 2415 4113 5749 7865 9243

DAY - DEAR SERIES Dr No:183
1st Prize Rs.100000/- 546235
2nd Prize Rs.7000/- 92612
3rd Prize Rs.3500/-
05972 21888 22887 27471 29140
32010 73980 78037 81460 84045
4th Prize Rs.200/-
0817 1480 1772 2021 2296 2933 5505
6712 8266 9148
5th Prize Rs.100/-
0145 1909 2185 2267 2284 5284 7974
8107 8334 9406
6th Prize Rs.50/-
0087 1869 2926 5010 6360 7241 8958
0110 1895 2998 5124 6407 7255 9027
0515 2118 3164 5315 6442 7349 9080
0546 2177 3166 5356 6574 7866 9340
0675 2231 3184 5371 6591 8111 9379
0732 2244 3407 5547 6695 8194 9727
0824 2584 3561 5687 6801 8294 9773
0945 2607 3620 5757 6903 8388 9809
0975 2611 3691 5854 6926 8415 9844
1215 2624 3738 5911 6927 8463 9944
1325 2625 3748 5924 6980 8497
1403 2705 4399 6056 6998 8725
1445 2845 4643 6074 7053 8737
1573 2850 4671 6097 7183 8846
1846 2867 4883 6190 7225 8937

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:23/04/23

DAY - THANGAM SERIES Dr No:183
1st Prize Rs.100000/- 414271
2nd Prize Rs.7000/- 60535
3rd Prize Rs.3500/-
10256 21892 29622 43012 43328
58587 67053 88203 88975 94814
4th Prize Rs.200/-
1024 2110 3166 3216 5000 7714 7815
7937 9022 9071
5th Prize Rs.100/-
1112 1414 2283 2847 3471 3479 7154
7594 7724 7749
6th Prize Rs.50/-
0059 0856 2417 4139 5856 6686 8197
0113 0924 2619 4144 5876 6695 8318
0114 1074 2665 4272 5879 6765 8655
0237 1223 2720 4575 6086 6781 8793
0255 1263 2954 4649 6127 6832 8915
0314 1271 3009 4730 6164 6878 9170
0398 1307 3039 4803 6276 6958 9278
0412 1314 3062 5070 6284 6965 9326
0507 1465 3278 5353 6302 7259 9481
0514 1529 3300 5367 6340 7475 9773
0601 1636 3474 5680 6351 7623
0649 1795 3535 5698 6364 7630
0691 2167 3556 5780 6395 7785
0788 2235 3634 5787 6521 7941
0820 2284 3876 5847 6552 8013

DAY - VAIRAM SERIES Dr No:42
1st Prize Rs.50000/- 173748
2nd Prize Rs.7000/- 14641
3rd Prize Rs.3500/-
19569 19651 27773 34655 43505
49867 83042 85525 91298 93470
4th Prize Rs.200/-
0760 0817 0976 1305 3673 4673 7406
8538 9309 9407
5th Prize Rs.100/-
1157 1427 2251 2462 2791 5225 5724
5873 6707 8845
6th Prize Rs.50/-
0354 1471 3522 4947 6458 7895 9444
0488 1525 3545 4981 6626 7983 9457
0598 1576 3592 5051 6645 8112 9490
0625 1608 3622 5277 6670 8342 9510
0799 1818 3867 5338 6716 8444 9557
0819 1867 3895 5521 6932 8459 9610
0848 2594 3938 5759 6995 8460 9677
0850 2624 3957 5866 7029 8769 9782
0936 2785 4168 5945 7071 8784 9835
1010 2813 4212 5968 7106 9020 9896
1136 2830 4285 5971 7129 9052
1193 3102 4311 6267 7428 9071
1217 3162 4406 6297 7433 9076
1242 3193 4614 6374 7546 9413
1361 3445 4678 6397 7834 9417

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:23/04/23

DAY - NALLANERAM SERIES Dr No:183
1st Prize Rs.50000/- 462939
2nd Prize Rs.7000/- 68520
3rd Prize Rs.3500/-
04366 09945 18091 39066 56643
71352 80417 81924 82228 93732
4th Prize Rs.200/-
0123 1310 1889 4175 5663 7482 8306
8760 9769 9900
5th Prize Rs.100/-
0620 2675 2776 3559 5142 5260 5490
5502 6674 6726
6th Prize Rs.50/-
0010 1513 2649 5052 6336 7414 8769
0074 1515 3029 5091 6436 7435 8881
0241 1527 3203 5126 6492 7676 8925
0283 1607 3449 5270 6567 7860 9130
0304 1742 3774 5310 6623 7935 9143
0314 1869 3954 5439 6846 8034 9152
0566 1987 4012 5641 6865 8068 9670
0708 2013 4131 5675 6889 8120 9785
0737 2020 4143 5742 6895 8123 9893
0802 2067 4269 5814 6917 8496 9928
0872 2085 4375 5869 6954 8541
0928 2243 4661 5876 7016 8635
0966 2351 4692 6044 7022 8697
1119 2412 4965 6155 7146 8706
1174 2509 5013 6275 7275 8754

DAY - MANI SERIES Dr No:42
1st Prize Rs.50000/- 679638
2nd Prize Rs.7000/- 16962
3rd Prize Rs.3500/-
02179 07918 21041 26055 48680
62020 62503 77456 78467 79593
4th Prize Rs.200/-
1548 1633 3730 4351 6202 6211 7587
8036 8166 8333
5th Prize Rs.100/-
0590 0724 0971 1482 1970 3772 4047
4249 4559 8367
6th Prize Rs.50/-
0165 1511 2468 3621 5248 7041 9296
0238 1579 2500 3750 5401 7072 9380
0304 1604 2533 3791 5472 7097 9514
0322 1647 2575 3842 5728 7106 9587
0332 1914 2733 4014 6056 7291 9642
0504 1948 2784 4020 6074 7473 9725
0572 1988 2882 4522 6306 7515 9879
0819 1993 2886 4545 6309 7673 9886
0832 2007 3019 4923 6428 7735 9966
0953 2056 3052 5049 6451 7882 9973
1223 2121 3204 5055 6491 8021
1248 2181 3267 5180 6519 8650
1269 2208 3400 5190 6528 9164
1305 2224 3551 5224 6755 9180
1431 2271 3616 5238 6782 9295

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:23/04/23

DAY - KUMARAN SERIES Dr No:183
1st Prize Rs.50000/- 135205
2nd Prize Rs.7000/- 47622
3rd Prize Rs.3500/-
00551 03112 10377 21408 37288
45986 49900 56743 72816 87010
4th Prize Rs.200/-
0058 1205 1500 3973 4029 5156 7160
7908 9038 9061
5th Prize Rs.100/-
0527 1469 2302 3145 3206 3614 5932
6476 8220 9333
6th Prize Rs.50/-
0207 1981 3009 4942 5729 7036 9121
0352 2037 3020 5002 5759 7220 9175
0513 2096 3625 5045 5841 7335 9216
0812 2172 3807 5147 6223 7441 9296
0988 2174 3963 5196 6244 7602 9321
1000 2206 4232 5272 6307 7636 9431
1118 2232 4233 5300 6313 7839 9635
1129 2321 4273 5319 6365 8086 9730
1358 2367 4355 5365 6424 8097 9907
1361 2370 4362 5494 6628 8149 9985
1431 2714 4461 5501 6757 8688
1442 2904 4582 5555 6804 8703
1465 2917 4791 5635 6851 8884
1531 2920 4798 5643 6881 9020
1927 2990 4802 5697 7012 9098

DAY - VISHNU SERIES Dr No:183
1st Prize Rs.50000/- 353201
2nd Prize Rs.7000/- 58304
3rd Prize Rs.3500/-
18042 35522 42322 49417 60703
78498 83735 84666 97411 99345
4th Prize Rs.200/-
0272 0615 1017 2542 3830 4521 8458
8679 8771 9351
5th Prize Rs.100/-
0134 1374 1707 2336 3429 5717 7222
8885 8964 9284
6th Prize Rs.50/-
0100 1754 3545 5214 6508 7762 9296
0150 1917 3885 5255 6666 7766 9312
0154 2144 3921 5315 6758 7894 9615
0156 2632 3945 5585 6882 7959 9620
0331 2748 4025 5671 6954 8174 9638
0452 2749 4127 5674 6969 8197 9641
0460 2753 4164 5684 6987 8431 9753
0490 2856 4173 5701 7044 8435 9836
0702 2943 4294 5949 7122 8441 9856
0931 2950 4346 6061 7235 8526 9935
0964 3027 4360 6099 7273 8575
1020 3097 4398 6130 7313 8761
1081 3118 4559 6393 7367 8844
1212 3176 4677 6418 7569 8916
1235 3350 5178 6457 7606 8985

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:23/04/23

SWARNALAXMI SERIES Dr No:183
1st Prize Rs.50000/- 795113
2nd Prize Rs.7000/- 62681
3rd Prize Rs.3500/-
16732 27519 38200 49413 51151
73317 73949 84803 95321 95846
4th Prize Rs.200/-
0268 1067 2216 2377 4546 6492 7982
8052 8882 9956
5th Prize Rs.100/-
1116 3918 5359 6347 6705 6759 6800
8592 8765 9757
6th Prize Rs.50/-
0008 1322 2666 4339 6085 7340 8519
0053 1538 2753 4506 6087 7358 8522
0143 1826 2868 4962 6206 7364 8825
0322 1829 2968 5041 6234 7423 8905
0703 1848 3053 5069 6297 7497 8930
0827 1899 3082 5074 6329 7530 9156
0850 2055 3170 5340 6489 7628 9521
0863 2191 3344 5367 6506 7657 9686
0868 2260 3431 5429 6558 7683 9958
0909 2270 3583 5440 6588 7699 9960
0913 2288 3605 5488 6915 7740
0948 2446 3688 5527 6967 7778
1029 2569 3841 5839 7210 7974
1140 2582 3896 6042 7304 8367
1296 2585 3952 6079 7329 8398

DAY - LION SERIES Dr No:42
1st Prize Rs.50000/- 126858
2nd Prize Rs.7000/- 59264
3rd Prize Rs.3500/-
15476 26236 48191 48985 59583
61202 61874 72918 83604 94316
4th Prize Rs.200/-
0562 1865 2420 3334 3387 4308 6102
6897 7259 8241
5th Prize Rs.100/-
0077 1034 3116 3775 4235 5095 5292
6341 8348 8456
6th Prize Rs.50/-
0007 0953 2586 5116 6509 7710 8953
0009 1029 2749 5142 6751 7744 9204
0066 1179 2781 5215 6817 7844 9242
0072 1363 2866 5241 6835 7971 9466
0135 1383 2956 5281 6851 8029 9489
0179 1462 3066 5346 6877 8039 9579
0211 1464 3450 5504 7070 8044 9693
0298 1666 3528 5636 7113 8138 9700
0320 1750 3700 5908 7140 8401 9789
0437 2029 3842 5990 7203 8450 9810
0481 2124 4164 6136 7437 8466
0736 2233 4537 6169 7476 8513
0836 2267 4755 6215 7494 8525
0935 2356 4880 6250 7608 8538
0952 2456 5043 6462 7660 8548



ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ఆదివారం నిరసన ప్రదర్శన కొనసాగిస్తున్న రెజ్లర్లు బజ్‌రంగ్ పునియా, వినేష్ ఫొగట్ తదితరులు

# చందనోత్సవం ఏర్పాట్లు అస్తవ్యస్తం

≫యానికి శాశ్వత ఇఒని నియమించకపోవడంపై ప్రభుత్వ తీరును స్వామిజీ తప్పుబట్టారు. పోలీసులు వ్యవహారశైలిని స్వామిజీ తప్పుబట్టారు. అంతరాలయంలోకి విచ్చలవిడిగా భక్తులు, పోలీసులు తిరగడం స్వామిజీ ఆవేదన వ్యక్తం చేశారు.

**చందనోత్సవం ఏర్పాట్లు పై గందరగోళం**

సింహాద్రినాధుని నిజరూప దర్శనంలో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. దేవదాయశాఖ మంత్రి, కలెక్టరు, పోలీసు కమిషనర్ స్వయంగా సింహగిరిపైన ఉన్నప్పటికి పరిస్థితి గందరగోళంగా మారిపోవడం గమనార్హం. సి.ఎం. పాటు ప్రభుత్వ పెద్దలందరిని నిందిస్తూ భక్తులు నినాదాలు చేశారు. క్యూలైన్లలో భక్తులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. భక్తులు తమకు కేటాయించిన సమయానికి రాలేదని, అందరూ ఒకేసారి వచ్చేయడంతో ఈ పరిస్థితి ఎదురైందని మంత్రి మీడియాకు సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు.

**ప్రోటోకాల్ టికెట్ ఇష్టారాజ్యంగా ....**

1500 రూపాయలు టికెట్లు భారీగాసంఖ్యలో ఇవ్వడంతోవారంతా ఒక్కసారిగా వచ్చి పడ్డారు. అధికారులు ప్రకటించడానికి భిన్నంగా పరిస్థితులు నెలకొన్నాయి. నిజమైన ప్రోటోకాల్ భక్తులు గంటలు తరబడి రద్దీలో ఉండిపోయారు. కలెక్టర్, పోలీసు, ఉన్నతాధికారులు సైతం నియంత్రించే ప్రయత్నం చేసినప్పటికి పరిస్థితి అదుపు తప్పింది. 1000, 300 ఉచిత దర్శనం క్యూలోని భక్తులకు లోపలకు వెళ్తున్న భక్తులు తలకాయలు తప్ప ఏమి కనిపించ లేదు. ఈ నేపథ్యంలో భక్తులు గట్టిగా కేకలు వేశారు. ఘట్‌రోడ్డులో ఆర్.టి.సి. బస్సు మెరాయించడంతో తీవ్ర అంతరాయం ఏర్పడింది. చాలా మంది ప్రముఖులు వాహనాలు ఘట్‌రోడ్డు ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయాయి. మెట్లమార్గం కూడా ఖాళీ లేని పరిస్థితి నెలకొంది. మెట్ల మార్గం కూడా బాగులేక భక్తులు తీవ్ర ఇబ్బందికి గురి అయ్యాయి. ఇంజనీరింగ్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని భక్తులు వాపోయారు.

**అందరూ వివిఐపిలే ....**

చందనోత్సవం దర్శనానికి వచ్చినవారు అంతా వివిఐపిలే దానికి కారణంగా అధికారులు ఇచ్చిన 1500 రూపాయలు ప్రోటోకాల్ టికెట్ అని చెప్పాలి. ముందుగా ఎమ్మెల్యే అన్న మంత్రులకు 6 టికెట్‌లే అన్న ఇఒ వందల సంఖ్యలో పాసులు ఇచ్చేసి సామాన్య భక్తుల ఉసురు పోసుకున్నారు. ఒక మంత్రి దాదాపు, నాలుగు వందల టికెట్‌లకు పైగా పట్టుకుపోయారట. మరో మాజీ మంత్రి రెండు వందల టికెట్లు ఎగరేసుకు పోయారట. తెలంగాణ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల పేర్లతో వేలాది టికెట్లు బయటికి వచ్చేశాయి. దీంతో అందరు వివిఐపిలే అయిపోవడంతో గందరగోళం పరిస్థితి ఏర్పడింది.

# అమృత్‌పాల్ అరెస్టు

≫ పాల్ అరెస్టయింది ఖలిస్థాన్ వేర్పాటువాది జర్నైల్‌సింగ్ భింద్రన్‌వాలే స్వగ్రాయం కావడం గమనార్హం. మార్చి 18నుంచిదాదాపు నెలరోజులకుపైగా అమృత్‌పాల్ కోసం పంజాబ్ పోలీసులు గాలిస్తున్నారు. అమృత్‌పాల్‌పై నేషనల్ సెక్యూర్టీ యాక్ట్‌ను మోపారు. అమృత్‌పాల్ భార్య కిరణ్‌దీప్ కౌర్‌ను అరెస్ట్ చేసిన కొన్నిరోజులకే అతడిని కూడా అరెస్ట్ చేయడం గమనార్హం. అమృత్‌సర్‌లోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆమెను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. లండన్‌వెళ్లేందుకు విమానాశ్రయానికిచేరుకోగా, కౌర్‌నుగుర్తించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

**ముందే సమాచారమిచ్చాడా..?**

అమృత్‌పాల్ అరెస్ట్ విషయంలో రోడె గ్రామంలోని గురుద్వారాకు చెందిన జ్ఞానీ జస్బీర్‌సింగ్ చెబుతున్న కథనం ప్రకారం అతడు పోలీసులకు లొంగిపోతానని ముందే సమాచారమిచ్చాడు. శనివారం రాత్రే గురుద్వారాకు చేరుకున్నాడు. తాను ఎక్కడ ఉన్నదీ తెలియజేస్తూ ఫోన్ చేసి ముందే చెప్పాడు. దాంతో, ఇంటెలిజెన్స్ ఐజి నేతృత్వంలోని పోలీసులు అక్కడకు చేరురొని అరెస్ట్‌చేసి తీసుకెళ్లారని జస్బీర్ సింగ్ తెలిపారు.

**పంజాబ్‌లో భద్రతా చర్యలు**

అమృత్‌పాల్ అరెస్ట్‌తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పంజాబ్ పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం, అకాల్‌తక్త్‌తోపాటు, అమృత్‌పాల్ స్వగ్రామం జల్లపూర్‌ఖేడాలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్లు, ఎస్ఎస్‌పిలను పంజాబ్ ప్రభుత్వం ఆదేశించింది.

**అన్ని దారులూ మూసేశాం: ఐజిపి సుఖ్‌చైన్‌సింగ్‌గిల్**

అమృత్‌పాల్‌పై జారీ చేసిన నేషనల్ సెక్యూరిటీ యాక్ట్ వారెంట్‌ను ఆదివారం ఉదయం అమలు చేశామని పంజాబ్ ఐజిపి సుఖ్‌చైన్‌సింగ్‌గిల్ తెలిపారు. ఉదయం 6..45 సమయంలో రోడె గ్రామంలోని గురుద్వారాలో అరెస్ట్ చేశామని తెలిపారు. అతని అరెస్ట్ కోసం పంజాబ్ పోలీసులతో ఇంటెలిజెన్స్ విభాగం సంయుక్త ఆపరేషన్ చేపట్టిందన్నారు. పంజాబ్ పోలీసులకు వచ్చిన ముందస్తు సమాచారం ఆధారంగానే అరెస్ట్ జరిగిందన్నారు.

## వారం - వర్జ్యం

**24-4-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
చవితి ఉ.08-34; మృగశిర రా.02-13
వర్జ్యం ఉ.06-42 ల 08-23
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

# సర్వం సిద్ధం

≫ బడుకొండ అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్, ఎస్పి దీపిక ఆదివారం ఉదయం పరిశీలించారు. సభా వేదిక, విఐపి గ్యాలరీ, హెలీప్యాడ్, పైలాన్ ఏర్పాటు, వాహనాలకు పార్కింగ్ తదితర అంశాలపై చర్చించి ఖరారు చేశారు. హెలీప్యాడ్ కోసం ఏ రాయవలస వద్దనున్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి ఆమోదించారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్‌డిఓ ఎంవి సూర్యకళ, ఆర్ అండ్‌బి ఎస్ఈ జయశ్రీ, ఇఇ రమణ, తాశిల్దార్ కె.శ్రీనివాసరావు, ఎయిర్‌పోర్ట్ భూసేకరణ సమన్వయాధికారి అప్పలనాయుడు, జిఎంఆర్ సిఈఓ మణ్మయ్, ప్రాజెక్టు మేనేజర్ రామరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**ఉత్తరాంధ్రకు తలమానికం : జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు తలమానికమని, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, మే 3న శంకుస్థాపన చేయడం ద్వారా, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కలను ముఖ్యమంత్రి నెరవేర్చనున్నారని అన్నారు. ఇటీవలే శ్రీకాకుళం జిల్లాలో మూలపేట సీ పోర్టుకు సిఎం శంకుస్థాపన చేశారని, విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించారని, ఇప్పుడు జిల్లాలో ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేయడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని, ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతోమందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. అందువల్ల ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని, విజయవంతం చేయాలని ఆయన జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.

**సభను విజయవంతం చేయాలి:ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు**

మే 3న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన చేయనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లిమర్ల ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు పిలుపునిచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయం కేవలం తమ నియోజకవర్గానికే కాకుండా, ఉత్తరాంధ్ర జిల్లాలకే ఎంతో ప్రతిష్టాత్మకమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం భూసేకరణ చేయకుండానే, ఎన్నికల ముందు హడివిడిగా ఉత్తుత్తి శంకుస్థాపన చేసిందని విమర్శించారు. నిర్వాసితులు, నాయకులపై 18 కేసులు నమోదు చేసి, వారిని ఎన్నోరకాలుగా ఇబ్బంది పెట్టిందన్నారు. దాదాపు నాలుగేళ్లపాటు తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసి, భూ సేకరణను పూర్తి చేసి, నిర్వాసితులకు న్యాయం చేసి, వారికి పూర్తిగా పునరావాసం కల్పించిన తరువాతే, శంకుస్థాపన చేస్తున్నామని చెప్పారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే, వాటిని సిఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంఎల్‌ఏ హామీ ఇచ్చారు.

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగులకు ప్రతికూలతలు ఉంటాయి. వృథా ఖర్చులుంటాయి.

**వృషభం:** మనోవేదనకు లోనవుతారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**మిథునం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి.

**కన్య:** శారీరక, మానసిక శ్రమకు లోనవుతారు. ఉద్యోగులకు పదోన్నతి.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. అనుకున్న పనులు పూర్తి చేయలేరు.

**వృశ్చికం:** ఖర్చులు అధికంగా ఉంటాయి. ఓర్పుతో వ్యవహరించండి.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు లాభదాయకం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

**మకరం:** వ్యాపారులకు లాభాలుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కుంభం:** వాహన యోగం. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఆరోగ్యం బాగుంటుంది. స్త్రీలకు శుభ యోగం. ఆకస్మిక ప్రయాణ సూచన.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర


శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్యూలైన్లను పరిశీలిస్తున్న ఇఒ

## వసతి సదుపాయం లేక తిప్పలు

### ఇఒ స్వీయ పరిశీలనలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరం గాల్లా కదలి వస్తున్నారు. రెండేళ్ల తరువాత వేసవి కాలంలో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు.ఈ నేపధ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.ఓ వైపు వారాంతపు రద్దీ మరో వైపు గురుగ్రహం రాశిమారిన సంద ర్భంగా గురుదక్షిణామూర్తి పూజలకోసం తమిళ నాడు, కర్నాటకల నుంచి తండోపతండాలుగా కదలి వచ్చారు.

**బస సదుపాయం ఓ సమస్య:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్ బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శని వారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళ హస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీపెరిగింది. ఓవైపు బస్సులు, మరో రైళ్లలో ఇంకొక వైపు కార్లలో తండోపతండా లుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలు మార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**తండోపతండాలుగా భక్తులు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతు దోష నివారణ పూజలకు విశేష స్పందన లభి స్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తులకు సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. ముఖ్యంగా శని,ఆదివారం రాత్రి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఇక్కడి లాడ్జి యజమానులు రేట్లు ఖరారుచేస్తున్నారు. వారంలో ఐదు రోజుల పాటు ఇక్కడి ప్రైవేటు లాడ్జిల గదులను 'బ్రోకర్లు నింపు తారు.' అయితే శని,ఆది వారాల్లో బ్రోకర్లకు కూడా యజమానులు అవకాశం ఇవ్వటం లేదు. వారే గదులను బ్లాక్ చేసి వ్యాపారం చేస్తున్నారు. సింగిల్ గది కూడా రూ.2500లు వసూలు చేసుకుంటున్నా రంటే ఇక్కడి లాడ్జిల యజమానుల దోపిడి అర్థమౌతుంది.ఈ దోపిడికి సంబంధించి ఇటీవల ఇక్కడ మీ ఎస్పితో మీ స్పందన కార్యక్రమంలో భక్తులను లాడ్జిల యజమానులు ఎలా దోపిడీ చేస్తు న్నారో కొందరు వివరించారు. ఈ అంశం తమ పరిధిలో లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తెస్తామని ఆయన భరోసా ఇచ్చారు. అయితే ఈ దోపిడిని ప్రశ్నించే పోలీసుల్లేరు. కారణం వారికి నెలనెలా గుట్టు చప్పుడు కాకుండా మామూళ్లు అందుతాయి. ఇక్కడి లాడ్జిలకు ఎక్కడా పార్కింగ్ సదుపాయం లేదు. రోడ్ల మీదనే వాహనాలు పార్కింగ్ చేస్తారు. అయినా పోలీసులు పట్టించుకోరు.కారణం వారికి గదుల కేటాయింపు, మామూళ్లను అందజేస్తారు కాబట్టి ఏపీ అడ్డం ఉండవు.

**పార్కింగ్ కోసం తిప్పలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ ఐడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలు కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం. ఒక దశలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు ట్రాఫిక్ ఎఎస్ఐలు రియాజ్‌బాషా, జనార్ధన్ నాయుడు స్వర్ణముఖి నదిలోకి కొన్ని వాహనాలను పంపారు. ఆలయం నుంచిసుమారురెండు కిలో మీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశమం వరకు కార్లుబారులు తీరాయి.



## మేనెల 4నుంచి ఢిల్లీలోని టిటిడి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

**తిరుమల,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** దేశరాజధాని కొత్తఢిల్లీనగరంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మేనెల 4వతేదీ నుంచి 12వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా జరిపించేందుకు టిటిడి సన్నద్ధమైంది. మే 3వతేదీ సాయంత్రం అంకురార్పణతో మొదలవుతాయి. బ్రహ్మోత్సవాలకు ముందు ఈనెల 25వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు.

మే 4వతేదీ ఉదయం 8.30గంటల నుంచి 9.30గంటల వరకు వృషభలగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్స వాల్లో ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు ,రాత్రి 7.30గంటల నుంచి 8.30గంటల వరకు స్వామివారి వాహనసేవలు జరగనున్నాయి. మే 13వతేదీ సాయంత్రం 6గంటల నుంచి 8గంటల వరకు పుష్పయాగం నిర్వహిస్తారు. బ్రహ్మోత్స వాల్లో వాహనసేవలు మే 4వతేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనం, 5వతేదీ ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి హంసవాహనం, 6వతేదీ ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపు పందిరివాహనం, 7న ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం, 8న ఉదయం మోహినీఅవతారం సాయంత్రం కల్యాణోత్సవం, రాత్రి గరుడవాహనం, 9వతేదీ ఉదయం హనుమంతవాహనం, రాత్రి గజవాహనం, 10న ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, 11న ఉదయం రథోత్సవం,రాత్రి అశ్వవాహనం, 12వతేదీ చివరగా ఉదయం చక్ర స్నానం, రాత్రి ధ్వజావరోహణం జరుగుతుంది.



## సింహాచలం నరసింహ స్వామికి పట్టువస్త్రాలు

### సమర్పించిన వైవిసుబ్బారెడ్డి దంపతులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి వారి నిజరూప దర్శనం, చందనోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయానికి విచ్చేసిన టిటిడి చైర్మన్, మూడు జిల్లాల ఇంచార్జి వై.వి.సుబ్బారెడ్డి దంపతులు శ్రీ వరహా నరసింహ స్వామి చందనోత్సవం సందర్భంగా పట్టువస్త్రాలు, పండ్లు, పూలు హిందు సాంప్రదాయపద్ధతిలో స్వామివారికి సమర్పించారు.

## ఎయిర్‌అంబులెన్స్‌లో శ్రీకాకుళం నుంచి తిరుపతికి చేరిన గుండె

**తిరుపతి,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పద్మావతి చిన్నపిల్లల గుండెశస్త్రచికిత్సల ఆస్పత్రిలో ప్రాణాపాయస్థితిలో ఉన్న చిన్నారికి గుండె మార్పిడి చేయడానికి అవసరమైన అవయవదానం శ్రీకాకుళంలో చేయడంతో విశాఖపట్నం మీదుగా తిరుపతికి ఎయిర్‌అంబులెన్స్‌ద్వారా తరలించారు. ఆదివారం సాయంత్రం విమానంలో చేరుకున్న గుండెను రేణిగుంట విమానాశ్రయ నుంచి తిరుపతి పద్మావతికి గ్రీన్‌ఛానెల్‌ద్వారా పోలీసులు సకాలంలో చేర్చారు. శ్రీకాకుళంలో పదవతరగతి విద్యార్థి బ్రెయిన్‌డెడ్ కావడంతో ఆ గుండెను తిరుపతిలో చిన్నారికి దానం చేయడానికి కుటుంబసభ్యులు ముందుకు వచ్చారు. దీంతో ఆదివారం మధ్యాహ్నం విశాఖపట్నం నుంచి ఎయిర్ అంబులెన్స్‌లో తీసుకు వచ్చారు.

## మరణిస్తూ మరో ఐదుగురికి ప్రాణదానం


అవయవదానం చేసిన కిరణ్ చంద్ భౌతికకాయానికి నివాళలర్పిస్తున్న దృశ్యం

### 10వ తరగతి విద్యార్థి బ్రెయిన్ డెడ్

### చివరి పరీక్ష రోజే బ్రెయిన్‌లో బ్లడ్‌క్లాట్స్

**శ్రీకాకుళం, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** చదువుతున్నది పదో తరగతి. ఫైనల్ ఎగ్జామ్స్ కావడంతో పరీక్షకు సిద్ధమవుతున్నాడు. ఇంతలోనే తీవ్రమైన తలనొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత శ్రీకాకుళంలో జెమ్స్ మెడికల్ కాలేజ్‌లోని హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్న తరుణంలో బ్రెయిన్ డెడ్‌తో మరణించి ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచాడు. అయినా కానీ ఆ కుటుంబ సభ్యులు శోకసంద్రంలో ఉన్నా వారు తీసుకున్న నిర్ణయం ఇతరుల కుటుంబాల్లో వెలుగులు నింపింది. అంతే కాకుండా అవయవ దానంతో సమాజానికి మార్గదర్శకంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే శ్రీకాకుళం జిల్లా సోంపేట గీతామందిర్ కాలనీకి చెందిన మల్లారెడ్డి మోహనరావు, గిరిజ కళ్యాణిల కుమారుడు కిరణ్‌చంద్ (15) స్థానికంగా ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 15వ తేదీన చివరి పరీక్ష కావడంతో చదువుతున్న సమయంలో తీవ్రమైన తలనొప్పి వచ్చింది. దీంతో తల్లిదండ్రులు స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చూపించగా మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం తీసుకెళ్లాలని సూచించారు. దీంతో వారు విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ కూడా పరిస్థితి ఏ మాత్రం మెరుగు కాకపోవడంతో తిరిగి శ్రీకాకుళంలోని జెమ్స్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అతనిని రక్షించడానికి వైద్యులు ఐదు రోజుల పాటు ఎంతో శ్రమించారు. కానీ దురదృష్ట వశాత్తు ఆదివారం ఉదయం బ్రెయిన్ డెడ్ అయ్యారు. ఆ తర్వాత అవయవ దానంపై ఆర్గాన్ డోనేషన్ సమన్వయకర్తలు, మృతుడి కుటుంబ సభ్యులకు బంధువులకు అవగాహన కల్పించారు. అనంతరం మృతుడి తల్లిదండ్రుల అంగీకారంతో గుండె, కళ్లు, కిడ్నీలు, లివర్ దానం చేశారు. చనిపోతూ మరో ఐదుగురి జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీ జీవన్‌ధాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రీన్ ఛానెల్ ద్వారా అవసరం ఉన్న చోటుకి అవయవాలను తరలించారని జీవన్‌దాన్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలోనే ఇది మొట్టమొదటి అవయవదానం. ప్రతి ఒక్కరూ కూడా అవయదానం పట్ల అవగాహన పెంచుకోవాలని ఏపీ జీవన్ దాన్ ప్రకటనలో తెలిపింది.



## జోరువానలో మొదటి ఘాట్‌లో కారు బోల్తా

**తిరుమల,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుంచి తిరుపతికి వెళుతున్న ఓ భక్తుల కారు జోరువానతో మొదటిఘాట్‌లో అదుపుతప్పి పిట్టగోడను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కర్నాటకకు చెందిన భక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. కారు పిట్టగోడను ఢీకొని పక్కనే ఉన్న అటవీప్రాంతంలోకి దూసుకెళ్ళింది. వెంకన్న దర్శనానంతరం కర్నాటక భక్తులు కారులో తిరుగుప్రయాణమయ్యారు. ఆదివారం సాయంత్రం జోరు వాన కురుస్తుండటంతో కారు 30వ మలుపు వద్ద అదుపుతప్పింది. డ్రైవర్ సమయస్ఫూర్తితో కుడివైపుకు తిప్పడంతో కారు చెట్లలోకి దూసుకెళ్ళి బోల్తా పడింది. ఈ ప్రమాదంతో తోటి యాత్రికులు 108కు సమాచారం అందించారు. తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు.



## పిఎసి 1వద్ద ఇక భక్తులకు అన్నప్రసాదాలు

**తిరుమల,ఏప్రిల్ 23ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరుని దర్శనార్థం పలు రకాలుగా తిరుమలకు చేరుకుంటున్న భక్తులకు నిరంతరాయంగా రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వితరణ చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆదివారం యాత్రికుల వసతి సముదాయం (పిఎసి1)వద్ద అన్నప్రసాద వితరణశాలను ప్రారంభించారు. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతుండటంతో అన్నప్రసాదం భవనంలో వేచివుండకుండా భక్తులకు సుల భంగా రద్దీ ఉన్నచోట్లలో అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. ఇప్పటికే దీనిపై సమాలోచనలు చేసిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి భక్తులకు అన్నప్రసాదం అందించేందుకు వీలుగా పిఎసి 1వద్ద ఆదివారం అన్నప్రసాద వితరణశాలను ప్రారంభించారు. ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు, తిరిగి సాయంత్రం 6.30గంటల నుంచి రాత్రి 9.30గంటల వరకు అన్నప్రసాదాలు పంపిణీ ఉంటుంది. టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, అన్నదానం ప్రత్యేక అధికారి జిఎల్ఎన్ శాస్త్రి భక్తులకు పులిహోరను తొలిరోజు పంపిణీ చేశారు. గతంలో ఉన్న ఈ విధానాన్ని కరోనాతో నిలుపుదలచేశారు. మళ్లీ ఆదివారం నుంచి ప్రారంభించి నిరంతరాయంగా కొనసాగించేలా చూస్తామని డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ తెలిపారు. తిరుమలలో ప్రస్తుతం మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, పిఎసి 2,రాంభగీచా బస్టాండ్, సిఆర్ఒ వద్ద ఉన్నాయి.

## 19 మంది గంజాయి విక్రేతల నగర బహిష్కరణ

**విజయవాడ,ఏప్రిల్23, ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరం నుంచి ఒక మహిళా గంజాయి విక్రేత సారమ్మను పోలీసులు బహిష్కరించారు. ఆమెతో కలిపి మొత్తం 19మంది గంజాయి విక్రేతలను నగరం నుంచి బహిష్కరించారు.నగరం నుంచి నేరస్తురాలైన ఒక మహిళను బహిష్క రించడం ఇదే తొలిసారి. నగరంలో గంజాయి విక్ర యాలు అధికంగా జరుగుతున్నాయనే అభియోగాల నేపథ్యంలో విజయవాడ పోలీసు కమిషనర్ కాంతిరాణా టాటా గంజాయి విక్రయాలను నియం త్రించే దిశలో చర్యలు తీసుకున్నారు. పలు ప్రాంతాల్లో దాడులు జరిపి పలువురు నిందితులపై కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించారు.అనంతర వారిలో పలువురి కౌన్సిలింగ్ ఇచ్చి సాధారణ జీవితంలో పంపించారు.నగరంలోని అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్‌పరిదిలో గంజాయి విక్రయాలు ముమ్మరంగా జరుపుతున్న సారమ్మను అదుపులోకి తీసుకుని కేసులు పెట్టి రిమాండ్‌కు పంపించారు. అయితే ఆమె జైలు నుంచి తిరిగి వచ్చిన తరువాత తిరిగి గంజాయి విక్రయాలు కొనసాగిస్తోంది. ఏకంగా ఆమెపై 13 కేసులు అజిత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్‌లో నమోదయ్యాయి. ఆమెకు అనేక పర్యాయాలు కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికి ప్రయోజనం లేకుండాపోయింది. దాంతో శారమ్మను నగరం నుంచి బహిష్కరించాలని సిపి కాంతిరాణా టాటా నిర్ణయించారు.ఆమెకు నగరంలో ప్రవేశం లేకుండా ఉత్తర్వులు జారీచేసారు. ఇదే దిశలో పలు పర్యాయాలు గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డ మరో 18 మందిని నగరం నుంచి సిపి బహిష్కరించారు. సారమ్మతో సహామిగిలిన 18 మంది నగర బహిష్కృతులు విజయవాడలో అడుగు పెట్టినా, ఇక్కడ పరోక్షంగా గంజాయి విక్ర యాలను ప్రోత్స హించినా తీవ్ర స్థాయిలో చర్యలు తీసుకుంటామని సిపి కాంతిరాణా టాటా హెచ్చరించారు.

# రాశిమారిన గురువు:దక్షిణామూర్తికి పూజలు


గురుగ్రహం రాశిమారిన సందర్భంగా దక్షిణామూర్తికి షోడషాభిషేకాల దృశ్యం

## భక్తి శ్రద్ధలతో గురు సంక్రమణ పూజలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం గురు గ్రహం రాశి మారిన సందర్భంగా గురు దక్షిణామూర్తికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆదివారం రోహిణి నక్షత్రం రోజు మీనరాశి నుంచి మేషరాశిలోకి మారినసందర్భంగా భక్తి శ్రద్దలతో పూజలు,అభిషేకాలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొనగా పూజలను సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఆలయ ఇఒ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆయన తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి హాజరు కాగా ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలు నిర్వహించారు. అంతేకాక రెండేళ్ళుగా ధర్మకర్తల మండలి ఉండటంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. భక్తులు కూడా భారీ ఎత్తున స్వామి అభిషేకాలకు సుమారు వేయ్యి లీటర్లపాలను అందించారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్ పర్యవేక్షణలో గురు సంక్రమణ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

ఆదివారం నవగ్రహాల్లో పంచమ గ్రహమైన గురు గ్రహం,మీన రాశి నుంచి మేష రాశిలోకి ప్రవేశించు శుభ సమయాన దక్షిణామూర్తి ఆలయం వద్ద ఉదయం 9గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సారధ్యంలో ఆలయ పౌరోహితులు అర్ధగిరి వేదమంత్రాలను పఠిస్తుండగా ఇక్కడి సంప్రదాయం మేరకు పూజలు ప్రారంభమయ్యాయి. ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయంఎదురుగా మొదట కలశాలను ఏర్పాటు చేసి ఆవాహన గావించారు. తరువాత హోమాలను ఏర్పాటుచేసారు. ఇక ఇక్కడ 108 శంఖాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. కరుణాకర్ గురుకుల్ ఆలయ ఇఒ దంపతులు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయుడు, ఆకర్షరెడ్డిచే సంకల్పం చేయించారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుంగా డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు. రెండేళ్లుగా ఏకాంతంగా భక్తులకు ప్రవేశం లేకుండా నిర్వహించిన పూజలకు భక్తులను అనుమతించటంతో ఆలయ ఆవరణచాలలేదు. దాంతో భక్తులు కిటకిటలాడారు.ఈ కార్యక్రమా లకు శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కెయస్‌రామారావు హాజరయ్యారు.

**అభిషేకాలతో పునీతం:**
ఇక్కడి ఆలయంలో గురు రాశి మారే సమయంలో గురుదక్షిణామూర్తికి నిర్వహించే పూజలకు భక్తులు విశేషసంఖ్యలో హాజరై భాగస్వా ములౌతారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాటి కార్యక్రమాలకు భక్తులు వేయి లీటర్లకు పైగా పాలు అందించారు. ఆ పాలతో దక్షిణామూర్తికి అభిషేకిం చారు. అభిషేకాలను అర్చకులు కరుణాకర్,సూరి,నిరంజన్ శ్రీనివాసులు నిర్వహించారు. తరువాత స్వామికి షోఢషాభిషేకాలు నిర్వహించారు. నైవేద్యం, దీపారాధన, మంత్రపుష్పం నిర్వహించారు. సాయంత్రం 7గంటలకు చందనపు అలంకారం, సాయంత్రం నాలుగుమాడావీధుల్లో ఉత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు. ఉత్సవాల నిర్వహణలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేకచొరవ చూపుతున్నారు. దాంతో వచ్చిన భక్తులనుంచి విశేష స్పందన వస్తుంది. ఆదివారం ఓ వైపు వారపు రద్దీ భక్తులుమరో వైపు గురువు రాశిమారిన సందర్భంగా హాజరైన భక్తులతో ఆలయం కిటకిట లాడింది. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు.

### బిఎ ఓరియంటల్ లాంగ్వేజ్ పట్టభద్రులకు

## బిఇడి ప్రవేశపరీక్షలకు అవకాశం

### ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్యామండలి

**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** బిఎ ఓరియంటల్ లాంగ్వేజ్(ఓఎల్) పూర్తి చేసిన వారికి ఎపి ప్రభుత్వం శుభవార్త తెలిపింది.వారికి బీఈడీలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తూ ఉన్నత విద్యామండలి నిర్ణయం తీసుకుంది. బిఎ ఓరియంటల్ లాంగ్వేజ్(ఓఎల్) పట్టభద్రులకు బీఈడీ ప్రవేశ పరీక్షల్లో ఉన్నత విద్యామండలి అవకాశం కల్పించడం లేదు.సాంకేతిక పరమైన అంశాలను ఇందుకు కారణాలుగా చూపారు.

ఈ దశలో బీఏ ఓరియంటల్ లాంగ్వేజ్ పట్టభద్రులు, పలు ఉపాధ్యాయ సంఘాలు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. సిఎం జగన్ ఈ విషయంపై సానుకూలరీతిలో స్పందించి, విద్యాశాఖా మంత్రిని, ఉన్నత విద్యామండలిని తగిన చర్యలు తీసుకోవాలని కీలకాదేశాలు జారీ చేసారు.దీనిపై బిఎ ఓరియంటల్ లాంగ్వేజ్(ఓఎల్) పట్టభద్రులను బీఈడీ ప్రవేశ పరీక్షకు అనుమతించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. బీఈడీ సోషల్ స్టడీస్ మెథడాలజీలోకి వీరికి ప్రవేశం కల్పించేందుకు వీలుగా ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది.ఈ అర్హత ఉన్న అభ్యర్ధుల కోసం ఎపిఎడ్‌సెట్ దరఖాస్తు గడువును మే 15 వరకు పొడిగించింది. జూన్ మూడో వారంలో ఈ ప్రవేశపరీక్షను నిర్వహిస్తారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలు హర్షం ప్రకటించాయి.

బిఎ ఓరియంటల్ ల్యాంగ్వేజ్ పూర్తి చేసిన వారికి బీఈడీలో ప్రవేశానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్, ఓరియంటల్ విద్యార్థుల అభ్యర్ధనకు సానుకూలరీతిలో స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాణకు, ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిఎ ఓరియంటల్ లాంగ్వేజ్ పట్ట భద్రులకు బీఈడీలో ప్రవేశాన్ని కల్పించడం పట్ల సిఎం జగన్‌కు రాష్ట్ర పండిట్‌పరిషత్ నాయకులు జోశ్యుల లక్ష్మీకాంతశర్మ ధన్యవాదాలు తెలిపారు.

మనుషుల్ని, పక్షుల్ని, జంతువుల్ని బాగా ప్రేమించే వాడే బాగా ప్రార్థన చేయగలుగుతాడు.

-కోలరిడ్జ్

# సుప్రీం అధికారాల కుదింపుపై రాజముద్ర

ఏ దేశంలో అయిన చట్టాన్ని సైతం అవసరమైతే నిలిపివేసే అధికారాలు ఒక్క న్యాయవ్యవస్థకే ఉన్నాయి. భారత్‌తో సహా ఇతర ప్రపంచ దేశాలన్నింటిలోనూ ఇదేవ్యవస్థ కొనసాగుతోంది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ కొనసాగిన కాలంలో కూడా ఫెడరల్ న్యాయవ్యవస్థ ట్రంప్ చేసిన అనేక బిల్లులు, చట్టాలను నిలిపివేసింది. అలాగే భారత్ అత్యున్నత న్యాయస్థానాల్లో కూడా ఇలా నిలిపివేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. సుప్రీం పరిధి, అధికారాలను కుదించాలన్న యోచన ఈ నాటిదేకాదు పార్లమెంటరీ వ్యవస్థలో జోక్యం తగ్గించేందుకుగాను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఈ వ్యవస్థకున్న అధికారాలను పరిమితం చేసేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇజ్రాయిల్‌లోని బెంజమిన్ నెతన్యాహు ఆధ్వర్యంలోని ప్రభుత్వం కూడా సుప్రీం న్యాయవ్యవస్థ పరిధి అధికారాలను కుదించేందుకు శతవిధాలుగా కసరత్తులు చేసింది. నెతన్యాహుపై ఉన్న అవినీతి ఆరోపణలు,ఇతరత్రా ఉన్న అభియోగాలను విచారించేందుకు సుప్రీంసర్వోన్నత న్యాయస్థానం ఉపక్రమించడంవల్ల కూడా నెతన్యాహూ ప్రయత్నాలకు ఆజ్యంపోసింది.ఇపుడు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో కూడా సుప్రీం ప్రధాన న్యాయమూర్తికి ఉన్న అధికారాలను కుదిస్తూ నేషనల్ అసెంబ్లీ,సెనేట్‌లు రెండూ ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తే ఇప్పటికి రెండు పర్యాయాలు వెనక్కి తిరిగి వచ్చింది. అధ్యక్షుడు ఆరిఫ్ ఆల్వికి సుప్రీం అధికారాలను కుదించడం సుతరాము ఇష్టం లేకపోవడంవల్లనే ఈ బిల్లు వెనక్కివచ్చింది. అయితే రాజ్యాంగంలోని 75వ అధికరణం (2) ఉపసెక్షన్ ప్రకారంసుప్రీంకోర్టు ప్రాక్టీస్ అండ్‌ప్రొసీజర్‌చట్టం2023ను చట్టరూపంలోకి తీసుకువచ్చేందుకు గజిట్ నోటిఫికేషన్‌ను కూడా పాక్ ప్రభుత్వం జారీచేసింది. ఈ వివాదాస్పద చట్టంతో అత్యంత సీనియర్ న్యాయమూర్తులు సర్వోన్నత న్యాయవ్యవస్థలో ఉన్నవారు పార్లమెంటరీ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి పరిమితులు విధిస్తుంది. గతంలో సుప్రీం చీఫ్‌జస్టిస్ ప్రజాప్రయోజన నిర్ణయాల్లో సుమోటోగా కూడా స్వీకరించి విచారణ జరిపి తీర్పులు వెలువరించేవారు. ఇపుడు ఆప్రకారం చేయకుండా నిర్దిష్టమైన పరిమితులు విధించింది.ఇకపై న్యాయమూర్తులు ఈతరహా కేసులు విచారించాలంటే ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన చీఫ్‌జస్టిస్ ధర్మాసనం ఈ వ్యవహారాలను విచారించాల్సి ఉంటుంది. ప్రతికేసులో కూడా ఇదేవిధానంలో వ్యవహరించాల్సి ఉంటుందని, సర్వోన్నత న్యాయస్థానానికి వచ్చే ఏఒక్క అప్పీలు కేసు అయినా సరే ఇదే విధానంలో విచారించాల్సి ఉంటుంది. ఇకపై సుమోటో వ్యవస్థకుపాక్‌లోని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం మంగళం పాడుతున్నట్లు ప్రకటించింది. నేషనల్ అసెంబ్లీ, సెనేట్‌లు గతనెలలోనే ఈబిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపించాయి. పంజాబ్, ఖైబర్ ఫక్తూన్‌క్వాలో జరిగే ఎన్నికల సందర్భంగా చెలరేగిన వివాదాలకు అనుగుణంగా ఈ చట్టం ప్రయోగించడంతో మొత్తం న్యాయవ్యవస్థపరిధినే కుదించేందుకు పాక్‌ప్రభుత్వం తలపెట్టింది.అంటే పార్లమెంటరీ వ్యవస్థలోను, శాసన వ్యవస్థలోనూ సుప్రీం జోక్యం పరిమితంగానే ఉంటుంది. ఇప్పటికే షెహబాజ్ షరీఫ్ గజిట్ నోటిఫికేషన్‌కు ఆమోదించింది. నేషనల్ అసెంబ్లీ కార్యదర్శి ప్రింటింగ్ కార్పొరేషన్‌కు సైతం గజిట్ నోటిఫికేషన్ కోసం ఈ సవరణ చట్టాన్ని పంపించినట్లు వెల్లడించారు. సుప్రీంకోర్టు ప్రాక్టీస్ అండ్‌ప్రొసీజర్ బిల్లు ఇకపై చట్టరూపంలో అమలుకు వచ్చినట్లేనని నేషనల్ అసెంబ్లీ కార్యదర్శి వెల్లడించారు.ప్రజాప్రయోజన వ్యాజ్యాల పరంగాను, అవినీతి కేసుల విచారణలోను పాకిస్థాన్‌లో సుప్రీం న్యాయవ్యవస్థవల్లనే ఎందరో పదవులకు ఎసరు వచ్చింది. అప్పటి న్యాయవ్యవస్థ తీర్పుల కారణంగా నవాజ్‌షరీఫ్,పర్వేజ్ ముషారఫ్ వంటి నేతలకు సైతం చిక్కులు తప్పలేదు. అదేవిధంగా మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌సైతం తోషాఖానా కేసు విచారణను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే.పనామా పత్రాల కేసులో నవాజ్‌షరీఫ్‌ను న్యాయపరంగానే అప్పటి పిటిఐ అధినేత పోరాడి పదవినుంచి దించేసారు. పర్వేజ్‌ముషారఫ్ హయాంలో న్యాయవ్యవస్థనుసైతం తన గుప్పిట్లోకి తీసుకునేవిధంగా వ్యవహరించి చివరకు ఉద్వాసనకు గురై సౌదీ అరేబియాలో ఆశ్రయం పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఇదే క్రమంలో ప్రపంచంలోని ఎందరో నేతలు న్యాయవ్యవస్థ తీర్పుల కారణంగా ఉద్వాసనకు గురై జైలుపాలైన సంగతి తెలియంది కాదు. ఇపుడు ప్రభుత్వాలు స్థిరత్వం కోల్పోతున్నాయన్న భయాందోళనలకు లోనవుతు ఏకంగాఅత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంను సైతం తమ గుప్పిట్లోకి తీసుకునే సాహస ప్రక్రియను చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఇపుడు పాకిస్థాన్ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తుల అధికారాలను కుదిస్తూ ముగ్గురుసభ్యుల ఏకైక ధర్మాసనం పరిధిలోకి తెచ్చారు. ఏ అప్పీలును అయినా, ఏ సంక్లిష్ట కేసునుఅయినా సుమోటోగా విచారణకాకుండా ఈ ధర్మాసనానికి బదిలీ అవుతుంది. అప్పుడే విచారణకు స్వీకరించాలా? లేక తిరస్కరించవచ్చా?తిరస్కరణకు ఉన్న అంశాలేమిటి? విచారణకు ఆధారాలేమిటి?అన్న అంశాలను ఇపుడు ఈధర్మాసనం మాత్రమే పరిశీలనచేస్తుంది.ఏది ఏమైనా రాజ్యాంగ వ్యవస్థలో సర్వోన్నత వ్యవస్థగా కొనసాగుతున్న న్యాయవ్యవస్థ స్వయంప్రతిపత్తిని కుదించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎంతైనా శ్రేయస్కరంకాదు. గతంలో ఈ ప్రయత్నాలుచేసిన ప్రభుత్వాలు పేకమేడల్లా కూలిపోయాయి. అటు అమెరికాలోని ట్రంప్ ప్రభుత్వం కానీ, ఇటు ఇజ్రాయిల్‌లోని నెతన్యాహుప్రభుత్వంకానీ ఈవ్యవస్థను కుదించేందుకు చేసినయత్నాలతోనే వారికి అక్కడి ప్రజలు ఉద్వాసన పలికారు.ఇపుడు పాకిస్థాన్‌లో సైతం షరీఫ్ ప్రభుత్వం ఈ దుస్సాహసానికి ఒడిగట్టి చిక్కులు తెచ్చుకుంటున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

ఒక విషయాన్ని గురించి తెలిసినా, తెలియకపోయినా ఫ్రెంచి పౌరుడు ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటాడు. ఆంగ్లేయుడు తనకు తెలియని విషయాన్ని గురించి మౌనం వహిస్తాడు.



శామ్యూల్ జాన్సన్

పంచదార పేరు చెప్పినంత మాత్రాన నాలుకకు దాని రుచి తగలదు. కనుక దైవానుభవం లేకుండానే నానా ప్రసంగాలు చేయకూడదు.



తుకారాం

# ప్రజావాక్కు



## టోల్‌ప్లాజాల రుసుము

దేశంలో రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతోసహారాబట్టుకోవడానికి టోల్‌పన్నులను వసూలు చేసే విధానంలో భాగంగా వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేస్తున్నాయి.అయితే ఈఏప్రిల్‌నుండి దేశంలో అన్ని టోల్‌ప్లాజాల రుసుము 20శాతం పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం అసమంజసంగాఉంది. ఇందువలన అన్ని వాహనసర్వీసుల ధరలు పెరిగి, పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. వాస్తవానికి రోడ్డు,మౌలికసదుపాయాల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతి లీటర్ పెట్రోల్‌పైన రూ.5, ప్రతి లీటరు డీజిల్‌పైన రూ. 2అదనంగా వసూలు చేస్తున్నారు. మౌలిక వసతులు అభివృద్ధి సెస్ వసూలుచేసిన తర్వాత మరలా టోల్‌పన్నువసూలు చేయడంఏవిధంగా న్యాయమో అర్థంకావడం లేదు.ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలిఅన్న అంచనావేసి టోల్‌చార్జీలు నిర్ణయించాలి.నిర్దిష్ట కాలపరిమితి తర్వాత వసూళ్లను నిలిపివేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మాదక ద్రవ్యాలను నిషేధించాలి

రాష్ట్రంలో గంజాయి, తదితర మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం రాష్ట్రమంతా శరవేగంగా విస్తరిస్తున్న వైనం సభ్య సమాజానికి విస్తుగొలుపుతున్నది. విశ్వవిద్యాలయాల నుంచి పాఠశాలలవరకు, నగరాలనుంచి పల్లెలకు ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతున్నది.పోలీసులు కూడారాజకీయ జోక్యంతో ఏమీచేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. మీడియాలో విస్తృతంగా ప్రచారమైన సందర్భాలలో నామమాత్రపు కేసులతో ముక్తాయిస్తున్నారు.ప్రపంచమంతా మనవైపు చూసే మాటేమోగాని రాష్ట్రం మొత్తం గంజాయివైపు చూసే పరిస్థితి తీసుకొచ్చారు. దీనిని నిషేధించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## మూఢనమ్మకాలను నియంత్రించాలి

దేశవ్యాప్తంగా పటిష్టమైన మూఢనమ్మకాల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని సైన్స్ ప్రచార సంస్థలు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తూనే ఉన్నా ప్రభుత్వాల నుండి ఆశించిన విధంగా సానుకూల స్పందన రాకపోవడం దురదృష్టకరం. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికపరిజ్ఞానం పెరిగిన ఈరోజుల్లోనూ మూఢనమ్మకాలు కూడా అదేవిధంగా రోజురోజుకూ పెరుగుతున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రజల్లో రోజురోజుకూ పెరుగుతున్న మూఢనమ్మకాలని నియంత్రణ చేయాలంటే పటిష్టమైన నియంత్రణ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలి.

-కె.రామస్వామి, నల్గొండ

## మందుల ధరలను తగ్గించాలి

కొవిడ్ తర్వాత నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకేలా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు దుర్భరమవుతున్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన మొన్న ఏప్రిల్ ఒకటినుంచి మందుల ధరలు ఏకంగా 12.12 శాతం పెరగటం మరింత బాధాకరం.ఏకంగా 800 మందుల ధరలు పెరిగాయి. పెరిగిన పట్టికలో జ్వరం, ఇన్ఫెక్షన్లు, గుండె జబ్బులు, బిపి, చర్మవ్యాధులు, అనీమియా తదితర చికిత్సల్లో వినియోగించే మందులతోపాటు పెయిన్‌కిల్లర్లు, యాంటిబయాటిక్స్, యాంటీ ఇన్ఫెక్టివ్స్ కూడా ఉన్నాయి.విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ముడిపదార్థాలు ప్రధానంగా ఈ ధరల పెంపునకు కారణమని జాతీయ ఔషధ మండలి ప్రకటించింది. అయినా ధరల పెరుగుదలను నియంత్రించడం లేదా ప్రభుత్వమే భరించడం చేయాలి కానీ ప్రజలపై భారం మోపడం భావ్యంకాదు.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

## పాల కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలి

పాలను ఎక్కువకాలం నిలవ ఉంచేందుకు శవాలకు ఉపయోగించే ఫార్మాల్డిహైడ్‌ను అందులో వాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రత అధికారులు గుర్తించడం యధేచ్ఛగా జరుగుతున్న పాల దందాకు నిదర్శనం.యాదాద్రి జిల్లా కొండమడుగులో అధికారుల తనిఖీల్లో బండారం బయటపడింది. ఇలాంటి కల్తీ ఘటనలు గతంలో వెలుగు చూశాయి. ఈ జిల్లాలోని పల్లెల నుంచి పట్నానికి అత్యధిక పాల సరఫరా జరుగుతుంది. ఇలా జరగడం ప్రజలఆరోగ్యం,ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతి పాలసేకరణ, శుద్ధి కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలుచేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దు చేసి భారీగా జరిమానా విధించాలి. నెలలో కనీసం రెండుసార్లు చేపట్టాలి. ఒక చోట నుంచి మరోచోటికి పాలు సరఫరా చేసే వాహనాలను దారుల్లో పోలీసులు, విజిలెన్స్ అధికారులు తనిఖీ నిర్వహించాలి.

-టి. గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## పదవులు పోయాక..

పదవుల్లో ఉండగా మూగనోము పాటించే నాయకులు, అధికారులు తమ పదవీకాలం ముగిసిన తరువాత తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వాలు చేసిన తప్పుల గురించి నోరు విప్పడం చాలా విచిత్రంగా ఉంటుంది. ప్రజలకు నిజాలు తెలియచేయాల్సిన బాధ్యత తమపై ఉందంటూ అందుకే తాము నేడు ఇలామీడియా ముందుకు వస్తున్నామంటూ చేస్తున్న వారి ప్రకటనలు వారి నిజాయితీకి దర్పణం పడుతున్నాయి.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిఆర్‌ఎస్ విస్తరణకు మహారాష్ట్రలో పునాదులు?

*తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్ర మీదుగా తనవిస్తరణ ప్రణాళికలను రచిస్తుంది. ఇప్పటికే మహారాష్ట్రలో నాందేడ్ లోహాలో భారీ బహిరంగ భలు నిర్వ హించి ఔరంగాబాద్ సోలాపూర్‌లలో కూడా బహిరంగ సభలు నిర్వహించడానికి బిఆర్‌ఎస్ పార్టీ సిద్ధమవుతుంది. రైతు అజెండాతో దళితబంధు పథకంతో దళితుల మద్దతు పొంది మహారాష్ట్రలోని మొత్తం 36జిల్లాల్లో 15 నుండి 16 జిల్లాల్లో విస్తరించ వచ్చని కెసిఆర్ నమ్ముతున్నారు. అదే నిజమైతే స్థానిక సంస్థల ఎన్నికలలో తన బలాన్ని నిరూపించుకుని దేశ జనాభాలో రెండవ అతిపెద్ద రాష్ట్రమైన మహా రాష్ట్ర రాజకీయాలపై టిఆర్‌ఎస్ తనదైన ముద్రవేసుకునే అవకాశం కనబడుతుంది.*



డాక్టర్ తిరునగరి శేషు

రెండువేల ఇరవైనాలుగులో జరిగే లోక్‌సభ ఎన్నికలకు మరొక సంవత్సరం ఉండగానే దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఎన్నికలకు సమాయత్తమవుతున్నట్టుగా కనిపిస్తుంది. గత లోక్‌సభ ఎన్నికలలో 303 లోక్‌సభ స్థానాలు గెలిచి వరుసగా రెండవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చి బలమైన రాజకీయశక్తిగా ఎదిగిన బిజెపిని ఓడించాలనే వ్యూహాలకు విపక్షాలు పదునుపెడుతున్నాయి. మిగతా విపక్షాలకు భిన్నంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు అబ్ కీ బార్‌కిసాన్ సర్కార్ నినాదంతో దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఎదుర్కోటానికి 22 సంవత్సరాల క్రితం రాష్ట్రసాధన కోసం ఏర్పాటు చేసిన తన పార్టీ పేరుని భారత రాష్ట్రసమితిగా మార్చి ముందుకు కదలబోతున్న నేపథ్యంలో పార్టీవిస్తరణకి మహారాష్ట్రను వేదికగా మలచబోతున్న ఛాయలు కనపడుతున్నాయి. బిఆర్‌ఎస్ విస్తరణకి బలపేతానికి కెసిఆర్ ఒకవైపు రైతు కార్మిక సంఘాలతో విషయ నిపుణులతో మేధావులతో చర్చలు జరుపుతూ మరొకవైపు వివిధ రాష్ట్రాల్లోని రాజకీయంగా బలమైన నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తూ ముందుకెళుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ తన మొదటి రాష్ట్రశాఖను మరొక తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించింది.అలాగే ఒరిస్సా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ అతని అనుచరులు బిఆర్‌ఎస్‌లో చేరటంతో ఒడిశాలో కూడా బిఆర్‌ఎస్‌కి కొంత పట్టు దొరికినట్లుగానే కనబడుతుంది. కానీ తెలంగాణ తరువాత మహారాష్ట్రలో బలమైన పునాదులు నిర్మించుకునే దిశగా బిఆర్‌ఎస్ అడుగులు వేస్తుంది. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటు అయిన తరువాత సమైక్యాంధ్రప్రదేశ్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే తెలంగాణ ప్రాంతంలో తన బలాన్ని నిరూపించుకుంది. ఆ ఎన్నికలు టిఆర్‌ఎస్ సంస్థాగతంగా బలపడటానికి ఉపయోగపడినాయి.కాబట్టి అదేతరహా రాజకీయ వ్యూహంతో మహారాష్ట్రలో జరగబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడం ద్వారా ఆ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ విస్తరణకి తన బలాన్ని అంచనా వేసుకోవడానికి కెసిఆర్‌కి ఒక అవకాశం దొరుకుతుంది. కెసిఆర్ దేశ రాజకీయాలను ప్రభావితం చేయడానికి ప్రత్యామ్నాయ జాతీయ రాజకీయ శక్తిని ఏర్పాటు చేసే క్రమంలో దేశ రాజకీయాలలో నిలదొక్కుకోగలడా, అన్ని రాష్ట్రాలలో పోటీ చేస్తాడా లాంటి అనేక రకాలైన ప్రశ్నలు ఎదురైనాయి. కానీ కెసిఆర్ రాజకీయాలలో ఓనమాలు నేర్చుకుంటున్న వ్యక్తికాదు. రాజకీయ ఎత్తుగడలలో వ్యూహాలలో అందవేసిన చేయి కాబట్టే కాంగ్రెస్, బిజెపిల మధ్యపోటీ నెలకొన్న కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికల నుండి తప్పుకొని అనుకూలత అవకాశాలు ఉన్న మహారాష్ట్ర నుండి బిఆర్‌ఎస్ విస్తరణకి నడుం బిగించినట్లుగా కనిపిస్తుంది. తెలంగాణతో సరిహద్దు గల ప్రాంతాలతోపాటు తెలుగువారు అధికంగా ఉన్న లాతూర్ నాందేడ్ యావత్ కాల చంద్రపూర్ సోలాపూర్ ఔరంగాబాద్ ఉస్మానాబాద్, బీడ్ నాసిక్ లాంటి ప్రాంతాలపై దృష్టిపెట్టి మరొకవైపు పెద్దఎత్తున రాజకీయ పలుకుబడి కలిగిన నేతలను చేర్చుకోవడం ద్వారా విస్తరణ అవకాశాలకు పదునుపెడుతున్నారు. ఇప్పటికే రైతు ఉద్యమనేత శరద్‌జోషి అభయ్ కైలాస్ రావు, దిలీప్‌గోరి, సయ్యద్ అబ్దుల్ ఖలీల్, మౌలానా శంకరన్న దొంగే, సంగీత బొంబల్ ఔరంగాబాద్ జిల్లా పరిషత్ ఛైర్మన్ ఫీరోజ్‌ఖాన్‌తోపాటు మరికొంతమంది ద్వితీయశ్రేణి




నాయకులు గ్రామపంచాయతీ ప్రెసిడెండ్‌లు టిఆర్‌ఎస్‌లో చేరటం ప్రతిరోజు మహారాష్ట్ర నుండి బిఆర్‌ఎస్‌లోకి వలసలు కొనసాగుతుండడంతో బిఆర్‌ఎస్ రాజకీయంగా బలపడుతున్నట్లుగానే కనపడుతుంది. మహారాష్ట్రలో టిఆర్‌ఎస్ బలపడటానికి ఆప్ కీ బార్ కిసాన్ సర్కార్. రైతు అజెండా ఉపయోగపడుతుందని కెసిఆర్ గాఢంగా విశ్వసిస్తున్నారు. దీనిని బలపరిచే విధంగానే షెట్కార్ రైతు ఉద్యమ నాయకుడైన శరత్‌జోషి బిఆర్‌ఎస్ పార్టీలో చేరటం మహారాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు కెసిఆర్ పరిష్కారం చూపించగలుగుతారనే నమ్మకం రైతు సంఘాలకు, నాయకులకు, రైతులకు కలిగే విధంగా కెసిఆర్ ప్రతిపాదిస్తున్న అజెండా ఉండటం బిఆర్‌ఎస్‌కి సానుకూలమైన రాజకీయ వాతావరణాన్ని ఏర్పరుస్తుంది. మార్చి నెలలో వేలాది మంది రైతులు భారత్ కిసాన్ సంఘ, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్‌మార్క్సిస్టు ఆధ్వర్యంలో రైతు రుణాలు మాఫీ చేయాలని విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ఉల్లికి కనీస మద్దతు ధర కల్పించాలని పంట నష్టపరిహారం చెల్లించాలని నాసిక్ నుండి ముంబై వరకు లాంగ్ మార్చి నిర్వహించారు. 2018లో కూడా మహారాష్ట్రలో రైతులు సమస్యల పరిష్కారం కోసం ఇదే విధమైన లాంగ్ మార్చి నిర్వహించారు. కాబట్టి మహారాష్ట్రలోరైతులు వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సమస్యలను కెసిఆర్ బిఆర్‌ఎస్ పార్టీ పరిష్కారం చూపించగలుగుతుందనే నమ్మకం కల్పించడం ద్వారా మహారాష్ట్రలో విస్తరించడానికి బిఆర్‌ఎస్ బలమైన ప్రయత్నాలు చేస్తుంది. రైతుబంధు రైతులకు ఉచిత విద్యుత్ రైతు బీమా పథకాలతో రైతులను ఆకర్షించాలనేది కెసిఆర్ ఎత్తుగడగా కనిపిస్తుంది. మహారాష్ట్రలో సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఇచ్చిన మద్దతులో మరాఠా యోధుడు శరత్‌పవార్ మహారాష్ట్ర రాజకీయాలను శాసించేవిధంగా ఎదిగిన క్రమంలోనే రైతు అజెండాతో మహారాష్ట్ర రాజకీయ చిత్రపటంపై బలమైన పునాదులను నిర్మించుకోవాలనేది కెసిఆర్ రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది. మహారాష్ట్రలో బిఆర్‌ఎస్ విస్తరించడానికి బలపడటానికి ఉన్న రాజకీయ పరిణామాలు రాజకీయ అస్థిరత రాజకీయ కూటములు కలిసివస్తాయని కెసిఆర్ భావిస్తున్నారు. 1995 తర్వాత మహారాష్ట్రలో ఏ పార్టీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే 144 శాసనసభ స్థానాలలో గెలవలేకపోతుంది. బిజెపి, శివసేన సంకీర్ణ ప్రభుత్వం లేదా కాంగ్రెస్, ఎన్‌సిపిల సంకీర్ణ ప్రభుత్వాలే మహారాష్ట్రలో ఏర్పాటు అవుతున్నాయి. 2019లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కూడా ఏ పార్టీకి మెజార్టీ రానిపక్షంలో ఇప్పటికే ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటుతో మహ ఆగాడి కూటమి ప్రభుత్వం కూలిపోయి మూడవ ప్రభుత్వం ఏర్పాటైన రాజకీయ అస్థిర పరిస్థితులలో భవిష్యత్తులో బిఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో మూడో కూటమి ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిఆర్‌ఎస్ ఎంఐఎం మహారాష్ట్ర నవనిర్మాణ సేన సమాజ్ వాది పార్టీ ప్రకాశం అంబేద్కర్‌పార్టీ వామపక్షాలు మూడవ కూటమిగా ఏర్పడి మహారాష్ట్ర రాజకీయాలపై తమ బలాన్ని చూపెట్టే అవకాశాలు లేకపోలేదు. కెసిఆర్‌కి ఉద్ధవ్ థక్రే శరత్‌పవర్‌లతో ఉన్న సాన్నిహిత్యంతో మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను బిజెపి ఒంటరి చేసే అవకాశం కూడా ఉందనేది రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆమ్ ఆద్మీపార్టీ తన రాజకీయ ప్రస్థానాన్ని ఢిల్లీనుండి ప్రారంభించి పంజాబ్ మీదుగా గోవా, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్‌లకి విస్తరించి జాతీయపార్టీగా గుర్తింపు పొందిన విధంగానే బిఆర్‌ఎస్ కూడా తెలంగాణ రాష్ట్రం నుండి మహారాష్ట్ర మీదుగా తనవిస్తరణ ప్రణాళికలను రచిస్తుంది. ఇప్పటికే మహారాష్ట్రలో నాందేడ్ లోహాలో భారీ బహిరంగ భలు నిర్వహించి ఔరంగాబాద్ సోలాపూర్‌లలో కూడా బహిరంగ సభలు నిర్వహించడానికి బిఆర్‌ఎస్ పార్టీ సిద్ధమవుతుంది. రైతు అజెండాతో దళితబంధు పథకంతో దళితుల మద్దతు పొంది మహారాష్ట్రలోని మొత్తం 36 జిల్లాల్లో 15 నుండి 16 జిల్లాల్లో విస్తరించ వచ్చని కెసిఆర్ నమ్ముతున్నారు. అదే నిజమైతే స్థానిక సంస్థల ఎన్నికలలో తన బలాన్ని నిరూపించుకుని దేశ జనాభాలో రెండవ అతిపెద్ద రాష్ట్రమైన మహా రాష్ట్ర రాజకీయాలపై టిఆర్‌ఎస్ తనదైన ముద్రవేసుకునే అవకాశం కనబడుతుంది. ●

# తెలంగాణ విద్యుత్ దేశానికి రోల్ మోడల్!

మోటె చిరంజీవి


తెలంగాణ ఒక రాష్ట్రంగా ఏర్పడితే అంధకారం అవుతుందని, తెలంగాణవస్తే విద్యుత్ ఎక్కడి నుండి వస్తుందన్న ప్రశ్నలు. విద్యుత్ వ్యవస్థలు కుప్పకూలుతాయనిజోస్యాలు. కాని ఇవేవీ నిజం కాదని ఏడేళ్లలో తెలంగాణ రాష్ట్రం నిరూపించింది. ఏడేళ్లలో అనేక ఇబ్బందులు ఎదురైనా, అవన్నీ ఎదుర్కొని ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ విద్యుత్ రంగం అద్భుత ప్రగతిని సాధించింది.తెలంగాణ ఏర్పడితే చీకటే అన్న వారి జోస్యం తప్పని నిరూపిస్తూ తెలంగాణ అంతటా విద్యుత్ వెలుగులు నింపుతోంది విద్యుత్ శాఖ. 2014 నాటి పరిస్థితులు ఓసారి అవలోకనం చేసుకుంటే విద్యుత్ కొరత ప్రధాన సమస్య. ఈ కోతలతో రైతులు, పరిశ్రమలు, గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గల్లీ నుండి అసెంబ్లీ వరకు విద్యుత్ కోతలపై చర్చలు, రోడ్లపై ధర్నాలు, పొలాలు ఎండిపోయి, బోర్లలో నీరు ఇంకిపోయి రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యంగా ఉండేవి. రాష్ట్రం ఏర్పడే నాటికి పీక్ డిమాండ్‌కి 2,700 మెగావాట్ల విద్యుత్ లోటు ఉండేది. రోజుకు నాలుగు నుంచి 8 గంటల వరకు గృహ అవసరాలతోపాటు, ఇతర వినియోగదారులకు కోతలు తప్పనిసరి. పరిశ్రమలకు వారంలో రెండు రోజులు పవర్ హాలిడే ప్రకటించే పరిస్థితులు ఉండేవి. వ్యవసాయ రంగానికి నాలుగు నుంచి ఆరు గంటల విద్యుత్ అందించడం కష్టంగా ఉండేది. అదీనాణ్యమైన విద్యుత్ అందించలేని పరిస్థితి. మోటార్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం వంటి సంఘటనలు తరచూ జరుగుతుండేవి. పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యల వార్తలు ప్రతీరోజు పత్రికల్లో ప్రధానంగా కనిపించే పరిస్థితులు ఉండేవి. రాత్రిపూట విద్యుత్ ఇవ్వడంవల్ల రైతులు కరెంట్ షాక్ తగిలి చనిపోవడం, పాము కాటుకు గురై రైతులు చనిపోయిన సంఘటనలు కోకొల్లలు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి తీవ్ర విద్యుత్ సంక్షోభం ఉంది. నిత్యం కరెంట్ కోతలు, పవర్‌హాలిడేలు విధించేవారు.హైదరాబాద్ నగరంలో రోజూరెండు నుంచి నాలుగు గంటలు, పట్టణాల్లో ఆరు గంటలు, గ్రామాల్లో 12 గంటలు విద్యుత్ కోతలు అమలు అయ్యేవి. పరిశ్రమలకు వారానికి రెండు రోజులు పవర్‌హాలిడేలు ఉండేవి. కావలసినంత కరెంటు లేకపోవడంతో పరిశ్రమలు పెద్దఎత్తున మూతపడ్డాయి. వ్యవసాయానికి రెండు,మూడు గంటలు కరెంటు కూడా అందకపోవడంతో పంటలు ఎండిపోయేవి. భూగర్భంలో నీళ్లు ఉన్నా తోడుకునేందుకు కరెంటు లేక చేతికి వచ్చిన పంట కళ్లెదుటే నాశనం అయ్యేది. లోవోల్టేజి సమస్యల వల్ల నిత్యం మోటార్లు కాలిపోయేవి. నష్టపోయిన రైతులు ఆత్మహత్యలుచేసుకునేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో కూడా ఈ దుస్థితి కొనసాగింది. విభజనచట్టంలో ఇవ్వాల్సిన కరెంటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వలేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కడానికి అనేక సవాళ్లను ముఖ్యమంత్రి మొదటగా స్వీకరించారు.లోటువిద్యుత్ కలిగిన రాష్ట్రాన్ని, మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చాలని ప్రణాళికలు వేశారు. ముందుగా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచారు. సరఫరాలో పంపిణీలో కలుగుతున్న నష్టాలను బాగా తగ్గించుకోగలిగారు. తెలంగాణలో పరిశ్రమలకు, వ్యవసాయానికి విద్యుత్ అవసరం కాబట్టి ఎంత ఖర్చు అయినా వెనుకాడకుండా ఎక్కడ కరెంటు అందుబాటులో ఉంటే అక్కడ నుంచి తీసుకున్నారు. ఉత్తరాది నుంచి కరెంటు పొందడానికి వీలుగా ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకొని పిసిసిఎల్ ద్వారా కొత్త లైన్ నిర్మాణం చేయించారు. కొత్తవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రూపకల్పనచేశారు.ప్రధానసమస్య విద్యుత్ కనుకప్రభుత్వం వ్యవసాయానికి 2018 జనవరి 1 నుంచి రైతులకు 24 గంటల కరెంటు ఉచితంగా అందిస్తున్నది. రాష్ట్రంలోని మొత్తం 24.16 లక్షల వ్యవసాయపంపుసెట్లకు 24 గంటలతోపాటు నిరంతరాయంగా నాణ్యమైన,ఉచిత విద్యుత్ సరఫరాచేస్తున్న ఏకైకరాష్ట్రంగా తెలంగాణరాష్ట్రం కొత్తచరిత్ర లిఖించింది. తీవ్రమైన విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న 16 రాష్ట్రాల్లో సగానికిపైగా బిజెపి పాలిత రాష్ట్రాలే.తెలంగాణలో అప్పుడప్పుడు ట్రిప్పింగ్ ట్రాన్స్మిషన్‌తో చిన్నపాటి అంతరాయాలు మినహా పెద్దగా కరెంటు సమస్యలేదు. సరైన ప్రణాళిక బొగ్గు వనరులు సమర్థవంతమైన నిర్వహణ కారణంగామాత్రమే తెలంగాణ తన గరిష్ఠ డిమాండ్‌ను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేరుకుంటుంది.తెలంగాణ విషయానికొస్తే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి 2014లో 7,778 మెగావాట్ల నుంచి2022లో 17,228 మెగావాట్లకు పెరిగింది. సోలార్‌పవర్‌ను 74వాట్ల నుంచి4,512 మెగావాట్లకు పెంచింది ప్రభుత్వం. ఎండాకాలం రావడంతోకొన్ని రోజులుగా విద్యుత్ వినియోగం పెరిగింది. అయినా ఎటువంటిలోటు లేకుండా 204.566 మిలియన్ యూనిట్లు గరిష్ఠ డిమాండ్‌ను తీర్చింది. ●

# ఎవరు విజేతలు, ఎవరు పరాజితులు?

ముచ్చుకోట సురేష్‌బాబు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ అనేది భారతదేశంలోని ఒక ప్రొఫెషనల్ 20.20 క్రికెట్ లీగ్. ఇది 2008లో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియాచే స్థాపించబడింది. ఇది ప్రపంచంలోని అత్యంత ప్రజాదరణ పొందిన లాభదాయకమైన క్రికెట్ లీగ్‌లలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ లీగ్‌లో భారత దేశంలోని ఎనిమిది వేర్వేరు నగరాలకు ప్రాతినిధ్యం వహించే ఎనిమిది జట్లుఉన్నాయి. టోర్నమెంట్ ప్రతి సంవత్సరం మార్చి నుంచి మేవరకు జరుగుతుంది. ఐపిఎల్ ఉద్దేశ్యం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ క్రికెటర్లు తమ నైపుణ్యాలను ప్రదర్శించడానికి వేదికను అందించడం. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ క్రీడను ప్రోత్సహించడం ఈ లీగ్ ముఖ్యఉద్దేశం. ఈ లీగ్ తన ఆటగాళ్లను వేలం ద్వారా ఎంపిక చేస్తుంది. దీనిని ఆటగాళ్ల విక్రయం అని పిలవాలి. ఆటగాళ్లు డబ్బు కోసం ఆడతారు. జట్టు యజమానులు కూడా సంపాదనే లక్ష్యంగా చేసుకుంటారు. నల్లధనం కలిగి ఉన్నారనే ఆరోపణలపై ఐపిఎల్‌కు చెందిన పలువురు యజమానులు, ఆటగాళ్లు అరెస్టయ్యారు. ఈ లీగ్ భారతదేశంలో ప్రతి సంవత్సరం మార్చి నుంచి జూన్ నెలవరకు జరుగుతుంది. ముఖ్యంగా రాజస్థాన్‌లో మండుతున్న ఎండల వేడి కారణంగా క్రీడాకారులు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. సూర్యుడు ఆటగాళ్లకు సాధారణం కంటే ఎక్కువ చెమట పట్టేలా చేస్తుంది. సాయంత్రం మొదలైన వేడి ఎక్కువగా ఉంటుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఆడాల్సి వస్తుంది. దేశానికి వెన్నెముక విద్యార్థులు, విద్యార్థుల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో మ్యాచులు జరుగుతుంటాయి. విద్యార్థులు ఏకాగ్రతకు భంగం కలిగించి వీరిని దృష్టి మరల్చడానికి కారణమవుతున్నాయి. ఐపిఎల్ జరిగినప్పుడు తరచుగా అంతర్జాతీయ పర్యటనలు జరుగుతాయి. కాబట్టి అన్ని దేశాల నుండి ప్రజలు పాల్గొనగలరని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఈ షెడ్యూల్ చేయడం లేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రస్తుతం పదిహేను సీజన్లలను పూర్తి చేసుకుంది. ఈ పదిహేను ఏళ్లలో లీగ్ ఫార్మాట్, స్క్వాడ్‌లతోపాటు జట్లు అనుసరించిన వ్యూహాలలో చాలా మార్పులు వచ్చాయి. కొంత మంది ఆటగాళ్ళు, అధికారులు ఫిక్సింగ్ కుంభకోణాలకు పాల్పడిన కారణాల వల్ల ఐపిఎల్ కూడా చాలా దృష్టిని ఆకర్షించింది. అయితే ఈ వివాదాలన్నీ లీక్‌వృద్ధికి దోహదపడ్డాయి. నిరంతర విమర్శలు ఉన్నప్పటికీ ఇది గరిష్ఠ సంఖ్యలో వీక్షకులను సంపాదించుకోగలిగింది. 2008లో బిసిసిఐ ప్రారంభించిన క్రికెట్‌లో అత్యధికంగా వీక్షించిన లీగ్ నిస్సందేహంగా క్రికెట్ అభిమానులతో భారీ విజయాన్ని సాధించింది. అయితే అది విజయవంతమైందా? డబ్బు సంపాదించడం ద్వారా లేదా పెరిగిన వీక్షకులను సంపాదించడం ద్వారా జనాదరణను క్యాష్ చేసుకోవడమే విజయం అని భావిస్తారు. కేవలం కొంతమంది పెట్టుబడిదారులు కొద్దికాలంలోనే కోట్లు గడించారు.వ్యాపారస్తులు పోరింగ్ పార్ట్నర్ పేరుతో శీతల పానీయాలు, జంక్‌ఫుడ్, విక్రయాలు జోరందుకున్నాయి. భారతదేశంలో స్పోర్ట్స్ బెట్టింగ్ అనేది గుర్రపు పందెం మీద బెట్టింగ్ చేయడం మినహా చాలా వరకు చట్టవిరుద్ధం. ఇతర అన్ని క్రీడలు బెట్టింగ్ అనేది రాష్ట్రాల చట్టాలపై ఆధారపడి ఉంటుంది. భారతదేశం క్రికెట్‌తో మరే ఇతర దేశంతో పోల్చలేని ప్రేమను కలిగిఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌పై బెట్టింగ్ అన్నింటినీ మించిపోయింది. ఫలితం అనిశ్చితి క్రీడ ఆకర్షణలో ముఖ్యమైన భాగం.ఫలితంగా ముందుగా నిర్ణయించబడితే, క్రీడల సమగ్రత పోతుంది. దానితో ఎక్కువ భాగం అర్థం అభిమానులను ఆకర్షిస్తుంది. కాబట్టి మ్యాచ్ ఫిక్సింగ్ అనేది క్రికెట్ ఆటకు పెద్ద ముప్పుగా తయారైంది. ఆన్‌లైన్‌జూదం ఆగమనం ఆర్థికలాభం కోసం మ్యాచ్ ఫిక్సింగ్ ప్రమాదాన్ని పెంచింది. ప్రపంచ జూదం పరిశ్రమ భారీస్థాయి వ్యవస్థీకృత నేరాలకు ఆకర్షణీయంగా ఉంది. పందెం రకాల పరిధి పెరిగింది. లోపల తప్పుడు సమాచారం. అటువంటి జూదం, ఫిక్సింగ్ కారణంగా అవినీతి పెరిగింది. ఇది వృత్తిపరమైన క్రీడ.భవిష్యత్తుకు ప్రాథమిక ముప్పు.స్పోర్ట్స్ బెట్టింగ్ చట్టం అనేది గందరగోళంగా సంక్లిష్టమైన అంశం ఎందుకంటే ప్రతి దేశానికి స్పోర్ట్స్ బెట్టింగ్‌కు సంబంధించి దాని సొంత చట్టాలున్నాయి.ఈచట్టంలో ఎక్కువభాగం ఖచ్చితంగా ఏది చట్టబద్ధమైనది, ఏది కాదో స్పష్టంచేయడంలో విఫలమైంది. గుర్రపు పందాలపై బెట్టింగ్‌లు మినహా భారతదేశంలో క్రీడలు బెట్టింగ్‌లు ప్రధానంగా చట్టవిరుద్ధం. అన్ని ఇతర క్రీడలు వ్యక్తిగత రాష్ట్రాల చట్టాలు లేదా భారతదేశ సాధారణ చట్టాలపై ఆధారపడి ఉంటాయి. భారతదేశంలో ఎక్కువభాగం పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్. 1867 టెక్నాలజీ యాక్ట్ 2000కిలోబడి ఉంది.ఆ చట్టాల ప్రకారం స్పోర్ట్స్ బెట్టింగ్ అనుమతించబడదు. కానీ ఒక్కో రాష్ట్రానికి వారి సొంత చట్టాలను రూపొందించుకునే హక్కు ఉంటుంది. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్ ప్రకారం భారతదేశంలో అన్ని రకాల జూదాలు చట్టవిరుద్ధం. భారతీయవ్యవస్థలో ఆన్‌లైన్ జూదాన్ని నిషేధించే నిర్దిష్ట చట్టం ఏదీలేదు. బెట్టింగ్ కంపెనీలు భారతీయులను ప్రతి దానిపై పందెం వేయడానికి ఈ లొసుగులను ఉపయోగించుకుంటున్నాయి. వివిధ రాష్ట్రాల్లో మార్గదర్శకాలు, నియమాలు చాలా కఠినంగా ఉన్నందున భారతదేశంలో బెట్టింగ్ సంక్లిష్టంగా ఉంటుంది. 1867 పబ్లిక్ గ్యాంబ్లింగ్ చట్టం ప్రకారం దేశంలో బెట్టింగ్ లేదా జూద గృహాన్ని నిర్వహించడం చట్టబద్ధంగా పరిగణించబడదు. బెట్టింగ్ చట్టబద్ధత ఉపఖండం అంతటా ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి భిన్నంగా ఉంటుంది. అయినప్పటికీ అవకాశం లేదా అదృష్టం ఆధారిత జూదం నైపుణ్యం ఆధారిత జూదం మధ్య వ్యత్యాసం స్పష్టంగా ఉంది.భారతదేశంలో కొన్ని లాటరీ సందర్భాలు చట్టబద్ధంగా అనుమతించబడతాయి. ప్రతి బెట్టర్ భారీ మొత్తంలో డబ్బు గెలవాలనే ఆశతో పందెం వేస్తాడు. కానీ అదృష్టం ఎల్లప్పుడూ అనుకూలంగా ఉండవలసిన అవసరం లేదు. కొన్నిసార్లు విజయం సాధిస్తారు. చాలాసార్లు వైఫల్యాన్ని ఎదుర్కొంటారు. ఈవాస్తవాన్ని గుర్తించక, ఎలాంటి ప్రణాళిక లేకుండా బెట్టింగ్‌లు కొనసాగిస్తున్నారు. తత్ఫలితంగా వారు బెట్టింగ్‌లను ఓడిపోతూనే ఉంటారు. అందువల్ల భారీ అప్పులు చేసి బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. దేశంలో స్పోర్ట్స్ బెట్టింగ్‌లను నిషేధించడానికి ఇది ప్రధాన కారణం.చాలా మందివ్యక్తులు సులభమైన డబ్బును విశ్వసిస్తారు. బెట్టింగ్ అనేది వ్యక్తులు మంచి లాభాలను ఆర్జించగల సత్వరమార్గం. అయితే ఈ విధానం యువతకు రాబోయే తరానికి మంచిదికాదు. ఐపిఎల్ మ్యాచ్‌లో జాతీయత అనేది కనిపించదు. ఒక జట్టులో వివిధ దేశాల నుంచి ఆటగాళ్లను కొనుగోలు చేస్తారు. అన్ని అనర్థాలకు మూలం ఐపిఎల్‌ను ప్రభుత్వం ఎందుకు నిషేధించిందో అర్థంకాదు. ●

# జి20 శిఖరాగ్ర సమావేశానికి భారత్‌కు జోబైడెన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ జి20 శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు భారత్‌కు వస్తున్నారు. వచ్చే సెప్టెంబరులో జరిగే జి20 శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొంటారు. అమెరికా శ్వేతసౌధం అధికారికంగా ప్రకటించింది. అధ్యక్ష హోదాలో తొలిసారిగా బైడెన్ భారత్‌కు వస్తున్నారు. అమెరికా భారత్ సంబంధాల్లో ఇది గొప్ప ఏడాదిగా నిలుస్తుందని అమెరికా విదేశాంగప్రతినిధులు అభివర్ణించారు. జి20 కూటమికి భారత్ అపెక్‌కు అమెరికాలు ఈ ఏడాది నాయకత్వం వహిస్తున్నట్లు తేలింది. తనకు లభించిన జి20 నాయకత్వ అవకాశాన్ని ప్రపంచానికి మంచిచేసే దిశగాభారత్ మరింతగా శక్తివంతంగా మలుచుకుంటోందని అమెరికా విదేశాంగశాఖ దక్షిణ మధ్య ఆసియా వ్యవహారాల సహాయ మంత్రి డోనాల్డ్ లూ ప్రకటించారు. జి20కి భారత్, అపెక్‌కు అమెరికా, జి7కి జపాన్ ఆతిథ్యం ఇస్తోంది. నాయకత్వబాధ్యతలు నిర్వహిస్తోన్న క్వాడ్‌లోని సభ్యులు చాలామంది ఉన్నారు. ఈ ఏడాది మేమంతా ఏదో ఒక ప్రపంచ బాధ్యతల్లో ఉంటూ మరింత సన్నిహితులమయ్యామని కొన్ని నెలల్లోజరిగే భారత్‌పర్యటనకోసం మేమంతా ఉత్సాహంతో ఎదురుచూస్తున్నట్లు లూ తెలిపారు. భారత్ పర్యటనకు వచ్చే బైడెన్ బృందంలో అమెరికా విదేశాంగమంత్రి టోనీ బ్లింకెన్ ఖజానాశాఖ మంత్రి జానెట్ ఎల్లెన్ వాణిజ్యమంత్రి గినా రైమండో ఉంటారు. బైడెన్‌పర్యటనను పురస్కరించుకుని ఇండియా యుఎస్‌ఫోరమ్ ప్రత్యేక కార్యక్రమాలను ఢిల్లీలో ఏర్పాటుచేస్తోంది. జి20 అధ్యక్షుడిగా భారత్ సానుకూల అజెండాను ముందుకు తీసుకెళ్లడంలో ముందుంటుందని డొనాల్డ్ లూ వెల్లడించారు. క్వాడ్ విదేశాంగ మంత్రులతో ఇలాంటి బహిరంగచర్చ జరగడం ఇదే మొదటిసారి. మార్చిలో జైశంకర్ నలుగురు విదేశాంగమంత్రులతోకలిసి అసాధారణ బహిరంగ చర్యలకోసం క్వాడ్‌సభ్యులకు ఆతిథ్యం ఇచ్చారు. ఇండో పసిఫిక్‌ప్రజలకు మద్దతిచ్చేందుకు మన నాలుగుదేశాలు ఎలా కలిసిపోతున్నాయనే విషయాన్ని నిజంగా ముందుకు నడిపించాయని డొనాల్డ్ లూ అన్నారు. ఈనెల చివరినాటికి భారత్‌లో అమెరికా కొత్త రాయబారి ఎరిక్ కార్సెట్టీ నియామకం కానున్నారు. అమెరికా ఎంబసీలోని భారతీయ అమెరికన్ సిబ్బందినుంచి అతనికి ఇప్పటికే ఘనస్వాగతం లభించింది. తన వివరాలను అందించిన తర్వాత భారత్‌లోని మిగిలిన వారితో కలిసేందుకు ఎదురు చూస్తున్నట్లు డొనాల్డ్ లూ స్పష్టం చేసారు.

## జలరవాణాలో మరో ముందడుగు
# కేరళలో వాటర్‌మెట్రో సర్వీసులు



**తిరువనంతపురం, ఏప్రిల్ 23:** దేశంలోనే తొలి వాటర్‌మెట్రో రవాణా ప్రాజెక్టును ప్రధానిమోడీ మంగళవారం కేరళలో ప్రారంభించనున్నారు. కేరళలో సహజవనరులు సమృద్ధిగా ఉన్నాయి. నీటివనరులకు కొదవలేదు. దీనితో ఈ రాష్ట్రానికి వాటర్‌మెట్రో ఎంతో ఉపకరిస్తుందని భావించి వాటర్‌మెట్రో ప్రాజెక్టును ప్రారంభించారు. ఇది కొచ్చి నగరానికి ఎంతోమేలుచేస్తుందని ప్రాజెక్టు అధికారులు వెల్లడించారు. ప్రయాణంలో సౌకర్యం, సౌలభ్యం, భద్రత సమయపాలన విశ్వసనీయత, పర్యావరణ అనుకూలత ఉంటుందని నిపుణులు అంచనా. ప్రయాణం కూడా సులువుగా ఉంటుందని అంచనా. ముఖ్యంగా కాలుష్యరహిత ప్రయాణాలు ఉంటాయి. ఇక్కడ వాటర్‌మెట్రో సక్సెస్ అయితే ఇతర నగరాలు, రాష్ట్రాల్లో ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై సర్వేలు కూడా నిర్వహిస్తున్నారు. నదీజలాలు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో వివిధ నగరాలమధ్య వాటర్‌మెట్రో ప్రాజెక్టు ఎంతో అనువుగా ఉంటుందని, ముఖ్యంగా కోస్తా తీరం వెంబడి ఉన్న రాష్ట్రాల్లో ఈ వాటర్‌మెట్రో ఎంతో అనువైన లాభదాయక ప్రాజెక్టుగా అమలు చేయవచ్చని ఇప్పటికే పలు ఏజెన్సీలు సర్వేచేసి నివేదికలు రాష్ట్రప్రభుత్వాలకు అందించాయి. వీటి ద్వారా ఇపుడు కేంద్రం కూడా రవాణా అవసరాలను మరింత చేరువచేసేందుకువీలుగా ఈ వాటర్‌మెట్రోవంటి రవాణా మౌలిక సదుపాయాలను మరింతగా కల్పించేందుకు నిర్ణయించింది. తొలుత పైలట్‌ప్రాజెక్టుగా కేరళలో అమలు చేస్తున్నారు. సక్సెస్ అయితే దేశవ్యాప్తంగా ముఖ్యంగా కోస్తాతీరం అధికంగా ఉన్న రాష్ట్రాల్లో ఈ ప్రాజెక్టును ప్రారంభించే అవకాశాలున్నాయి.

# భూమిని తాకనున్న సౌరశకలాలు, విధ్వంసం హెచ్చరికలు

## నాసా పరిశోధకుల అధ్యయన నివేదికల్లో వెల్లడి



**న్యూయార్క్, ఏప్రిల్ 23:** సూర్యుడి ఉపరితలంపై అధికసంఖ్యలో అయస్కాంత తంతువులగురించి ఇటీవలే ఖగోళ శాస్త్రవేత్తలు హెచ్చరికలుచేసారు. ప్లాస్మా అయస్కాంత క్షేత్రాలతో నిండి ఉండేఈ తంతువులు యాదృచ్ఛికంగా సూర్యుని ఉపరితలంపై పెద్ద పేలుళ్లకు కారణమవుతాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 21న తంతువుల్లో ఒకదానిలో భారీ పేలుడును నాసా సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ గుర్తించింది. దీనికారణంగా భూమి వైపునకు భారీ కరోనల్ మాస్ ఎజెక్షన్ మేఘాలు కదిలివస్తున్నట్లుకూడా హెచ్చరించింది. దీనిఫలితంగా సౌరతుఫాను అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉంటుందని కూడా సూచించింది. నాసా వెబ్‌సైట్‌లో స్పేస్ వెదర్‌నివేదిక ప్రకారం ఈనెల 21వ తేదీ సూర్యుడి దక్షణార్థగోళంలోని విస్ఫోటనం చెందిన ఒక అయస్కాంత తంతువు భూమి వైపునకు కరోనాల్‌మాస్ ఎజెక్షన్‌ను విసిరింది. ఈ పేలుడుతో ఖచ్చితంగా సిఎంఇని భూమివైపునకు పంపింది. ఎస్ఒహెచ్ఒ ఫోటోలు ఇది నేరుగా మనగ్రహం వైపునకు వస్తున్నట్లు నిర్ధారిస్తున్నాయి. సిఎంఇ బహుశా ఈనెల 24న భూమికి చేరుతుందని, దీనివల్ల జి1నుంచి జి2 క్లాస్ భూ అయస్కాంత తుపానులు వస్తాయని అంచనావేసింది. సౌరకార్యకలాపాలుప్రస్తుతం అత్యధికస్థాయిలో ఉన్నాయి. సూర్యుడు తన 11 ఏళ్ల సౌరచక్రం శిఖరానికి చేరుకోవడంవల్ల సాధారణస్థితికి చేరుకునే ముందు మధ్యలో ఎక్కడోపడిపోతుంది. సూర్యుని ఉపరితలంపై అస్థిర అయస్కాంత క్షేత్రాలను సూచించే సూర్యరశ్మిలు అయస్కాంత తంతువులు ఎక్కువగా ఉండటానికి ఇదే ప్రధానకారణం. తొలుత నాసానుంచి వచ్చిన అంచనాలతో నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియిరిక్ అడ్మినిస్ట్రేషన్ సౌరతుపాను తీవ్రతపై నమూనాను సిద్ధంచేయడం కొనసాగిస్తోంది. నాసా ప్రకారం సూర్యుడి అయస్కాంత తంతువుల్లో విస్ఫోటనం ఫలితంగా సంభవించే సౌరతుపాను జి2 క్లాస్‌కంటే తీవ్రంగా ఉంటుంది. ఇటువంటి శక్తివంతమైన సౌరతుపానులు సాధారణంగా తీవ్రమైన ఆరోరా ప్రదర్శనతో ఉంటాయి. కానీ వెలుగులు వెదజిమ్మే తరహాలో ఇవి మన మౌలికసదుపాయాలకు పెద్ద స్థాయిలో హానిచేస్తాయని నాసాశాస్త్రవేత్తలు చెపుతున్నారు. ఉపగ్రహాలను దెబ్బతీసి మొబైల్ నెట్‌వర్క్‌లు ఇంటర్నెట్‌సేవలను విచ్ఛిన్నం చేస్తాయని, పవర్‌గ్రిడ్ వైఫల్యాలకు కారణం అవుతాయన్నారు. అంతేకాకుండా సున్నితమైన భూ ఆధారిత ఎలక్ట్రానిక్‌లను నాశనంచేస్తాయని నాసా అంచనా వేసింది. సూర్యుడిపై అధ్యయనానికి నాసా సోలార్ డైనమిక్స్ అబ్జర్వేటరీ పూర్తిస్థాయిలో సౌకర్యాలను కలిగిఉంది. వివిధ సౌర కార్యకలాపాల సమాచార సేకరణకు మూడు చాలాకీలకమైన పరికరాలను ఉపయోగిస్తుంది. మొత్తం కనిపించే సౌర డిస్క్‌పై రేఖాంశ, వెక్టార్ అయస్కాంత క్షేత్రం హై రిజల్యూషన్ తీసుకునే హీలియోసిస్మిక్ అండ్ మాగ్నెటిక్ ఇమేజర్, సూర్యుడి తీవ్రఅతినీలలోహిత వికిరణాన్ని కొలిచే ఎక్స్‌ట్రీమ్ అల్ట్రా వయొలెట్ వేరియబిలిటీ ఎక్స్‌ఎరిమెంట్ ఏడు తీవ్ర అతి నీలలోహిత చానెల్‌లలో సౌరక్రోమోస్ఫియర్‌కరోనా నిరంతర పూర్తి డిస్క్‌పరిశీలనలను అందించే అట్మాస్ఫియరిక్ ఇమేజింగ్ అసెంబ్లీ వంటివి ఉన్నట్లు నాసా పరిశోధకులు చెపుతున్నారు.

# కొలీజియం ఓ మైండ్‌గేమ్

## ఉన్నత న్యాయమూర్తుల నియామక వ్యవస్థపై కిరణ్‌రిజీజు వ్యాఖ్య లు



**ఇటానగర్, ఏప్రిల్ 23:** సుప్రీంకోర్టుతోపాటు హైకోర్టుల న్యాయమూర్తులను ఎంపిక చేసే కొలీజియం వ్యవస్థ పట్ల తనకున్న వ్యతిరేకతను కేంద్ర న్యాయశాఖమంత్రి మరోసారి బహిర్గతం చేశారు. కొలీజియం గురించి తానిక మాట్లాడను అంటూనే..అదంతా ఓ మైండ్‌గేమ్స్ అంటూ కొలీజియంపట్ల తనకున్న అసంతృప్తినివ్యక్తం చేశారు. దేశంలోని పలు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తుల నియామకంపై సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులు కేంద్రప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న విషయంపై విలేకరులు ప్రశ్నించగా కొలీజియం అంశం ఓ మైండ్‌గేమ్, దానిని గురించి మాట్లాడదలచుకోలేద్ను అని రిజీజు అన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో 4జి సేవల కోసం నిర్మించిన 254 మొబైల్ టవర్లను ప్రారంభించిన సందర్భంగా సైడ్‌లైన్స్‌లో విలేకరులతో మాట్లాడ్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొలీజియం వ్యవస్థ అనేది రాజ్యాంగంలోనే లేదని, న్యాయమూర్తులే న్యాయమూర్తులను ఎంపిక చేసే విధానాన్ని మార్చాలని కిరణ్ రిజీజు గతంలో వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# దేశాభివృద్ధిలో సివిల్ సర్వీసెస్ అధికారులది కీలకపాత్ర

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు




ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన నేషనల్ సివిల్ సర్వీసెస్‌డే వేడుకలలో ప్రసంగిస్తున్న వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మన దేశాభివృద్ధిలో సివిల్ సర్వీసెస్ అధికారులదే కీలకపాత్ర అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొనియాడారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ సివిల్ సర్వీసెస్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ప్రజలకు నేరుగా లబ్ది కలుగచేసేది సివిల్ సర్వీస్ అధికారులేనని, అటువంటి అధికారులు నీతి, నిజాయితీలతో వ్యవహరించాలని సూచించారు. అధికారులు అంటే అభివృద్ధికి సారధులు, భవిష్యత్తుకు వారధులు అని కితాబిచ్చారు. అధికారులు ప్రజల సాదకబాధలను ఓర్పుతో, సావధానంగా విని, వారికి న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. రాజకీయాల్లో విలువలు పడిపోతున్నాయని, చట్టసభలు కాస్తా కొట్లాడుకునే సభలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, రాజకీయ నాయకులు అవినీతికి పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. సివిల్ సర్వీస్ ఆదర్శవంతమైనదని, శాంతికి విఘాతం కలిగించే వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ శక్తివంతమైనదని, సివిల్ సర్వీసెస్‌లో ఉండేవారు తెలివిగా వ్యవహరించాలని అన్నారు. మాతృభాషలో చదివితే ఉన్నత స్థానాలకు వెళ్లలేమనేది అపోహ మాత్రమేనని, పరిపాలనా ఉత్తర్వులు మాతృభాషలో ఉండాలని, కోర్టులు సైతం స్థానిక భాషల్లో వాదనలు వినిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి గోపాలకృష్ణ, ఐపీఎస్ అధికారి అనంత పద్మరావు, ధీరజ్ కుమార్, తరుణ్‌రెడ్డి, ఒయు ఆర్ట్స్ కళాశాల ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూంచ్‌లో సైనిక వాహనంపై ఉగ్రవాదుల మెరుపుదాడి

### సైనికుల ఆయుధాలతో పరార్

**పూంచ్, ఏప్రిల్ 23:** జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్‌లో సైనిక వాహనంపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేసి సైనికుల ఆయుధాలను ఎత్తుకు పోయారని ఆదివారం అధికారులు తెలిపారు. దాంతో నేరస్తులను పట్టుకోవడానికి గాలింపు చర్యలు ఉధృతం చేశామన్నారు. ఈ ఉగ్రదాడిలో ఐదుగురు సైనికులు మృతి చెందగా మరొకరు గాయపడ్డారు. భాటా దురియన్‌లోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఓ గ్రామానికి ఇఫ్తార్ విందు సందర్భంగా ఈ సైనిక వాహనంలో తినుభండారాలను తీసుకెళ్తుండగా ఉగ్రవాదులు ఈ నెల 20నదాడిచేసి వాహనంపై బుల్లెట్ల వర్షం కురిపించడంతో అది దగ్ధమైంది. ఈ ప్రాంతంలో ఉగ్రవాదవ్యతిరేక కార్యకలాపాల నిమిత్తం రాష్ట్రీయ రైఫిల్స్ విభాగానికి చెందిన సైన్యాన్ని మొహరించారు. ఘటనాస్థలానికి ఎన్ఎస్‌జి, ఎన్ఐఎలకు చెందిన నిపుణుల బృందం చేరుకుని పరిశీలించారని అధికారులు తెలిపారు. ఈ దాడికి సంబంధించి ప్రశ్నించడానికి 12మందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఇంతవరకు ఎవరిని అరెస్టు చేయలేదన్నారు.

# షార్ శాస్త్రవేత్త గోపీకృష్ణకు ఉగాది పురస్కారం



**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ తెలుగు సంస్కృత అకాడమి ప్రకటించిన ఉగాది పురస్కారాలలో షార్ శాస్త్రవేత్త గోపీకృష్ణ ఎంపికయ్యారు. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల కేటగిరికి సంబంధించి ఆయన్ను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు. శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్)లో ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న పి.గోపీకృష్ణకు రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పురస్కారం లభించింది. మంగళవారం గుంటూరు నాగార్జున యూనివర్శిటీలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ఆయన అందుకోనున్నారు. ఇస్రోలో వివిధ విభాగాలలో పనిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందిన గోపీకృష్ణ ఇటీవల ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయన శ్రీహరికోటలో జరిగే రాకెట్ ప్రయోగాలు, వివిధ కార్యక్రమాలకు సంబంధించి మీడియా సమన్వయకర్తగా ఉన్నారు. ఇస్రో ఛైర్మన్ల హోదాలో సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయానికి వస్తున్న వారి వెంట ఎప్పుడూ గోపీకృష్ణ ఉంటూ ఆ కార్యక్రమాలను కూడా పర్యవేక్షిస్తూ స్థానికులతోనూ సత్సంబంధాలు కలిగి ఉన్నారు. గోపీకృష్ణ ఈ పురస్కారం ఎంపిక కావడం పట్ల పలువురు అభినందించారు.

# సూడాన్ నుంచి రోడ్డు మార్గంలో భారత పౌరులను తరలించే యోచనలో అధికారులు



**ఖార్తూమ్, ఏప్రిల్ 23:** సూడాన్‌లో సైన్యానికీ.. పారామిలిటరీ దళమైన ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్)కూ మధ్య సాయుధ పోరు భీకర రూపం దాల్చిన విషయం తెలిసిందే. కాగా, పలు దేశాల విజ్ఞప్తి మేరకు పౌరుల సురక్షిత తరలింపునకు వీలు కల్పిస్తామని ఇరు పక్షాలు శుక్రవారం నుంచి 72 గంటల కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈద్ సందర్భంగా ఆర్ఎస్ఎఫ్ మొదట ఈ ప్రకటన చేసింది. అయినా, కాల్పుల విరమణ పూర్తిస్థాయిలో అమలు కావడంలేదని పరిశీలకులు చెబుతున్నారు.

ఇప్పటికే ఇరు పక్షాల ఆధిపత్య పోరు కారణంగా ఆ దేశంలోని విమానాశ్రయాలన్నీ మూతపడ్డాయి. దాంతో, అక్కడ చిక్కుకుపోయినభారతీయుల తరలింపు విషయంలో అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. రోడ్డు మార్గంలో సమీపంలోని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు భారత ఎంబసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భయానక పరిస్థితుల నేపథ్యంలో దౌత్య కార్యాలయంతో టచ్‌లో ఉండాలని భారత పౌరులకు అధికారులు సూచించారు. భారతీయుల తరలింపునకు సహకరించేందుకు వీలుగా భారత దౌత్య సిబ్బంది ప్రస్తుతానికి అక్కడే ఉండనున్నట్లు అధికారులు తెలిపారు. సూడాన్‌లో జరుగుతున్న ఘర్షణల్లో ఇప్పటికే 420మంది చనిపోగా, 3700మంది గాయపడినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడించింది. మృతుల్లో ఓ భారతీయుడు కూడా ఉన్నారన్నది గమనార్హం.

**అమెరికా దౌత్య సిబ్బంది తరలింపు:** వాషింగ్టన్, ఏప్రిల్ 23: తమ దౌత్య సిబ్బందిని తరలించినట్లు అమెరికా ప్రకటించింది. తాత్కాలికంగా ఆ దేశంలో దౌత్య కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. నా ఆదేశాలమేరకు అమెరికా సైన్యం ప్రత్యేక ఆపరేషన్‌ను నిర్వహించింది. ఖార్తూమ్‌లో ఉన్న అమెరికా ప్రభుత్వ సిబ్బందిని తరలించాం. తాత్కాలికంగా అక్కడ కార్యకలాపాలు నిలిపివేస్తున్నాం. సూడాన్‌లో ధైర్యంగా విధులు నిర్వర్తించిన మా సిబ్బందని అభినందిస్తున్నా. సూడాన్ ప్రజలతో అమెరికా స్నేహం కొనసాగించడంలో వీరి పాత్ర కీలకమైంద్ని అని అధ్యక్షుడు బైడెన్ ట్వీట్ చేశారు.

## ఎస్‌సిఒ సమావేశాల కోసం

# భారత్ రానున్న చైనా రక్షణమంత్రి



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** చైనారక్షణమంత్రి లీషాంగ్‌ఫూ, రష్యా రక్షణమంత్రి సెర్గీ షోయిగుల భారత్ పర్యటన ఖరారైంది. ఈ నెల 27, 28 తేదీల్లో న్యూఢిల్లీలోజరగనున్న షాంఘై సహకార సంస్థ(ఎస్‌సిఒ) రక్షణ మంత్రుల సమావేశంలో వారు పాల్గొననున్నారు. ఈ విషయాన్ని ఆ రెండుదేశాలు ధ్రువీకరించాయి. ఈ సమావేశానికి భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షత వహిస్తారు. ఉగ్రవాదం, ప్రాంతీయ భద్రత, అఫ్ఘానిస్థాన్‌లోని తాజా పరిస్థితిలాంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ సమావేశానికి పాక్ రక్షణమంత్రి ఖ్వాజా అసీఫ్‌ను కూడా భారత్ ఆహ్వానించింది. కానీ, ఇప్పటివరకు పాక్ మంత్రి హాజరుపై ఆ దేశం నుంచి సమాచారం లేదు. ఎస్‌సిఒలో భారత్,రష్యా, చైనా, కిర్గిస్థాన్ రిపబ్లిక్, కజఖస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్థాన్, పాకిస్థాన్ సభ్య దేశాలు.


2020లో గల్వాన్‌లో భారత్, చైనా సైనికుల మధ్య ఘర్షణ తర్వాత చైనా రక్షణమంత్రి భారత్‌ను సందర్శించడం ఇదే తొలిసారి కానున్నది. ఇరు దేశాల సరిహద్దుల్లో ఇంకా కొన్ని పాయింట్ల వద్ద విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లీషాంగ్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించిన తర్వాత రష్యా రక్షణమంత్రి షోయిగు భారత్‌లో పర్యటించడం కూడా ఇదే తొలిసారి కానున్నది. మే 5న ఎస్‌సిఒ విదేశాంగ మంత్రుల సమావేశం కూడా జరగనున్నది. ఆ సమావేశానికి పాక్ విదేశాంగమంత్రి బిలావల్‌భుట్టో జర్దారీ హాజరు కానున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 10,105, మృతులు 22

## దేశంలో మొత్తం బాధితుల సంఖ్య 4,48,91,989

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 10,105కేసులు నమోదయ్యాయి. మృతి 22 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,48,91,989కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,42,92,854మంది కోలుకోగా 67,806మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,329 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,61,349కి చేరగా,80,06,680మంది వరకు కోలుకున్నారు.1,48,502మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,82,862కి చేరింది.అందులో 67,93,674మంది కోలుకున్నారు. 71,749 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,84,462కి చేరింది. అందులో 40,41,949 మంది కోలుకున్నారు. 40,341మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,05,384కి చేరింది. అందులో 35,63,646మంది కోలుకున్నారు. 38,062 మంది మరణించారు.

# సరస్సులో గల్లంతైన ఇద్దరు భారతీయ విద్యార్థుల మృతదేహాలు లభ్యం



**న్యూయార్క్, ఏప్రిల్ 23:** అమెరికాలో ఇద్దరు భారతీయ విద్యార్థులు సరస్సులో పడిపోయిన ఘటన చివరికి విషాదంగా ముగిసింది. ముమ్మర గాలింపు అనంతరం వారి మృతదేహాలను స్థానిక పోలీసులు గుర్తించారు. ఇండియానా రాష్ట్రంలోని మాన్‌రోయ్ సరస్సులో ఈ నెల 15న ఇద్దరు విద్యార్థులు గల్లంతు కాగా, వారి కోసం చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్‌లో చివరికి వారి మృతదేహాలు దొరికాయి. ఇండియానా యూనివర్సిటీలోని కెల్లీ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో చదువుతున్న సిద్ధాంత్‌షా(19), ఆర్యన్‌వైద్య(20) అనే ఇద్దరు విద్యార్థులు ఈ నెల 15న కొంతమంది స్నేహితులతో కలిసి ఇండియానా పొలిస్‌కు సమీపంలోని మాన్‌రోయ్ సరస్సులో విహారానికి వెళ్లారు. బోటు ప్రయాణం సందర్భంగా వీరిద్దరు ఈత కోసం సరస్సులోకి దూకారు. వారు పైకి తేలకపోయేసరికి తోటి మిత్రులు కాపాడే యత్నం చేశారు. విపత్తు నిర్వహణ బృందానికి సమాచారమందించారు. రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది ముమ్మర గాలింపు చేపట్టింది. అత్యాధునిక సాంకేతికతతో భారీ ఆపరేషన్ చేపట్టింది. చివరికి ఆ ఇద్దరి మృతదేహాలను గుర్తించామని ఇండియానా డిపార్ట్‌మెంట్ ఆఫ్ నేచురల్ రిసోర్సెస్ ప్రతినిధి వెల్లడించారు.

# ప్రపంచదేశాల్లో 68.64 కోట్లకు పెరిగిన కేసులు

## 68.64 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, ఏప్రిల్ 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు భారీ సంఖ్యలో నమోదవుతున్నాయి. రోజు రోజుకూ రికవరీలకంటే కొత్తకేసుల్లో ఎక్కువ పెరుగుదల నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఆది వారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.64 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 68.59 లక్షలమంది చనిపోయారు. మరో 39,522 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.86 కోట్లకుపైగా నమోదుకాగా 20.49 లక్షలమంది చనిపోయారు. మరో 6432 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.21 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కేసులు వెలుగులోకి రాగా వారిలో 16.26 లక్షలమంది చనిపోయారు. మరో 6649 మంది పరిస్థితి ఆం దోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.61 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.62 కోట్లకుపైగా కేసులు వెలుగులోకి రాగా వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,649 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.03 కోట్లకుపైగా ఉంటే మరో 1.43 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,155 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదు కాగా మరో 7,15,838 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,705 మందిచని పోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,355 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే 1.41 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 27,076 మంది చని పోయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1.60 లక్షలమంది ఇప్పటికీ ఆందో ళనకర పరిస్థితుల్లోనే ఉన్నట్లు ఆ దేశాలు వేరు వేరుగా హెల్త్ బులిటెన్లు ప్రకటించాయి.

# 300 మంది రోగుల్ని విషపు ఇంజెక్షన్లతో చంపిన నిందితుడి అరెస్ట్

**కొరుక్కుపేట, ఏప్రిల్ 23:** అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చేరిన 300మందిని విషపు ఇంజెక్షన్లతో హత్యగావించిన దారుణం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ దారుణానికి పాల్పడ్డ నిందితుడే స్వయంగా ఆ వివరాలు చెప్పిన వీడియో తమిళనాడులో సంచలం సృష్టించింది. ఆ నిందితుడిని అరెస్ట్ చేసి విచారించిన పోలీసులు అతడు చెప్పింది వాస్తవమేనని నిర్ధారించారు. ఈ దారుణానికి పాల్పడ్డ వ్యక్తిని నామక్కల్ జిల్లా పల్లిపాళయం ప్రభుత్వాస్పత్రి మార్చురీలో పని చేసే ఓ ఉద్యోగికి సహాయకుడిగా ఉన్న మోహన్‌రాజ్(50)గా గుర్తించారు. తాను పెద్దసంఖ్యలో హత్యలకు పాల్పడ్డానంటూ మోహన్‌రాజ్ చెప్పిన వీడియో ఈ నెల 18న వెలుగు చూసింది. వయోభారంతో, తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రుల్లో చేరినవారిని వారి బంధువుల కోరికమేరకు విషపు ఇంజెక్షన్లు ఇచ్చి హత్యగావించినట్లు మోహన్‌రాజ్ ఆ వీడియోలో వెల్లడించాడు. అలా తన చేతిలో హత్యకు గురైనవారి సంఖ్య దాదాపు 300 వరకూ ఉంటుందని అతడు తెలిపాడు. చెన్నై,బెంగళూర్‌ల్లోనూ అక్కడి ఆస్పత్రుల్లో పని చేసినపుడు తాను ఇలాంటి హత్యలకు పాల్పడినట్లు మోహన్‌రాజ్ వివరించాడు. ఒక్కో హత్యకు రూ.5 వేల చొప్పున తీసుకునేవాడినని పేర్కొన్నాడు. ఆ వీడియో ఆధారంగా తాము జరిపిన దర్యాప్తులో మోహన్‌రాజ్ హత్యలకు పాల్పడినట్లు తేలిందని పల్లిపాళయం ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపారు.

# దూకుడు పెంచిన సిబిఐ

## వైఎస్ వివేకా, వైఎస్ అవినాష్‌ల ఇళ్లు పరిశీలన

## వివేకా కంప్యూటరు ఆపరేటరు ఇనయతుల్లాను విచారించిన సిబిఐ



ఎంపీ అవినాష్‌రెడ్డి ఇంటి వద్ద సీబీఐ అధికారులు

**పులివెందుల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ దూకుడు పెంచింది. ఆదివారం సీబీఐ అధికారులు సీన్ రీకన్‌స్ట్రక్షన్‌లో భాగంగా పులివెందులలోని వైఎస్ వివేకానందరెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిల ఇళ్లను మరోమారు పరిశీలించారు. వీరి ఇళ్ల మధ్య దూరాన్ని కూడా కొలిచారు. అలాగే వివేకా హత్యకు ముందు, తరువాత హంతకులు వెళ్లిన ప్రదేశాలను పరిశీలించారు. వివేకా కంప్యూటరు ఆపరేటరు ఇనయతుల్లాను కారులో ఎక్కించుకుని విచారిస్తూ అవినాష్‌రెడ్డి ఇంటికి తీసుకువెళ్లారు. వివేకా హత్య జరిగిన రోజున వివేకా భౌతికకాయాన్ని ఇనయతుల్లా ఫోటోలు, వీడియోలు తీసి వివేకా కుటుంబ సభ్యులకు పంపించారు. ఉదయం సమయంలో, సాక్ష్యాలను తుడిచే సమయంలో అక్కడ ఎవరెవరు ఉన్నారు, వాళ్లు ఏమి సూచనలు చేశారు.. అనే విషయం మీద కూడా విచారించి అతను చెప్పిన విషయాలను నమోదు చేసుకున్నారు. అలాగే ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి రమణారెడ్డిని రింగ్ రోడ్డులో ఉన్న శ్రీకృష్ణ దేవాలయం దగ్గర విచారించారు.



# ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** వార్త జాతీయ దినపత్రిక ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ గౌరవ్ సంఘీ పుట్టినరోజు పురస్కరించుకుని ఆదివారం మధ్యాహ్నం అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం మేయర్ వసీం హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయిట్రస్ట్ సిబ్బంది, వార్త సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన ఈకార్యక్రమంలో వార్త మేనేజర్ మధుసూదన్, బ్యూరో ఇన్‌చార్జ్ భోగేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ శ్రీధర్, వార్త రిపోర్టర్లు రమణ, మల్లేష్, వెంకటరెడ్డి, సాయిట్రస్ట్ అధ్యక్షులు విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వార్త ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ గౌరవ్ సంఘీ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేయడం అభినందనీయమని, వైద్య సేవల కోసం వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చే రోగులకు వారి సహాయకులకు అన్నదానం చేయడం దాతలకు స్ఫూర్తిదాయకమన్నారు.

# జగనన్న పాలనలో సంక్షేమ విప్లవం

## అర్హతే ప్రామాణికంగా పథకాల లబ్ధి: ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి

**సంబేపల్లె, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** జగనన్న పాలనలో సంక్షేమం విప్లవం కొనసాగుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం సంబేపల్లె మండలం శెట్టిపల్లె గ్రామంలో ఉదయం 6 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కడియాలవాండ్లపల్లె, కె.కె.హరిజనవాడ, చిన్నబిడికి, మొరంవడ్డెపలెన్ల, బండకాడపల్లె, రాజువారిపల్లె హరిజనవాడ, పెద్ద బిడికి, పరకలబండ, బిడికి, బురుజుకాడ హరిజన వాడలలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, జడ్పీటీసీ గొర్ల కవిత, గొర్ల రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకట రమణ నాయక్, లయన్ ఎర్రపురెడ్డి బ్రహ్మానందరెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, వాయల్పాటి ఆనందకుమార్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, శివారెడ్డిలతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటా ఎకాంత్‌రెడ్డి పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరిస్తూ ప్రజా సమస్యలపై ఆరా తీస్తూ ప్రజలతో మమేకమయ్యారు. కడియాలవాండ్లపల్లెలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్రనాయుడులు ఎమ్మెల్యేని దుశ్శాలు వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మహేశ్వరి, ఎంపీడీవో నరసిం హులు, రాష్ట్ర కార్యదర్శి జేసీఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, కిశోర్‌రెడ్డి, మాధవయ్య, ఎంఎస్ వెంకటరమణ నాయుడు, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ బుల్లి వెంకటరమణ, మాజీ ఎంపీటీసీ శివయ్య, రమణారెడ్డి, లాయర్ శ్రీనివాసులురెడ్డి, శంకరయ్య నాయుడు, తిరుపాల్ నాయక్, డీలర్ వెంకటేశ్వర నాయుడు, జనార్ధన్ నాయుడు, ఉమా మహేశ్వరనాయుడు, మహేశ్వర, పెరుమాళ్, సోని నాయక్, వెంకటేశ్వరనాయుడు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహితపాలనే జగన్ ధ్యేయం

## రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు

**గోపాలపురం - ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిర్భయంగా ప్రజా సంక్షేమాన్ని ప్రజలు అందుకుంటున్నారని అర్హులైన ఏ ఒక్కరికి ధగా జరగలేదని అవినీతి రహిత పరిపాలన అందించడమే ముఖ్యమంత్రి జగన్ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గోపాలపురంలో రూ.1.51 కోట్లతో నిర్మించిన తహశీల్దారు సచివాలయం ఆర్ బి కె భవనాలను ఆయన ప్రారంభించారు. జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎం.పి. భరత్, కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, జక్కంపూడి రాజాతో కలిసి మంత్రి ధర్మాన భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ శాఖలో అనేక మార్పులు తేవడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అత్యంత సంస్కరణలు చేసిన ప్రభుత్వంగా జగన్ ప్రభుత్వం గుర్తింపు పొందిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే ముఖ్యమంత్రిగా ప్రజలు జగన్‌ను పరిపూర్ణంగా విశ్వసిస్తున్నా మన్నారు. కొన్ని పనులు ఆలస్యమైనప్పటికి కొన్ని పనులు పద్ధతి ప్రకారం చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ రైతుకు భరోసా కల్పించింది వ్యవసాయరంగాన్ని అభివృద్ధి కల్పించింది జగనే నన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



ఆదివారం సచివాలయం, ఆర్ బి కె భవనాలను ప్రారంభిస్తున్న మంత్రులు, తదితరులు

# పట్టాల చట్టాలను సవరించే ఆలోచనలో సర్కార్

## కంపెనీ భూములకూ దస్తావేజులు : రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన

**నరసాపురం - ప్రభాతవార్త :** రాష్ట్రంలో 25 సంవత్సరాలుగా పట్టాలు పొంది అనుభవిస్తున్న ఆస్తుల విషయమై పట్టాల చట్టాలను సవరించి వారు కూడా ఆ ఆస్థులను అమ్ముకునేందుకు వీలుగా చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని రాష్ట్ర రెవెన్యూ అండ్ రిజిస్ట్రేషన్ శాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. దర్బరేవులో 1754 ఎకరాల కంపెనీ భూములను 1602 మంది రైతులకు దస్తావేజులుగా పట్టాలనుమార్చి వాటిని ఆదివారం జరిగిన బహిరంగ సభలో రైతులకు అందజేసారు. నిరుపేదలకు పట్టాలివ్వడంలో భూమిని పంపిణీచేయడంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆ తరువాత ఆయన తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల హృదయాల్లో ఎంతో గొప్పస్థానాన్ని పొందారన్నారు. పేదలకు భూపంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. చిన్న గ్రామంలో 1754 ఎకరాల భూమిని 1602 మంది రైతులకు ఇవ్వడం సామాన్య విషయం కాదన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని సాధించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అభినందనీయులని ఈ కృషి ఆయనకే దక్కుతుందన్నారు. ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమన్నారు. నరసాపురం నియోజకవర్గంలో 20 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని రైతులు లీజుకు తీసుకుని సాగుచేస్తూ వారికి న్యాయంగా రావాల్సిన రాయితీలు అందక ఇబ్బందిపడుతున్నారని అది గుర్తించి చట్టాలను సవరించి అనధికార భూమిని జిరాయితీ భూమిగా మార్చి కేవలం ఒకే ఒక్క వంద రూపాయల ఖర్చుతో ప్రభుత్వమే రిజిస్ట్రేషన్‌చేసి వారికి డాక్యుమెంట్ అందించిన ఘనత ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. గొప్ప పారదర్శకతతో ఈ పనిచేయడం జరిగిందన్నారు. కార్యక్ర మంలో జిల్లా జాయింట్ కలెక్టర్, సబ్‌కలెక్టర్ ఎం. సూర్య తేజ, పి.డి. రాజు, చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ, ఎంపిపి మైలాబత్తుల సోని, ఎఎంసి చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, బొక్కా రాధాకృష్ణ, తహశీల్దారు ఎస్.ఎం.ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు. తొలుత మంత్రి రైతులకు దస్తావేజులు పంపిణీచేసారు.



రైతులకు దస్తావేజులు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

# ప్రేమించిన యువతిపై పైశాచికత్వం ప్రదర్శించిన ఘనుడు

## ఇంజినీరింగ్ విద్యార్థినిపై వేడినూనె పోసిన ప్రబుద్ధుడు

**ప్రభాతవార్త-ఏలూరు:** ప్రేమించి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి ఒక యువతిని గదిలో నిర్బంధించి లైంగిక వేధింపులకు గురిచేయడమే కాకుండా తన పైశాచికత్వంతో ఏకంగా ఆ యువతి శరీరంపై వేడినూనె పోసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన దుగ్గిరాల గ్రామంలో చోటు చేసుకుంది. సభ్య సమాజం తలదించుకునేలా జరిగిన ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారింది. రాష్ట్రంలో యువతులపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్న తరుణంలో అందుకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం దిశ వంటి పటిష్ట చట్టాలు తీసుకువచ్చి అమలు చేస్తున్నప్పటికీ దాడులు కొనసాగుతూనే వున్నాయి. దుగ్గిరాల గ్రామంలో చోటు చేసుకున్న ఈ సంఘటనలకు సంబంధించి బాధితురాలు తెలిపిన లు ఇలా వున్నాయి. ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలంలోని దుగ్గిరాల గ్రామానికి చెందిన కంచర్ల ప్రియాంక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కాకినాడ నగరంలో గల జెఎన్‌టియు కళాశాలలో బిటెక్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తుంది. అయితే ఈమెను గత కొంతకాలంగా దుగ్గిరాల గ్రామంలోని జోసెఫ్ నగర్‌కు చెందిన సదర్ల అనుదీప్ అనే యువకుడు ప్రేమిస్తున్నానని వెంట పడ్డాడు. అయితే ఆ కుర్రవాడి మాటలు నమ్మిన ఆ యువతి అతనితో చనువుగా వుండసాగింది. ఇదే అదునుగా చూసుకున్న అనుదీప్ ఈ నెల 10వ తేదీన కాకినాడ వెళ్ళి ప్రియాంకను ఈస్టర్ సెలవులకు ఏలూరు తీసుకువచ్చి ఒక ఇంట్లో వుంచాడు. ప్రియాంకను మాయమాటలతో లోబర్చుకుని లైంగికంగా వేధింపులకు గురిచేయడం ప్రారంభించాడు. అయితే ప్రియాంక తనను పెళ్ళి చేసుకోవాలని అడగటంతో కోపోద్రిక్తుడైన అనుదీప్ విచక్షణ కోల్పోయాడు. ఈ నెల 22వ తేదీ రాత్రి పూటుగా మద్యం సేవించి వచ్చిన అనుదీప్ ప్రియాంక కాళ్ళు, చేతులు కట్టివేసి నూనె వేడి చేసి ఆమె కాళ్ళు, చేతులపై పోశాడు. శరీరంపై బొబ్బలు వచ్చిన ప్రయాంక కన్నీటి పర్యంతమవుతుండగానే ఆమెను మరోసారి లైంగిక వేధింపులకు గురిచేశాడు. దీంతో ప్రియాంక కేకలు వేస్తుండగా అనుదీప్ ఆమె తలను గోడకేసి బలంగా కొట్టే ప్రయత్నం చేయడంతో వెంటనే ప్రియాంక అతనిని తోసివేసి తప్పించుకుని బయటకు వచ్చేసింది. అనంతరం జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే హుటాహుటిన తల్లిదండ్రులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రియాంకను చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రియాంకను పరీక్షించిన వైద్యులు ఆమె ఆరోగ్యం నిలకడగానే వుందని చెప్పారు.



చికిత్స పొందుతున్న కంచర్ల ప్రియాంక

కేసును త్రీ టౌన్ సిఐ వరప్రసాద్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఏలూరు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని ప్రియాంకను, ఆమె తల్లిదండ్రులను పరామర్శించారు. జరిగిన విషయం అడిగి తెలుసుకుని ఆసుపత్రి వైద్యులతో ప్రియాంక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రియాంకకు మెరుగైన వైద్యం అందించాలని సూచించడంతో పాటు ఆసుపత్రిలో సౌకర్యాలపై వైద్యాధికారులను ప్రశ్నించారు.

# గోవిందుని దర్శనాల పేరుతో పుట్టుకొస్తున్న నకిలీ వెబ్‌సైట్లు!

## 'తిరుపతిబాలాజి.ఏపి.జిఒవి. ఇన్'అధికారిక వెబ్‌సైట్

**తిరుమల, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ గాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యమంగళరూపాన్ని కన్నులారా దర్శించుకునేందుకు దేశవిదేశాల నుంచి వస్తున్న లక్షలాదిమంది భక్తులకు సత్వర, సాఫీ దర్శనం చేయించేందుకు మార్గాలు సులభతరం చేస్తున్నా,మరోవైపు భక్తుల అమాయకత్వాన్ని సొమ్ముచేసుకునేందుకు సైబర్‌దళారులు నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి మోసం చేస్తున్నారు. నకిలీ వెబ్‌సైట్లు లెక్కకు మించి పుట్టుకొస్తున్నా వాటి భరతం పట్టేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు అదే రీతిలో చర్యలకు ఉపక్రమిస్తున్నారు. ఇది వరకు ఎన్నడూలేని రీతిలో ఇప్పటివరకు దాదాపు 40కిపైగా నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి ఏడుకొండలవాడి దర్శనం, వసతి,లడ్డూప్రసాదాలు తదితర సౌకర్యాలు కల్పిస్తామని నమ్మించి సొమ్ముచేసుకున్న వెబ్‌సైట్ రూపకర్తలపై చట్టపరమైన చర్యలకు కదిలారు. ఇలా నకిలీ వెబ్‌సైట్లతో భక్తులను మోసగించిన సైబర్‌నేరగాళ్ళపై అండర్ సెక్షన్ 420,468, 471 ఐపిసి ప్రకారం ఇటీవల తిరుమల ఒకటి, రెండవ టౌన్ పోలీసులు కేసులు నమోదు చేశారు. తదుపరి కఠిన చర్యలకు ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైబర్ సెల్‌కు అప్పగించారు. ఈ మేరకు నకిలీ వెబ్‌సైట్‌గాళ్ళపై సైబర్‌సెల్ విభాగం అధికారులు విచారణ ప్రారంభించారు. ఇప్పటికే తిరుమల పోలీసులు 40 వరకు నకిలీ వెబ్‌సైట్‌గాళ్ళపై కేసులు నమోదు చేశారంటే భక్తులను మోసగిస్తున్న వారి పరిస్థితి ఏంటో అర్థమవుతుంది. తాజాగా నకిలీ సైబర్‌నేరగాళ్ళు తిరుపతిబాలాజీ-ఏపి-జిఒవి- ఓఆర్‌జి పేరుతో వెబ్‌సైట్ సృష్టించి ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు, ఆర్జితసేవల టిక్కెట్లు, గదులు, లడ్డూప్రసాదాలు వంటివి బుక్‌చేస్తామని ప్రచారం ప్రారంభించారు. దీన్ని నమ్మిన కొందరు భక్తులు ఈ వెబ్‌సైట్‌లోకి వెళ్ళి టిక్కెట్లు బుక్‌చేసున్నారు. చివరకు మోసపోయామని భక్తులు టిటిడి కాల్‌సెంటర్‌కు, టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయడంతో వెలుగుచూసింది. ఇలా దాదాపు 40వరకు నకిలీ వెబ్‌సైట్లు పుట్టుకురావడంతో వాటిపై కఠిన చర్యలు తీసుకున్నా పూర్తిస్థాయిలో నియంత్రించలేకపోతుండటం కొసమెరుపు. ఇప్పుడు ఇలా ఏకంగా టిటిడి అధికారిక వెబ్‌సైట్‌నే మార్పుచేసి సైబర్‌నేరగాళ్ళు భక్తులను మోసంచేయడంతో టిటిడి అధికారులు, ఐటి విభాగం కొరఢాఝుళిపిస్తోంది.

**-గతంలోనూ నకిలీ వెబ్‌సైట్లనేరగాళ్ళదే హావా!:**

అఃలాండకోటి బ్రహ్మాండనాయకుడు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి ఆరేడుసంవత్సరాల క్రిందట ఆర్జితసేవల టిక్కెట్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునే సమయంలోనూ నకిలీ వెబ్‌సైట్‌లపై భక్తులు ఆధారపడేవారు.

ఇలా గతంలో ఆధార్‌కార్డులు మార్ఫింగ్ చేసి సేవా టిక్కెట్లను బుక్‌చేశారు. భక్తులను మోసగించారని ఆ టిక్కెట్లతో దర్శనాలకు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌కు చేరుకుంటేగానీ భక్తులకు తెలియని పరిస్థితి. గతంలో తమిళనాడు చెన్నై, వేలూరు, బెంగుళూరు, కేరళ, ఒరిస్సా, పశ్చిమబెంగాల్, విజయవాడ కేంద్రాలుగా ఈ నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి దర్శనాల టిక్కెట్లు మార్పిం గ్‌చేశారనేది టిటిడి కూడా నిగ్గుతేల్చింది. ఇలా సుమారు 30మందివరకు వెబ్‌సైట్‌నేరగాళ్ళపై కేసులు నమోదు చేసి పట్టుకోవడం జరిగింది. ఈ సైబర్‌నేరాలను నియంత్రించడానికి ప్రస్తుతం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఐటి విభాగాన్ని మరింత బలోపేతం చేశారు. జియోక్లౌడ్ మేనేజ్‌మెంట్ సహకారంతో నూతనంగా వేగవంతమైన వెబ్‌సైట్‌ను ఆధునీకరించారు.గత కొంతకాలంనుంచి "తిరుపతిబాలాజి.ఏపి.జిఒవి.ఇన్"అధికారిక వెబ్‌సైట్‌లోనే భక్తులు అన్ని రకాల సేవా టిక్కెట్లు, దర్శన టిక్కెట్లు, గదులు తదితరాలు సులభంగా బుక్‌చేసుకుంటున్నారు. ప్రస్తుతం నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి భక్తులను నమ్మించి మోసగిస్తున్న సైబర్ దళారుల కోసం టిటిడి విజిలెన్స్,ఐటి విభాగం, పోలీసువిభాగం వేటమొదలుపెట్టింది. టిటిడి ప్రతిరోజూ, ప్రతినెల డయల్ యువర్ ఇఒ కార్యక్రమంలోనూ అధికారిక వెబ్‌సైట్‌లోనే భక్తులు దర్శన టిక్కెట్లు, ఆర్జితసేవా టిక్కెట్లు, గదులు బుక్‌చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తుంది.అలాగే టిటిడి అధికారిక మొబైల్‌యాప్‌ను "టిటిడి దేవస్థానమ్స్"పేరున ఉన్నదానిని కూడా వినియోగించుకోవాలని కోరుతున్నారు. సైబర్‌నేరగాళ్ళు చిన్నచిన్న మార్పులతో నకిలీ వెబ్‌సైట్లుసృష్టించినా నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు.




# చిరుధాన్యాల సాగుకు మరింత ప్రోత్సాహం

## 1.66 లక్ష హెక్టార్లలో సాగుకు చర్యలు: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో చిరుధాన్యాల సాగుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరింత ప్రోత్సాహం అందిస్తోందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం ఆయన పలు అంశాలు వెల్లడించారు. ఈ ఏడాది 1.66 లక్షల హెక్టార్లలో చిరుధాన్యాల పంటలను విస్తిరించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. చిరుధాన్యాల సాగును ప్రోత్సాహించడం ద్వారా ప్రభుత్వం 4.11 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేస్తుందని అన్నారు. ఈ పంటలను పౌరసరఫరాల సంస్థ ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించిందని అందుకు ప్రభుత్వం కనీస మద్దతు ధర నిర్ధారించిందని అన్నారు.



**నిషేదిత జాబితా నుంచి 33వేల ఎకరాల భూములను విముక్తి:** నిషేదిత జాబితా నుంచి 33వేల ఎకరాల భూములను విముక్తి లభించిందని గత ప్రభుత్వం నిషేదిత జాబితాలో చేర్చిన 33 వేల ఎకరాల షరతులు గల పట్టా భూములను నిషేదిత జాబితా నుంచి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ తొలగించిందని విజయసాయిరెడ్డి తెలిపారు. బ్రిటీష్ కాలంలో రిజిస్ట్రేషన్లు జరిగిన భూములను 2016లో గత ప్రభుత్వం 22ఏ కేటగిరికి మార్పు చేసిందని ఫలితంగా కొనుగోలు అమ్మకాలు నిలిచిపోయాయని అన్నారు. అసైన్డ్ భూముల చట్టం ప్రకారం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆ భూములను నిషేదిత జాబితా నుంచి తొలగించి విముక్తి కల్పించిందని అన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి కు రుణపడిఉంటామని పలువురు రైతులు కృతజ్ఞతలు తెలుపుతూ భావోద్వేగానికి గుర య్యారని అన్నారు.

**ఏపీలో ఏర్పాటు కానున్న నాలుగు ఫుడ్ స్ట్రీట్‌లు**

శుభ్రమైన సురక్షితమైన ఆహార పద్ధతులు ప్రోత్సహించేందుకు దేశ వ్యాప్తంగా 100ఫుడ్ స్ట్రీట్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు తాను పూర్తి మద్దతు తెలుపుతున్నానని విజయసాయరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో 4ఫుడ్ స్ట్రీట్ లు ఏర్పాటు కానున్నట్లు ఆయన తెలిపారు. సురక్షితమైన ఆహార పద్ధతులు పాటించడం ద్వారా పర్యాటకం ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. ఒక్కో ఫుడ్ స్ట్రీట్ ఏర్పాటుకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు కోటి రూపాయలు ఆర్థిక సహకారం అందించనుందని అన్నారు. స్ట్రీట్ ఫుడ్స్ ద్వారా ప్రజలకు అందుబాటు ధరల్లో నిత్యం సురక్షింతమైన ఆహారం అందించనున్నట్లు తెలిపారు. అలాగే అనేక మందికి ఉపాధి కూడా లభిస్తుందని అన్నారు. ఈట్ రైట్ కా క్యాంపెయిన్ ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

# వరిగింజకు వర్షం శాపం

## పనలమీదవున్న ధాన్యం

## ఈదురు గాలులు, భారీవర్షం

**నరసాపురం - ప్రభాతవార్త:** కాలువలు కట్టే సమయంలో వర్షాకాలంలో వచ్చినట్లుగా ఈదురుగాలులతో కూడిన భారీవర్షం డెల్టాలో పలు ప్రాంతాల్లో ముంచెత్తింది. చేలల్లోనూ రోడ్లమీద, వంతెనల మీదవున్న ధాన్యపు రాశులు చేలోవున్న వరి పనలు వర్షం కారణంగా తడిచిపోయాయి. వర్షంతోపాటు ఈదురుగాలులు కూడా వీచడంతో రాశులమీద కప్పిన బరకాలు సైతం ఎగిరిపోయాయి. దగ్గరగావున్న రైతులు కాపాడుకోగలిగారు తప్ప చేలోవున్న ధాన్యాన్ని రైతులు కాపాడుకోలేకపోయారు. పనలకింద నీరు చేరింది. దీనికితోడు వర్ష సూచన మరోరెండుమూడు రోజులుంటుందని వాతావరణశాఖ హెచ్చరించడంతో రైతుల గుండెల్లో మేఘాలు పరిగెడుతున్నాయి. ఈ ఏడాది వరిని వర్షం శాపంలా చుట్టిముట్టింది.

మార్చి నెలలోనే కొంతమేర వర్షం నష్టాన్ని సృష్టించింది. కోతల సమయంలో నేల ఆరి కాస్త అనుకూలమైన పరిస్థితి ఏర్పడుతుంది అనుకుంటుండగా దాక్కున్న మేఘాలు సైతం మీదపడ్డాయి. రెండు గంటలసేపు కురిసిన భారీవర్షంతో ఆరినచేలు కాస్త తడిచి ముద్దయ్యాయి. దీంతో వరికోత యంత్రాలు చేలో దిగే పరిస్థితిలేదు.





వర్షంతో వరికి నష్టంతోపాటు కూలీల ధరలు కూడా విపరీతంగా పెంచుతారని అన్ని విధాలా ఇది వరిరైతుకు తీరని నష్టమని రైతులు ఆవేదన వ్యక్తంచేసారు. డెల్టాలో కొన్నిచోట్ల పాక్షికంగా కొన్నిచోట్ల భారీగానూ వర్షపాతం నమోదైంది. ఇప్పటితో వదిలితే ఎంతోకొంత గట్టెక్కుతామని వర్షం కొనసాగితే నష్టాల కష్టం తప్పదని వాపోతున్నారు.

# గురుకులంలో అదృశ్యమై, బావిలో శవమై తేలిన విద్యార్థి

## శవంతో పాఠశాల ఎదురుగా ధర్నా

**జూపాడుబంగ్లా, ఏప్రిల్ ,23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదివే విద్యార్థి శనివారం అదృశ్యమైన విద్యార్థి ఆదివారం సాయాంత్రం బావిలో శవమై తేలాడు. విద్యార్థి బావిలో శవమై తేలడంతో స్థానికంగా కలకలం రేపుతోంది. కర్నూలు జిల్లా దిన్నెదేవర పాడు గ్రామానికి చెందిన నాగేష్ స్థానిక గురుకుల పాఠశాలలో తొమ్మిదోవ తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం 12 గంటల నుండి నాగేష్ కనపడక పోవడంతో భయాందోళనతో ఉపాధ్యాయులు రాత్రి 9.30 గంటల సమయంలో విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. రాత్రి 11 గంటల సమయంలో సెక్యూరిటీసిబ్బంది అదృశ్య మైన విద్యార్థి కోసం గాలించినా ఫలితం లేకపోవడంతో ఆదివారం విద్యార్థి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురుకుల పాఠశాలకు చెందిన కొంత మంది విద్యార్థులు పాఠశాల సమీపంలోని రామచంద్రారెడ్డికి చెందిన బావిలోకి ఈతకు



అదృశ్యమైన విద్యార్థి నాగేష్(ఫైల్)

వెళ్లారని విద్యార్థులు తెలిపారు. సెక్యూరిటీ గార్డు రాజు డార్మెటరీ పైన వున్న టెర్రస్ పైకి విద్యార్థులను ఎక్కించి ఈతకెళ్లిన వారి విడియోలను సెల్‌ఫోన్‌లో తీయించినట్లు వారు తెలిపారు. ఇది గమనించిన ఈతకెళ్లిన విద్యార్థులు బావి దగ్గర నుండి పాఠశాలకు చేరుకున్నారు. అయితే పాఠశాల నుండి వెళ్లిన పోయిన నాగేష్ రెండవ రోజు ఆదివారం తిరిగి రాకపోవడంతో కుటంబ సభ్యులు భయాందోళనకు గురైయారు. ఉపాధ్యాయులు, విద్యార్థి కుటుంబ సభ్యులు, పోలీసులు సమీపంలో వున్న బావి వద్దకు వెళ్లి అద ృశ్యమైన విద్యార్థి కోసం గాలించినా ఫలితం లేదు. దీంతో నాగేష్ బావిలో పడి గల్లతైయి వుంటాడని తల్లిదండ్రులు నిర్ధారించుకుని బావి దగ్గరనే గాలించారు. ఎట్టకేలకు సాయంత్రం 6 గంటలకు శవం బావిలో నుండి తేలడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయ్యారు. విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకున్న గురుకుల సెక్రటరీ పవనకుమార్, ఆర్డీఓ దాసు, డిసిఓ శ్రీదేవి,సిఐ సుధాకర్‌రెడ్డిలు సంఘటనా స్థలం వద్దకు చేరుకుని విద్యార్థి మ ృతికి గల కారణాలపై ఆరా తీశారు. మృతుని కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, నాగేష్ మ ృతికి కారణమైన అధికారులను సస్పెండ్ చేయాలనే డియాండ్‌లతో పాఠశాలకు ఎదురుగా శవంతో ప్రజాసంఘాల నాయకులు, ధరా ్న నిర్వహించారు మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని లేకపోతే ఆందోళన ఉధ ృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# పుణ్యక్షేత్రాల నిలయంలో పోలీసుల పనితీరు దేశానికి ఆదర్శం కావాలి

## అనంతపురంరేంజ్ డిఐజి అమ్మిరెడ్డి



**తిరుపతి,ఏప్రిల్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ వ్యాప్తంగా తిరుపతి పుణ్యక్షేత్రంపై అందరి దృష్టి ఉంటుందని,రోజుకు లక్షమంది వరకు యాత్రికులు, సందర్శకులు వస్తుండటంతో తిరుపతి జిల్లాలో పోలీసుల పనితీరు దేశానికి ఆదర్శంగా ఉండాలని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి సూచించారు. చట్టబద్ధంగా మనస్ఫూర్తిగా విధులను నిర్వర్తించినపుడే ఉద్యోగ, ఆత్మసంతృప్తి ఉంటుందన్నారు. ఎందరో ప్రముఖులు వస్తుంటారని, వారితో బాటు యాత్రికులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసుశాఖ పై ఉందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తూ బాధ్యతగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తిరుపతి జిల్లా ప్రత్యేకమైనదని, ఎన్నో పుణ్యక్షేత్రాల నిలయమన్నారు. గతంలో తిరుపతిలో అదనపు ఎస్పీగా పనిచేసిన అనుభవం ఉండటంతో ఈ ప్రాంతంపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. అనంతపురం రేంజ్ డిఐజిగా ఆర్ఎన్ అమ్మిరెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా తిరుపతికి విచ్చేశారు. మొట్టమొదటగా తిరుపతి జిల్లాలో ఎస్పి పరమేశ్వరరెడ్డి, అదనపు ఎస్పీలు కులశేఖర్, విమలకుమారి, మునిరామయ్య, డిఎస్పీలు, సిఐలతో సమీక్షాసమావేశం, పరిచయ కార్యక్రమం నిర్వహించారు. తిరుపతిలోని పద్మావతి విశ్వవిద్యాలయంలోని సావేరి ఆడిటోరియంలో పోలీసు అధికారులనుద్దేశించి డిఐజి మాట్లాడారు. తిరుపతి జిల్లాలో అసాంఘిఖ శక్తులపై ఉక్కుపాదం మోపాలని, ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ తప్పనిసరి అని, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి సంపూర్ణ న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించే విధంగా పోలీసులు పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు. నేరం జరిగిన తరువాత స్పందించడం కంటే నేరం జరగకుండా అనుసరించాల్సిన వ్యూహాలపై ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. బీట్ వ్యవస్థ క్రియాశీలకమని, నేరనివారణకు అందరూ కలసి పనిచేయాలన్నారు. తిరుపతి జిల్లాలో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, గంజాయి అనేది కనబడకూడదన్నారు. విలేజ్,వార్డు పోలీసు వ్యవస్థను బలోపేతం చేసి ,వారి పరిధిలోఉ్న ఎంఎస్‌కెలతో ప్రతి శనివారం ఉమ్మడి సమావేశం కార్యక్రమాన్ని గంటపాటు నిర్వహించాల న్నారు. దీనివల్ల ముందస్తు సమాచారం సేకరణ చేసి అసాంఘిక కార్యకలాపాలు,అసాంఘిక శక్తుల ఆటకట్టించాలన్నారు. రోడ్డుప్రమాదాలను పూర్తిగా నివారించాలన్నారు. శేషాచలంలో ఎర్రచందనం పరిరక్షణ, అక్రమరవాణా అరికట్టేందుకు పెద్దపీట వేయాలని ఆదేశించారు. వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్ల నిర్వాహకులతో తరచూ సమావేశం నిర్వహించి హాస్టళ్లలో ప్రవేశగేట్లు, బయటకు వచ్చేగేట్లు, డైనింగ్ హాళ్ళ వద్ద ఖచ్చితంగా సిసికెమెరాలు ఉండేలా చూడాలన్నారు. ప్రతిరోజూ కనీసం గంట సయం పోలీసు అధికారులు విజిబుల్ పోలీసింగ్‌లో రోడ్లపై కనిపించాలని డిఐజి అమ్మిరెడ్డి నిర్ధేశించారు.

# బిసిలకు ప్రత్యేక చట్టం తెస్తాం: లోకేష్

**ఆదోని రూరల్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** ఏపి ముఖ్యమంత్రి ఫిట్టింగ్ కట్టింగ్ మాస్టర్ అని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఆదివారం కడితోట గ్రామం నుండి నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించారు. నారా లోకేష్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు,మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మలు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం నుండి ప్రజలకు సబ్సీడీ పనిముట్లు ఇవ్వకుండ ఈ ఫిట్టింగ్ కట్టింగ్ మాస్టర్ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఉదయం సంక్షేమ పథకాల ద్వారా ప్రజల అకౌంట్‌లో రూ.10లు వేస్తే సాయంత్రం ఈ కట్టింగ్ మాస్టర్ రూ.100లు కట్ చేస్తున్నారని,సంక్షేమ పథకాలకైతే స్టిక్కర్లు వేస్తూ ఈ కటింగ్ పథకాలకైతే స్టిక్కర్లు వేయకుండ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిసిలకు ప్రత్యేక చట్టాన్ని తెస్తామని అలాగే వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేరుస్తామని అన్నారు. తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు రాముడులా ప్రవర్తించాడు కాబట్టే ఇప్పటివరకు ఈ సిఎం..ఈ వైసిపి నాయకులు..ఉన్నారని అదే నేనైతే కథ



వేరేలా ఉండేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు,మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు భాస్కర్‌రెడ్డి,దేవేంద్రప్ప, నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులతో రాజకీయ ప్రేరేపిత ఉద్యమాలు

## ఉద్యోగులను తప్పుదారి పట్టిస్తున్న బొప్పరాజు అండ్ కో..



సమావేశంలో మాట్లాడుతున్న ఏపి రెవెన్యూ జెఎసి చైర్మన్ విఎస్ దివాకర్

**విజయవాడ, ఏప్రియల్ 23, ప్రభాతవార్త:** రాజకీయ ప్రేరేపిత ఉద్యమాలు చేయిస్తూ ఉద్యోగులను బొప్పరాజు అండ్ కో తప్పుదారి పట్టిస్తున్నారని ఏపి రెవెన్యూ జెఎసి చైర్మన్ విఎస్ దివాకర్ అన్నారు. ఆదివారం స్థానిక పూజిత కాన్ఫరెన్స్ హాల్లో అధ్యక్షులు, కార్యదర్శులు మరియు ఇతర కార్యవర్గముతో జరిగిన సమీక్షా సమావేశములో ఆయన మాట్లాడుతూ ఏపిజెఎసి అమరావతి పేరుతో బొప్పరాజు ప్రభుత్వంపై చేస్తున్న ఉద్యమాలు అన్ని పూర్తిగా రాజకీయ ప్రేరిపిత ఉద్యమాలని, ఈ ఉద్యమాల్లో ఏపి రెవెన్యూ జెఏసి పాల్గొనడం లేదన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 18, 25, 29 తేదీల్లో అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల యందు ధర్నాలు, నిరసనలు చేపడతామని బొప్పరాజు వెంకటేశ్వరరావు ఇచ్చిన పిలుపు పూర్తిగా రాజకీయ అజెండా అని, బొప్పరాజుకి బహిరంగ చర్చకు సిద్దమని తెలియచేస్తున్నామన్నారు. బొప్పరాజు చేస్తున్న ఉద్యమాల పట్ల ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం ఇప్పటికే ఉద్యోగులకు అనేక ప్రయోజనాలు చేకూర్చిందని, మరెన్నో ప్రయోజనాలు త్వరలోనే నెరవేరుస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జి.ధైర్యం, ఏపి రెవెన్యూ కంప్యూటర్ ఆపరేటర్స్ రాష్ట్ర అధ్యక్షులు జె.సూరిబాబు, ఏపి డైరెక్ట్ విఆర్ఎ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జోసెఫ్, ఏపి సర్వేయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.సాయిబాబు, ఏపి విఆర్ఎ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సత్యరాజు రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్ల ముఠా అరెస్ట్

## పరారీలో ఇద్దరు ముద్దాయిలు

## సుమారు 71 లక్షల రూపాయిల విలువగల 21 ఎర్రచందనం దుంగలు

## కారు, 6 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

## అక్రమ రవాణా కట్టడికి ప్రత్యేక నిఘా వ్యవస్థ : ఎస్పీ పరమేశ్వర రెడ్డి

**తిరుపతి క్రైం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వెస్ట్ సబ్ డివిజన్ భాకరాపేట సర్కిల్ ఎర్రవారిపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్రాష్ట ముఠాకు చెందిన 13 మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి సుమారు 71 లక్షల విలువ గల ఎర్ర చందనం దుంగలను, ఒక కారును,ఆరు మోటార్ బైక్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ కేసు వివరాలను ఆదివారం ఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లాలో అక్రమ ఎర్రచందనం రవాణాను రూపుమాపి, కట్టడి చేయడానికి ఇది వరకే తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి చేత జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా అవసరమైన చోట నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రతి రోజు విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు చేశారు. జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 22న సాయంత్రం 4 గంటల సమయంలో రాబడిన సమాచారం మేరకు భాకరాపేట సిఐ తులసి రాం, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, ప్రకాష్, వారి సిబ్బంది ఎర్రావారిపాలెం మండలం, బోడెవాండ్లపల్లి గ్రామ సమీపంలో సాయి కాడ గుట్ట వద్ద గల ఆంజనేయస్వామి గుడి దగ్గర అంతరాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్స్ ముఠాకు చెందిన 13 మందిని అరెస్టు చేసి, సుమారు 71 లక్షల రూపాయిల విలువగల 21 ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ఆరు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో మరో ఇద్దరు ముద్దాయిలు ఉన్నారన్నారు. అక్రమ రవాణాలో పట్టుబడిన ముఠా సభ్యులు అయిన వీరు అనేక పర్యాయాలు శేషాచల అడవులలోకి వచ్చి ఎర్రచందనం దుంగలను నరికి వెళ్లియున్నారు. వీరిపై ఇది వరకే కేసులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీస్తున్నామన్నారు. వీరిలో ఒకరు అన్నమయ్య జిల్లా, ఇదనదరు తిరుపతి జిల్లా, మిగిలిన 10మంది తమిళనాడు రాష్ట్రం పరిసర ప్రాంతాలకు చెందిన ముఠా సభ్యులుగా గుర్తించడం జరిగిందన్నారు. వీరి వద్ద నుంచి పట్టుబడిన ఆరు ద్విచక్రవాహనాలు తమిళనాడు రాష్టానికి చెందినవి. ఆంధ్రప్రదేశ్‌లోకి రాగానే ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ కలిగిన వాహనం నెంబర్ ప్లేట్లను వేసుకుని ఎవరికి అనుమానం రాకుండా ద్విచక్రవాహనాల్లో ఇద్దరు ఇద్దరుగా మాత్రమే తిరిగేవారని, అయినా కూడా పోలీస్ అధికారులు సిబ్బంది ఎంతో చాకచక్యంగా వ్యవహరించి ఒక పథకం ప్రకారం పట్టుకోవడం జరిగిందన్నారు. పారిపోయిన ముద్దాయిలిద్దరూ అంతరాష్ట్ర స్మగ్లర్లే ఎర్రచందనం కూలీలను శేషాచలం అడవులకు తీసుకుని వచ్చి ఎర్రచందనం చెట్లను నరికి, బెంగళూరులోని బడా స్మగ్లర్లకు దుంగలను సరఫరా చేసే వారని విచారణలో తెలిసిందన్నారు. పరారీలో ఉన్న ముద్దాయిని



ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసి చూపుతున్న పోలీసులు

పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేసి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టామన్నారు. చాకచక్యంగా నిందితులను పట్టుకున్న పోలీసులను అభినందించి రివార్డులను ప్రకటించారు. అయిననూ అధికారులకు, సిబ్బందికి డిఐజి ద్వారా ప్రశంశలు, రివార్డులు ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పిలు ఎల్అండ్ఓ కులశేఖర్, క్రైమ్ విమల కుమారి, డిఎస్‌పిలు సురేంద్రరెడ్డి, ఎస్బి, నరసప్ప వెస్ట్, కొండయ్య కమాండ్ కంట్రోల్, బాకరాపేట సిఐ తులసి రామ్, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, ప్రకాష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి యాగంతో ఘనంగా అక్షయ తృతీయ వేడుకలు

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 23, ప్రభాతువార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో ఆదివారం శోభకృతు నామ సంవత్సరం అక్షయ తృతీయ సందర్భంగా చిన్న రాజగోపురం వద్ద శ్రీ వినాయకస్వామి ఆలయం ఎదుట ఆర్జిత సేవగా శ్రీ మహాలక్ష్మి యాగం ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు, ఋత్విక్కులు, ఉదయం 9 గంటల నుండి నిర్వహించారు. ఈ యాగములో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్‌బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, బచ్చు మాధవీ కృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, అల్లూరి కృష్ణవేణి'లు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ ఆర్జిత సేవలో పాల్గొన్న ఉభయదాతలకు ప్రసాదముగా శేషవస్త్రము-1,రవిక-1, పెద్దలడ్డు-1,చక్రపొంగలి-250 గ్రా, పులిహోరం-250 గ్రా అందజేశారు. **25న శంకర జయంతి మహోత్సవాలు :** శంకర జయంతి (మంగళవారం)న సాయంత్రం 5 గంటలకు లోక కల్యాణార్థం, హిందూ ధర్మ ప్రచార నిమిత్తం నగరోత్స వం నిర్వహించుటకు నిర్ణయమైనది. ఈ నగరోత్స వం మల్లికార్జున మహామండపము నుండి బయలుదేరి కనకదుర్గానగర్, రథం సెంటర్, బ్రాహ్మణవీధి, కోమలవిలాస్ సెంటర్, సామారంగం చౌక్, రథంసెంటర్ మీదుగా తిరిగి మహా మండపమునకు చేరుకుంటుందని, ఈ నగరోత్స వంలో విరివిగా పాల్గొనవలసినదిగా భక్తులు ఆహ్వానిస్తూ, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.



శ్రీ మహాలక్ష్మి యాగ పూర్ణాహుతి నిర్వహిస్తున్న ఋత్విక్కులు

**నిత్యన్నదాన పథక విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిత్యము నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు గుంటూరు, గుంటూరువారి తోటకు చెందిన నోముల నాగ సురేష్, నాగ వెంకట శివలక్ష్మి కుటుంబ సభ్యులతో కలసి రూ.1,00,116/-లు విరాళమును ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబర్ బుద్దా రాంబాబుకు అందచేశారు. వారికి అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, శేష వస్త్రం అందచేశారు.

# ఒంగోలులో ఓ మోస్తరు వర్షం

**ఒంగోలు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా ఒంగోలులో సాయంత్రం 4గంటల నుంచి ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షం కురిచింది. రాగల 24 గంటల్లో పలు చోట్ల వర్షాలతో పాటు ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ పరిశోధకులు పేర్కొన్నారు. ఈనెల 25వరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. మండు వేసవి కాలంలోఈ వాతావరణ మార్పుల కారణంగా కొంత మేర వాతావరణం చల్లబడినప్పటికి ఈ వర్షాల కారణంగా కొంతమేర వాతావరణం చల్లబడినప్పటికి ఈ వర్షాల కారణంగా భవిష్యత్తులో ఎండలు మండిపోయే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

# రాప్తాడు నియోజకవర్గంలో రెండు పంచాయతీలు రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక

**అనంతపురం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త బ్యూరో:** గ్రామ పంచాయతీలు సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్‌లో భాగంగా ప్రభుత్వం నిర్దేశించకున్న 9 అంశాల అమలులో భాగంగా రెండు అంశాల్లో రాప్తాడు నియోజకవర్గంలోని పంచాయతీలు రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికయ్యాయి. అనంతపురం రూరల్ మండలం కట్టకిందపల్లి పంచాయతీ, ఉమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ అంశంలో చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం పంచాయతీ అవార్డుకు ఎంపికయ్యాయి. ఈనెల 24వ తేదీన పంచాయతీ దినోత్స వం సంధ్భంగా రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ నిర్వహించే కార్యక్రమంలో రెండు పంచాయలు అవారు ్డలు అందుకోనున్నాయి. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పంచాయతీల అభివృద్ధిలో ప్రత్యేక చొరవ తీసుకోవడం వలన రెండు పంచాయతీలు రాష్ట్రస్థాయిఅవార్డుకు ఎంపికయ్యాయి.ఇటు అనంతపురం జిల్లాలోనూఅటు శ్రీ సత్యసాయిజిల్లాలోనూ రాష్ట్రస్థాయికి ఎంపికైన రెండు పంచాయతీలు రాప్తాడు నియోజకవర్గంలోనే ఉన్నాయి.

# వేడెక్కిన తాడిపత్రి రాజకీయం



## పెద్దారెడ్డి, జెసి ప్రభాకర్ రెడ్డిల మధ్య మాటల యుద్ధం



**అనంతపురం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా తాడిపత్రి శాసన సభ నియోజకవర్గంపై అందరి చూపు ఉంది. వైసిపి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, టిడిపి నేత అయిన తాడిపత్రి మున్సి పల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డిల మధ్య టగ్ ఆఫ్ వార్‌నడుస్తోంది. వైసిపి హయాంలో అవినీతి అక్రమాలు భారీ ఎత్తున జరగుతున్నాయని, ఎమ్మెల్యే కనుసన్నల్లోనే పోలీస్ అధికారులు పని చేస్తున్నారని జెసి ప్రభాకర్ రెడ్డి పలు సందర్భాల్లో ఆరోపణలు గుప్పించారు. తాడిపత్రి ప్రాంతాన్ని జెసి సోదరుల దోచుకున్నారని, అధికారం అడ్డం పెట్టుకొని పోలీసుల అండదండలతో జెసి సోదరులు గతంలో ఏమి చేసింది తాడిపత్రి ప్రజలకు తెలుసునని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కూడా తనదైన శైలిలో ప్రత్యారోపణలు చేస్తున్నారు. తాజాగా సరికొత్త వివాదం తెరపైకి వచ్చింది. ఆ ఇద్దరి నేతల మధ్య నెలకొన్న మరో వివాదం ప్రస్తుతం చర్చనీయాంశంగామారింది. ఇటీవల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారాలోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఒక వైపు ప్రభుత్వ వైఫల్యాలను మరో వైపు స్థానిక ఎమ్మెల్యేల అవినీతి అక్రమాలను ఎత్తిచూపుతూ నారాలోకేష్ పాదయాత్ర నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తాడిపత్రి నియోజకవర్గం పరిధిలో పెద్ద పప్పూరు మండలంలో నారాలోకేష్ పాదయాత్ర నిర్వహించినప్పుడు పెన్నా నది ఒడ్డున నిలబడి సెల్ఫీ తీసుకున్నాడు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో ఇసుక భారీ ఎత్తున అక్రమంగా తరలిపోవడానికి ఇదే ఉదాహరణ అంటూ పెన్నా నదిలో భారీగా త్రవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని నారాలోకేష్, తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్ రెడ్డిలు సెల్ఫీ ఫోటీల ద్వారా అప్పట్లో మీడియాకు తెలియజేశారు. నారాలోకేష్ తాడిపత్రి ప్రాంతంలో పాదయాత్ర ముగించుకొని కర్నూలుజిల్లాలోకి వెళ్ళిన కొద్ది రోజులకే టిడిపి నేత జెసి ప్రభాకర్ రెడ్డి తాడి పత్రిలో తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంచలన ప్రకటన చేశారు. పెన్నా నది నుండి ఇసుక అక్రమంగాట్రాక్టర్లు, ట్రిప్పర్ల ద్వారా తరలిపోతోందని, ఇసుకను తరలించే వాహనాల వద్ద అనుమతులు ఉన్నాయా? లేదా? తెలుసుకొని అనుమతులు లేకపోతే ట్రిప్పర్లు, ట్రాక్టర్లు కాల్చివేస్తామని జెసి ప్రభాకర్ రెడ్డి ఒకస్థాయిలో రెచ్చిపోయారు.ఈ ప్రకటనతాడిపత్రి ప్రాంతంలోను, రాజకీయ వార్గల్లో చర్చనీ యాంశ మైంది.దీనికి ప్రతిగా వైసిపినేత ఎమ్మెల్యే పెద్దారెడ్డి కూడా తనదైన శైలిలో స్పందిస్తూ చేతనైతే ఇసుక ట్రిప్ప ర్లు,ట్రాక్టర్లను అడ్డుకోమని చూస్తామంటూ జెసి ప్రభాకర్ రెడ్డికి సవాల్ విసిరారు. ఇలా ఇద్దరు ముఖ్య నేతల మధ్య నేలకొన్న మాటలయుద్ధంతో తాడిపత్రిప్రాంతంలోఏమిజరుగుతుందోనని టెన్షన్‌వాతావరణం నెలకొంది.

**జెసి త్వరలో బస్సు యాత్ర?:** తాడిపత్రి శాసన సభ నియోజకవర్గంలో వచ్చే శాసన సభ ఎన్నికల్లో కూడా వైసిపి తరఫున సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, టిడిపి తరఫున జెసి అస్మిత్ రెడ్డిలు పోటీ పడే అవకాశం కనిపిస్తోంది.ఈ పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలిచి తన సంత్తా ఎంటో చూపించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పట్టుదలతో ఉన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఊరూరా పాదయాత్రలు నిర్వహించి ప్రజలకు దగ్గర కావాలని పెద్దారెడ్డి ఎత్తుగడతో ముందుకెళుతున్నారు.ఇదే సమయంలో టిడిపి నేత తాడిపత్రి మున్సి పల్ చైర్మన్ జె.సి.ప్రభాకర్ రెడ్డి కూడా తన కుమారుడు జెసి అస్మిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో తాడిపత్రి నుండి గెలిపించుకొని టిడిపి జెండా ఎగురవేయాలని పట్టుదలతో ఉన్నారు. ఇందులో భాగంగా వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను నేతల అక్రమాలను, పోలీసు అధికారుల ఏక పక్ష నిర్ణయాలను జెసి ప్రభాకర్ రెడ్డి తరచూ ప్రశ్నిస్తూ ప్రజల్లో ఉన్నారు. రాబోయే రోజుల్లో జెసి ప్రభాకర్ రెడ్డి, జెసి అస్మిత్ రెడ్డిలు కూడా తాడిపత్రి నియోజకవర్గంలో బస్సు యాత్ర నిర్వహించి ప్రజల్లోకి చొచ్చుకెళ్ళాలని సన్నాహాలు చేస్తున్నారు.

# పెట్టుబడులు నిజమని నిరూపిస్తే ఆస్తులు రాసిస్తా:మాజీ మంత్రి బాలినేని

**ఒంగోలు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మైత్రి మూవీస్ సంస్థ నందు తాము తమ వియ్యంకుడు భాస్కర్‌రెడ్డి పెట్టుబడులు పెట్టామని నిరూపిస్తే తన ఆస్తులు రాసిస్తానని, రాజకీయాల నుంచి తప్పుకుంటానని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఆదివారం మంత్రి బాలినేని నివాసంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మైత్రి మూవీస్‌లో ఆదాయ పన్నుఅధికారులు దాడులు చేస్తున్న నేపథ్యంలో తమపై కూడా బురదజల్లేందుకు వైజాగ్ చెందిన జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఆరోపణలు చేస్తున్న సందర్భంలో మంత్రి బాలినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై విమర్శలు చేస్తున్న కార్పొరేటర్ జనసేన ప్రతినిధి అయినందున పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా జోక్యం చేసుకుని విచారణ జరిపించాలని బాలినేని కోరారు. తెలుగు సిమిమా ఇండస్ట్రీలో తన పలుకుబడితో పెట్టుబడులు ఉన్నాయో లేవో నిరూపించాలని పవన్ కళ్యాణ్‌ను కోరారు. అలాగే తాను తన వియ్యంకుడు డీకే భూములను ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నామని ఆరోపణలు చేయడం రాజకీయ దురుద్దేశంతో కూడిన వ్యవహారం అన్నారు. తాను రాజకీయాల్లో సంపాదించిందంతా ప్రజల కోసం ఖర్చు చేస్తున్నానని ఎలాంటి అవినీతికి పాల్పడటం లేదని తెలిపారు. గత మాజీ ఎమ్మెల్యేలలాగా డీకే భూములు ఆక్రమించుకుని ఎస్సీ వర్గాలను దోచుకున్న చరిత్ర తనది కాదని అన్నారు. మైత్రి మూవీస్ పెట్టుబడులకు కారణంగానే గతంలో ఒంగోలులో జరిగిన వీరసింహారెడ్డి ప్రియు రిలీజ్ ఫంక్షన్‌లో తన సహాయ సహకారాలు అందజేశామన్న ఆరోపించడం నిరాధారమన్నారు. తన పరిధిలో ఎలాంటి అనుమతులకైనా



సహకారాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కారణంగా తమపై ఆరోపణలు చేయడం తగదని బాలినేని అన్నారు. గత రెండు రోజుల్లో తనపై వస్తున్న విమర్శలకు ఇలా స్పందిస్తున్నానని తెలిపారు. తన వియ్యంకుడు వైజాగ్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటే దానిని ఆసరాగా చేసుకుని నన్ను విమర్శలకు గురి చేయడం పరిపాటయిందని, ఇలాంటి విమర్శలకు తాను జంకేది లేదని బాలినేని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకుని తన మిత్రులైన సినిమా రంగానికి చెందిన దిల్‌రాజు, పెద్దబాబు వంటి నిర్మాతలతో తన పరిచయాలను వ్యాపారానికి సంబంధించినవో కావో విచారించాలని జనసేన కార్పొరేటర్ ఆరోపణలో నిజం లేదని తేలితే చర్యలు తీసుకోవాలని కోరారు. ఒంగోలు ప్రాంతంలో ఏ సినిమాకు సంబంధించిన వేడుకలకైనా తన సహకారం అందిస్తానని పవన్ కళ్యాణ్ నటించిన సినిమాలు కూడా తన సహకారం ఉంటుందని అందువల్ల ప్రజలకు కొంతమేర వినోదం లభిస్తుందని అందువల్ల అన్ని కార్యక్రమాలకు నా సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కారణాలు పెట్టుకుని నాపై ఆరోపణలు చేయాలనుకుంటే నీటి బుడగల్లా తేలిపోతాయని బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు.

# విలేజీక్లినిక్‌లో 38రకాల మందులు

## వైద్య ఆరోగ్యశాఖ కీలక నిర్ణయం


**విజయవాడ,ఏప్రిల్23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం ఇకపై క్షయ(టీబీ),థైరాయిడ్ సహా పలు సంక్లిష్ట వ్యాధులతో ఇబ్బందిపడే వారికి ఇంటి ముంగిటనే మందులను అందించనున్నది. విలేజీ క్లినిక్స్‌లో 67 మందులను తొలుత ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఇప్పుడు వాటినికి 105కు పెంచింది.సీఎం జగన్ తమ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ఇంటిముంగిటకే వైద్యం అందుబాటులోకి తీసుకుని వస్తానని వెల్లడించారు.ఇందులో భాగంగా 2500 మంది జనభాకు ఒక్కటి చొప్పున రాష్ట్రంలో 10,032 విలేజీ క్లినిక్‌లను ఏర్పాటు చేసారు.ఆయా సంక్లిష్ట వ్యాధుల నివారణకు అందించే 38 మందులను విలేజీ క్లినిక్‌లోనే అందుబాటులోకి తీసుకుని వచ్చారు.ఇప్పుడు ఉంటున్న 67 మందు లకు తోడుగా కొత్తగా 38 మందులు అందుబాటు లోకి తీసుకుని వస్తారు.మొత్తం 105 మందులు ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయి.

# పార్టీని నమ్ముకున్న వారికే టిక్కెట్‌లు ఇవ్వాలి

## చంద్రబాబును కోరనున్న తెలుగు తమ్ముళ్లు

**సచివాలయం. ఏప్రిల్ 23 ప్రభాతవార్త.** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని అనుభవించి, గత సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలై అధికారాన్ని కోల్పోయిన తరువాత పార్టీ క్యాడర్‌ను, కార్యకర్తలను, నియోజకవర్గ ప్రజలను పట్టించుకోకుండా ముఖం చాటేసిన నాయకులకు రానున్న ఎన్నికల్లో టికెట్‌లు ఇస్తే, పార్టీ క్యాడర్ మనోభావాలు దెబ్బతినే అవకాశం ఎక్కువగా ఉందని తెలుగు తమ్ముళ్ల పార్టీ అధినేత చంద్రబాబును కోరనున్నట్లు సమాచారం.పార్టీ అభివృద్ధి కోసం పని చేసిననాయకులకే రానున్న ఎన్నికల్లో టికెట్‌లు ఇవ్వాలనిఅధిష్టానాన్ని కార్యకర్తలు కోరుతున్నారు.

# సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాలు మీదకు తెచ్చుకోకండి: ఎస్పీ మల్లికా గార్గ్



**ఒంగోలు క్రైమ్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** వేసవి సెలవుల తరుణంలో పిల్లలు, యువకులు గ్రామాలు, పట్టణాల శివారులో కుంటలు, చెరువుల్లో, కాలువల్లోకి ఈతకి వెళ్లి మృత్యువాత పడి తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతు న్నారని జిల్లా ఎస్పీ మలికాగర్గ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న చిన్నారులు, విద్యార్థులు, యువకులు సరదా కోసం చెరువులు, కాలువలు, బావులకు ఈతకు వెళ్లి ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో చెరువులు, కొలనులు, జలపాతాలు, నీటి కుంటలు, ఏరుల వద్దకు ఈతకు వెళ్లకుండా పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని చెరువులు, బావులు, కాలువల వద్ద హెచ్చరిక బోర్డులను లోతును తెలిపే ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట ముళ్ల కంచె లాంటివి ఏర్పాటుచేయాలని, చిన్నారులు ఈతకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీసు అధికారులను ఎస్పీ మలికాగర్గ్ ఆదేశించారు. ఈతకెళ్లే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే సరదామాటున పిల్లల విలువైన ప్రాణాలు పోయే పరిస్థితి ఉందని, వేసవి సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, పిల్లలు ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులకు ఈత రాకపోతే కలిగే ప్రమాదాల గురించి వివరించాలని ఎస్పీ కోరారు. జలాశయాలు, బావులు, కాలువలు, చెరువులు, కుంటల్లో ఈత కొట్టేముందు ఈత వచ్చిన వాళ్లు సైతం వాటి లోతు ఎంత అనే విషయం కర్రల సాయంతో చెక్ చేసుకోవాలని, ఈత రాకున్నా స్నేహితులు బలవంతం చేయరాదని సూచించారు.

# వరల్డ్‌వైడ్‌గా సాలిడ్ ఓపెనింగ్స్

మెగా సుప్రీం హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా టాలెంటెడ్ హీరోయిన్ సంయుక్త మీనన్ సాలిడ్ రోల్‌లో నటించిన ఇంటెన్స్ థ్రిల్లర్ విరూపాక్ష... మంచి అంచనాల మధ్య వచ్చింది.. ఈచిత్రం మంచి మౌత్ టాక్‌ను సంతరించుకుని ఇపుడు హౌస్‌ఫుల్ రన్‌తో దూసుకెళ్తోంది.. దీంతో తాజాగా వరల్డ్‌వైడ్‌గా రెండో షో నుంచే పుంజుకున్న ఈచిత్రం వరల్డ్‌వైడ్ సాలిడ్ వసూళ్ల నమోదు



చేసినట్టుగా తెలిసింది. మొదటి రోజు ఈచిత్రం 12 కోట్ల గ్రాస్‌ను రాబట్టినట్టుగా తెలుస్తోంది.. దీంతో సాయితేజ్ కెరీర్‌లో ఇది మంచి ఓపెనింగ్‌గా నిలిచింది.. ఇక రెండో రోజు మూడో రోజులు కూడ అదే స్థాయిలో ఉంటాయని ట్రేడ్ టాక్.. ఈ సాలిడ్ థ్రిల్లర్‌ను కొత్త దర్శకుడు కార్తీక్ చందు తెరకెక్కించారు. అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు.. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర భారీ

# 28న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



టాలీవుడ్ దిగ్గజ నటుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నటరత్న ఎన్టీఆర్ తన అద్భుత నటనతోసినిమాల్లో , అలాగే రాజకీయ జీవితంలో, సిఎంగా తిరుగులేని విధంగా దూసుకెళ్లి తెలుగు జాతి ఖ్యాతిని దశదిశలా చాటిన సంగతి విదితమే. ఆయన కుమారుడు బాలకృష్ణ , కుటుంబ సభ్యులు ప్రస్తుతం మంచినటులుగా మంచి క్రేజ్, పేరుతో ఉన్నారు.. విషయం ఏంటంటే ఈనెల 28న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఆరోజు విజయ వాడలోని పోరంకిలో జరిగే కార్యక్రమంలో కోలీవుడ్ సూపర్‌స్టార్ రజనీకాంత్ హాజరుకా నున్నారని తెలిసింది.. అలాగే నందమూరి బాలకృష్ణ, తెదేపా అధినేత చంద్రబాబునాయుడు కూడ పాల్గొనబోతున్నారు. ఇదిలా ఉండగా చాలా రోజుల తర్వాత ఇద్దరు సూపర్‌స్టార్స్ రజనీకాంత్, బాలయ్యను ఒకే వేదికపై చూడబోతున్నామనే ఆనందంలో అభిమానులు ఉన్నారు. అయితే ఈ వేడుకకు సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.


# 'ప్రాజెక్టు కే' దర్శకుడికి స్పెషల్ విషెస్





పాన్‌ఇండియాస్టార్ ప్రభాస్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఆదిపురుష్'.. రిలీజ్‌తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈసినిమా తర్వాత ప్రభాస్ హీరోగా నటిస్తున్న చిత్రాల్లో వరల్డ్ లెవల్ ప్రాజెక్టు చిత్రం 'ప్రాజెక్టు కే' తెలిసిందే.. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ మాసివ్ ప్రాజెక్టు శరవేగంగా కంప్లీట్ అవుతూ ఇండియన్ సినిమా వద్ద ప్రస్తుతానికి అత్యంత ఖరీదైన సినిమాగా నిలిచింది.. ఈ సినిమా దర్శకుడు బర్త్‌డే కావటంతో యూనిట్ తమ కెప్టెన్ ఆఫ్‌ది షిప్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అయితే ప్రభాస్ ఇన్‌స్టాలో తన విషెస్ తెలిపారు. మోస్ట్ టాలెంటెడ్ , దయా హృదయం కలిగిన మా దర్శకుడు నాగ్ అశ్విన్‌కు బర్త్‌డే విషెస్ తెలుపుతున్నానని క్రియేషన్‌ను వరల్డ్‌కి చూపించటానికి చాలా ఎగ్జయిటెడ్‌గా ఉన్నానని

# మమ్ముట్టికి మాతృవియోగం



మళయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రస్తుతం మలయాళంలో హీరోగా పలు సినిమాలు చేస్తున్నారు. రీసెంట్‌గా పలు చిత్రాలు తెలుగులో కూడ డబహ అయ్యాయి.. అయితే యంగ్ టాలెంటెడ్ అఖిల్ అక్కినేని హీరోగా భారీ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఏజెంటలో ఆయన ఓ బలమైన పాత్రలో నటిస్తున్నారు. యూనిట్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇదిలా ఉండగా మమ్ముట్టికి మాతృవియోగం సంభవించింది. ఆయన మాతృమూర్తిఫాతిమా ఇస్మాయిల్ (93) వయోభార సమస్యలతో కన్నుమూశారు. ఏజెంట్ యూనిట్ విషాదంతో ఆవేదక వ్యక్తం చేసింది.. మమ్ముట్టికి పలువురు సానుభూతి తెలిపారు.

# స్టార్ డైరెక్టర్‌తో హ్యాట్రిక్ మూవీ






కోలీవుడ్ యాక్షన్ హీరో విశాల్ హీరోగా నటించిన తాజా చిత్రం 'లాఠీ'.. విశాల్ తాజాగా తన కెరీర్‌లో34వ చిత్రాన్ని ప్రకటించారు. ఈచిత్రంతో తన కెరీర్‌లో రెండు సాలిడ్ మాస్ యాక్షన్ హిట్ చిత్రాలను ఇచ్చిన స్టార్ దర్శకుడు హరితో విశాల్ కొలాబరేట్ అవుతున్నట్టు తాజా ప్రకటన వచ్చింది.. ఈచిత్రాన్ని కూడ ఓ భారీ యాక్షన్ డ్రామాగా ప్లాన్ చేస్తున్నట్టు పోస్టర్‌ను చూస్తుంటే తెలుస్తోంది. ఇందులో ఓ స్టెతస్కోప్, చుట్టూ కత్తులు అలాగే సంకెళ్లు కన్పిస్తున్నాయి.. మొత్తానికి ఈ కాంబినేషన్ నుంచి మరో సాలిడ్ మాస్ చిత్రం రాబోతోందని తెలుస్తోంది. స్టోన్ బెంచర్స్, జీ

# మహేష్ మూవీ తాజా అప్‌డేట్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు హీరోగా శ్రీ లీల, పూజా హెగ్దే హీరోయిన్లుగా నటిస్తున్న తాజా చిత్రం అందరికీ తెలిసిందే.. త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో హ్యాట్రిక్ మూవీగా చేస్తుండటంతో దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మహేష్ కెరీర్‌లో 28వ సినిమాగా ఓ సూపర్ మాస్ ఎంటంట్రైనర్‌గా అయితే మేకర్స్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇక ఆల్‌రెడీ పలు షెడ్యూల్స్ షూటింగ్‌ను కంప్లీట్ చేసుకున్న ఈచిత్రం ఇపుడు చిన్న బ్రేక్‌లో ఉంది.. ఇక నెక్ట్స్ షెడ్యూల్ అయితే ఈ మే మొదటి వారం నుంచి స్టార్ట్ చేసుకోనున్నట్టుగా తెలుస్తోంది.. అలాగే ఇదే మేనెలలో ఓ బిగ్ అప్‌డేట్‌ను కూడ మేకర్స్ ఆందివ్వనున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. హారిక సంస్థ నిర్మాణం వహిస్తోంది.







అందాల బొమ్మ జాన్వీకపూర్.. 'అతిలోకసుందరి' శ్రీదేవి కూతురుగా ఇండస్ట్రీకి పరిచయమైంది.. తన టాలెంట్‌తో తనకంటూ ఇక ఇమేజ్‌ను క్రియేట్ చేసుకుంది.. గ్లామర్‌తోపాటు ప్రయోగాత్మక చిత్రాల్లో నటించేందుకు తాను ఎల్లపుడూ సిద్ధమే అంటూ వ్యవహరిస్తుందనే సంగతి విదితమే. మీరు సినిమా నటి కాకుండా ఉండి ఉంటే అనే ప్రశ్నకు ఆమె సమాధానంగా తనకు రోమింగ్ ఇష్టమని, ఒక ప్రాంతంలో ఉండిపోకుండా, అలా తిరుగుతూ ప్రపంచాన్ని చుట్టేసి దాన్నని, పుస్తకాలు రాసేదాన్ని అని తెలిపింది.. కొత్త వ్యక్తులను కలుసుకునేందుకు తనకున్న ఆసక్తిని చెప్పుకొచ్చింది.. తనకు ఇష్టమైన కారు బెంజ్‌గా చెప్పింది. తనకు నటిచన టూరిజం స్పాట్ మాల్దీవులుగా పేర్కొంది. ప్రశాంతత కోసం మూడు నెలలకు ఓసారైనా తాను అక్కడికి వెళ్తానని తెలిపింది.. ఇంతకీ కాబోయే

## కాబోయే ఆయనలో ఇవి ఉండాల్సిందే...

శ్రీవారు ఎలా ఉండాలన్న రోటీన్ ప్రశ్నకు స్పందిస్తూ. కాస్న భిన్నమైన విషయాలను చెప్పుకొచ్చింది.. తన వృత్తిని గౌరవించే వ్యక్తి లైఫ్‌లోకి రావాలని తాను కోరుకుంటానని చెప్పింది.. మంచి సెన్సాఫ్ హ్యూమర్ ఉండాలని, తెలీని విషయాన్ని నేర్చుకుంటే ఏదో ఒకటి తనకు ఉత్సాహంగా చేర్పించే వ్యక్తి ఉండాలని చెప్పింది. అన్నింటికంటే ముఖ్యంగా తన తండ్రి కంటే ఎక్కువ హైట్ ఉండాలన్న పాయింట్ చెప్పింది.. తననుకేరింగ్‌గా చేసుకునేవాడై ఉండాలని తెలిపింది.. తాను చేసిన సినిమాల్లో అత్యంత కష్టమై పాత్రలను చెబుతూ.. మిలి మూవీలో షూటింగ్‌లో భాగంగా మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌లో సెట్ ఏసిన నిజమైన ఫ్రీజర్ బాక్సుల్లో ఉండాల్సి వచ్చిందని, ఈసినిమా కారణగా తన ఆరోగ్యం దెబ్బతిందని, షూట్ అయ్యాక ఇంటికి వెళ్లినా ఫ్రీజర్‌లో ఉన్నట్టుగా తనకు అన్పించేదని చెప్పింది. గుంజన్ సక్సేనా మూవీలో పైలెట్‌గా కన్పించటం కోసం ఎంతో కష్టపడ్డానని తెలిపింది..హెలికాప్టర్ నడపటం, దానిలోంకి కిందకు దిగటం చాలా భయమేసేవని, కానీ అలాంటి సాహసాలు చేశాకే మనమేంటో మనకు అర్ధమవుతుందని చెప్పుకొచ్చిందం.. తనకు స్ట్రీట్ ఫుడ్ అంటే ఇష్టమని, ముంబై వీధుల్లో తిరుగుతూ నచ్చిన ఫుడ్ తినేయాలని ఉంటుంది.

# ఓటిటిలోకి 'ధమాకా' హిందీ వెర్షన్



మాస్ మహారాజా రవితేజ హీరోగా త్రినాధరరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కిన సక్సెస్‌ఫుల్ మూవీ ధమాకా.. శ్రీలీల హీరోయిన్‌గా నటిం చింది.. ఈమూవీకి బీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంస్థలు దీన్ని గ్రాండ్ స్థాయిలో నిర్మించారు.. రవితేజ మార్క్ యాక్షన్ , ఎంటర్‌టైన్ మెంట్ అంశాలతో దర్శకుడు త్రినాధరావు తెరకెక్కించారు. ధమాకా మూవీ రవితేజ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్స్ సొంతం చేసుకున్న మూవీగా రికార్డు క్రియేట్ చేసింది.. ఇక ఇటీవల ఈ మూవీ ప్రముఖ ఓటిటి మాధ్యమం నెట్‌ఫ్లిక్స్ ద్వారా తెలుగు వెర్షన్ ఆడియెన్స్‌కు అందుబాటులోకి వచ్చింది . మంచి వ్యూస్ రాబట్టు కుంటోంది.. తాజాగా జీ5 ఓటిటి మధ్యం ద్వారా మూవీ హిందీ డబ్బింగ్ వెర్షన్ కూడా అందుబాటులోకి రావటం జరిగింది. ఇక థియేటర్లలో ఆడియెన్స్‌ను ఫ్యాన్స్‌ను ఆకట్టుకున్న ధమాకా ప్రస్తుతం ఓటిటి ఆడియెన్స్‌ను కూడ అలరిస్తుండటంతో యూనిట్ ఆనందం వ్యక్తం చేస్తోంది.

# 'వాల్తేరు వీరయ్య' 100 రోజులు

టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన మెగాస్టార్ చిరంజీవి ఇటీవల బాబీ కొల్లి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో నటించిన బ్లాక్ బస్టర్ మూవీ వాల్తేరు వీరయ్య.. శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ చిత్రంలో వీరయ్యగా ఊర మాస్ రోల్‌లో మెగాస్టార్ సూపర్ పెర్ఫామెన్స్ కు అందరి నుంచి మంచి పేరు లభించింది.. రవితేజ ప్రత్యేకపాత్రలో నటించారు.



ఈమూవీలో ప్రకాష్‌రాజ్, బాబీ సింహా, వెన్నెల కిశోర్, రాజేంద్రప్రసాద్, సుబ్బరాజు తదితరులు నటించిన సంగతి తెలిసిందే.ఇటీవల సంక్రాంతి కానుకగా వచ్చి అన్ని ఏరియాల్లో అద్భుత కలెక్షన్స్ రాబట్టుకుంది.. తాజాగా విజయవంతంగా 100 రోజులు పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా తన అధికారిక ట్విట్టర్ అకౌంట్ ద్వారా ఇంత పెద్ద విజయాన్ని తమకు అందించిన ప్రేక్షకులకు, అలాగే తనని తన కథను నమ్మి తనతో సినిమా చేసినందుకు ప్రత్యేకంగా మెగాస్టార్ చిరంజీఇకి, మాస్ మహారాజా రవితేజకు ప్రొడ్యూసర్స్ మైత్రి మూవీస్‌కు దర్శకుడు బాబీ కృతజ్ఞతలు తెలిపారు. బాబీ పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది.

# టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్‌గా 24 ఏళ్లు కంప్లీట్

టాలీవుడ్ సినిమా పరిశ్రమలోని ప్రస్తుతం మంచి క్రేజ్ ఉన్న దర్శకుల్లో త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడ ఉన్నారు. తొలి నుంచి రైటర్‌గా దర్శకుడిగా ఆడియెన్స్‌లో తనకంటూ ప్రత్యేక పేరు, క్రేజ్ ఏర్పరచుకున్నారు. దర్శకుడిగా తొలిసారిగా నువ్వే నువ్వే.. మూవీతో మెగాఫోన్ పట్టారాయన.. అయితే అంతకు ముంద 1999లో వేణు తొట్టెంపూడి, లయ హీరోహీరోయిన్లుగా విజయభాస్కర్ దర్శకత్వంలో రూపొందిన స్వయంవరం మూవీతో రైటర్‌గా టాలీవుడ్‌కుతొలిసారిగా ఎంట్రీ ఇచ్చారు.. అలా రైటర్‌గా తొలి మూవీతోనే మంచి సక్సెస్ అందుకున్న త్రివిక్రమ్ శ్రీనివాస్ ఆపై పలు చిత్రాలకు పనిచే శారు.. ఆ తర్వాత దర్శకుడిగా తొలి మూవీ నువ్వే నువ్వేతో సక్సెస్ అందుకున్నారు. అనంతరం పలు టాలీవుడ్ అగ్ర హీరోలతో పలు హిట్ చిత్రాలను



తెరకెక్కించారు.. కాగా ఆయన రైటర్‌గా పనిచేసిన తొలి సినిమా స్వయంవరం 1999 ఏప్రిల్ 22న విడుదలైంది.. దీంతో ఆయన టాలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చిన విజయవంతంగా 24 ఏళ్లు పూర్తయ్యాయి.. పలువురు సినీ ప్రేక్షకులు, త్రివిక్రమ్ అభిమానులు ఆయనకు ప్రత్యేకగా శుభాబినందనలు తెలిపారు. ప్రస్తుతం త్రివిక్రమ్ మహేష్‌బాబుతో ఎస్‌ఎస్‌ఎంబి 28 మూవీని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే.

# శివకార్తికేయన్ 'మహావీరుడు'



వరుస విజయాలతో దూసుకుపోతున్న హీరో శివ కార్తికేయన్ ప్రస్తుతం మడోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ మహావీరుడు.. ఈచిత్రాన్ని శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో శివ కార్తికేయన్‌కు జోడీగా ఆదితి శంకర్ నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది..తాజాగా మేకర్స్ మహావీరుడు రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు.. ఈచిత్రాన్ని ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నట్టు అనౌన్స్ చేశారు.. ఈ చిత్రానికి విదు అయ్యన్న సినిమాటోగ్రఫీ అంది స్తుండగా, భరత్ శంకర్ సంగీతం సమ కూరుస్తున్నారు..

# ధనుష్ కెప్టెన్ మిల్లర్‌లో కీలక రోల్




ధనుష్ హీరోగా ఇటీవల వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన 'సార్' మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయం సొంతం చేసుకుంది.. దీని తర్వాత ధనుష్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లింగ్ డ్రామా మూవీ 'కెప్టెన్ మిల్లర్' 1930-40 మధ్య కాలం నాటి కథగా దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ గ్రాండ్ స్థాయిలో తెరకెక్కిస్తున్న ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ పోస్టర్స్‌తో పాటు ఇటీవల రిలీజ్ అయిన మేకింగ్ వీడియో అందరినీ ఆకట్టుకుని మూవీపై మంచి అంచనాలు ఏర్పరచింది. అయితే విషయం ఏంటంటే ఇటీవల ఆర్‌ఆర్‌ఆర్ మూవీలో ఎడ్వర్డ్‌పాత్రలో కన్పించిన అమెరికన్ యాక్టర్ ఎడ్వర్డ్ సోనెన్ బ్లిక్ కెప్టెన్ మిల్లర్ మూవీలో కీలకపాత్రలో నటించనున్నట్టు మేకర్స్ తాజాగా అధికారికంగా ప్రకటించారు. జి.శరవణన్, సాయి సిద్ధార్థ భారీగా నిర్మిస్తున్న ఈ మూవీ తెలుగు, హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో రిలీజ్ కానుంది. ఇందులో ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. త్వరలో ఈ మూవీకి సంబంధించి మరింత సమాచారం రానుంది.

# సమాజంపై సానుకూల ప్రభావం చూపాలని..



వ్యాపారం చేయాలి.. చేసేదేదైనా సమాజంపై సానుకూల ప్రభావం చూపాలన్నది ఆమె కోరిక. ఖర్చులకు సంపాదించుకోవచ్చు. పిల్లలకు సాయం చేసినట్టూ అవుతుందని ట్యూషన్లు చెప్పడం ప్రారంభించింది. అది కాస్తా వ్యాపారమైంది. అలా అలా ఒక్కోటీ ప్రయత్నించుకుంటూ వెళ్లడమే కాదు.. విజయాలూ సాధించింది. ఇతర స్టార్టప్‌లకూ పెట్టుబడి అందిస్తోంది త్రినాదాస్. ఆమె ప్రయాణమిది!

సమాజానికి సాయపడాలన్నది నాన్నని చూసే నేర్చుకున్నానంటుంది త్రినా. ఈమెది కోల్‌కతా. తండ్రి వ్యాపారవేత్త. ప్రతివారం దగ్గర్లోని పల్లెల్లో క్యాంపులు నిర్వహించి, విద్య, వైద్య సేవలందించేవారు. త్రినా ఆయనతోపాటు వెళ్లి. వీలైనంత సాయం చేసేది. ఓసారిలాగే దగ్గర్లోని హాల్దియా అనే గ్రామానికి వెళ్లింది. అక్కడ ఇంటర్ పిల్లలు ట్యూషన్ చెప్పమని కోరారు. అప్పటికి ఆమె బిటెక్ చదువుతోంది. తన ఖర్చులకూ వస్తాయని కొంత మొత్తం తీసుకొని వారాంతాల్లో వచ్చి చెప్పేది. కొద్ది రోజుల్లోనే విద్యార్థుల్లో మార్పు కనిపించడంతో సంఖ్య పెరిగింది. దీంతో 'బి-జీనియస్' ప్రారంభించి ట్యూషన్లు కొనసాగించింది. ఏడాదిలోనే 1800 మంది విద్యార్థు లయ్యారు. దీంతో కొందరు ఉపాధ్యాయులను నియమించుకుంది. ఇదంతా 2012లో అప్పుడే నెలకు రూ.8-10 లక్షలు సంపాదించిందామె. తర్వాత వేరే గ్రామాలు, పట్టణాల్లోనూ ఫ్రాంఛైజీలు ఏర్పాటు చేసిన త్రినా మూడేళ్లలో తన సేవలను నైజీరియా, సౌత్ ఆఫ్రికా, నేపాల్ వంటి 8 దేశాలకు విస్తరించింది. 2016లో ఎబోలా వ్యాప్తి సమయంలో ఆఫ్రికా దేశాల్లో స్కూళ్లు మూతపడితే.. విద్యార్థులకు ఉచితంగా బోధన కొనసాగించి, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధించింది. గ్లోబల్ స్టూడెంట్ ఆంత్రప్రెన్యూర్ సహా ఎన్నో పురస్కారాలు అందుకుంది.

**ఒబామా మెప్పు...** హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి మేనేజ్‌మెంట్‌లో పిజి చేసింది త్రినా. 2017లో విద్యావిధానాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లాలని టీచింగ్ విత్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (టిఎఐ) ప్రారంభించింది. దీని ద్వారా కష్టమైన కాన్సెప్టులే కాదు ప్రాబ్లమ్ సాల్వింగ్, రీజనింగ్, పబ్లిక్ స్పీకింగ్ వంటి ఎన్నో నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చేది. ఇక్కడ పాఠాలు చెప్పడానికి హార్వర్డ్, స్టాన్‌ఫర్డ్, ఐఐటి వంటి ప్రముఖ విద్యాలయాల్లో చదివిన వారిని ఆహ్వానించింది. దాంతో ఈ సంస్థకు బాగా ఆదరణ పెరిగింది. లక్షల మంది విద్యార్థులను సంపాదించుకుంది. ప్రపంచవ్యాప్తంగా 130 సెంటర్లను తెరిచి బరాక్ ఒబామా నుంచి మెప్పునే కాదు. గ్రాంట్‌నీ అందుకుంది. అదే సమయంలో త్రినా స్నేహితులతో కలిసి 'టాలెంట్ ల్యాబ్స్' ప్రారంభించింది. ఇదో హెచ్‌ఆర్ సంస్థ. రంగంతో సంబంధం లేకుండా మేనేజర్ నుంచి టెక్నీషియన్ వరకు ఉద్యోగులను అందించడం వీరి పని. ఏడాదిలోనే రూ.20 కోట్ల టర్నోవర్ అందుకుందీ సంస్థ.

**సేవలు అందిస్తూ...** కరోనా సమయంలో సెక్యూరిటీ గార్డులు, ఆఫీస్ బాయ్స్ వంటి చిన్న ఉద్యోగులు ఎక్కువ ప్రభావితం అవ్వడం గమనించింది త్రినా. దీంతో దృష్టి మొత్తం వీరిపైకే మళ్లించింది. ఎందరికో తిరిగి ఉపాధి కల్పించగలిగింది. అయితే 2022లో వీళ్ల పనికి విలువ ఇవ్వకపోవడం. తక్కువ మొత్తం చెల్లించడం గమనించిందీమె. దీంతో ఉద్యోగుల సరఫరా కాకుండా సంస్థలకు వారి సేవలను మాత్రమే అందించే 'గిగ్‌చెయిన్' ప్రారంభించింది. ఇప్పుడా సంస్థ విలువ రూ.102 కోట్లకు పైమాటే ! త్రినా వయసు 32 ఫోర్బ్స్ జాబితాలోనూ చోటు దక్కించుకున్న ఈమె.. స్టార్టప్‌లకు పెట్టుబడి సాయాన్నీ అందిస్తోంది. ❑

# ఈ కాలంలో ముఖానికి చల్లగా !



ఎండలోకి అలా వెళ్లొచ్చామో లేదో దప్పిక వేస్తుంటుంది. చల్లచల్లగా ఏదైనా తాగేయాలనిపిస్తుంది. చర్మం పరిస్థితీ అంతే! తేమ తగ్గిపోవడమే కాదు ఎర్రగా కందడం, చెమటకు దుమ్ము చేరి యాక్నే వంటి ఇబ్బందులకూ దారి తీస్తాయి. దానికీ చల్లదనాన్ని అందించేయండిలా...

- చిన్న ముక్క కీరదోసకి చెంచా చొప్పున కలబంద గుజ్జు, తేనె కలిపి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. దాన్ని ముఖం, మెడకి పట్టించి, 15 నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. చర్మానికి చల్లదనంతోపాటు కావాల్సిన తేమా అందుతుంది. వాపు, ఎర్రబడటం వంటివీ తగ్గుతాయి.
- అయిదు స్పూన్ల పెరుగుకు 5-10 పుదీనా ఆకులు చేర్చి మెత్తగా చేసుకోవాలి. దాన్ని పావుగంటసేపు ముఖానికి రాసుకొని, గోరువెచ్చని నీటితో కడిగేయాలి. పుదీనా చల్లదనాన్ని స్తే పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని లోతుగా శుభ్రం చేసి, మెరుపునిస్తుంది.
- స్పూను గంధానికి తగినన్ని గులాబీనీళ్లు కలిపి, ముఖానికి పట్టించండి. ఆరాక చల్లని నీటితో కడిగేస్తే సరి. ఈ లేపనంతో చర్మతాపం తగ్గడమే కాదు.. తగినంత తేమ అందుతుంది. ఛాయా మెరుగుపడుతుంది. 4. 5 స్పూన్ల గ్రీన్‌టీకి స్పూను తేనె కలిపి ముఖానికి రాయండి. గ్రీన్‌టీ చల్లదనాన్ని ఇవ్వడంతోపాటు దానిలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. తేనె తేమని అందిస్తూనే ఇన్ఫెక్షన్ల బారి నుంచి రక్షిస్తుంది. అన్ ఈవెన్ టోన్‌నీ సరిచేస్తుంది. ❑

# చివర్లు చిట్లకుండా !



జుట్టు తడిగా ఉన్నప్పుడే పడుకోవడం, గట్టిగా ఉండే దువ్వెన్లు, దిండ్లు, కాలు ష్యం, పోషకలేమి, సౌందర్య ఉత్పత్తులు, సాధనాలు, సంరక్షణ లేకపోవడం.. ఇలా జుట్టు చిట్లడానికి బోలెడు కారణాలు.. కురులు ఆరోగ్యంగా, చిట్లకుండా ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలి. ముఖ్యంగా ప్రొటీన్, ఇనుము, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలున్న పదార్థాలను తీసుకోవాలి. పాలు, పాల ఉత్పత్తులు, గుడ్లు, చేపలు ఆకు కూరలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి.

- జుట్టుకు తప్పనిసరిగా పూతలు, కండిషనర్ వాడాల్సిందే. పూతలు కేశాలకు కావాల్సిన పోషణను అందించి తేమగా ఉంచుతాయి. మూడు నెలలకోసారి జుట్టు చివర్లను కత్తిరిస్తూ ఉండాలి.

4. తేనె, పెరుగు, అరటిపండు, బొప్పాయిలతో పూతలను ఇంట్లోనే ప్రయత్నించొచ్చు. వీటిని జుట్టుకు పట్టించి ఇరవై నిమిషాల తర్వాత కడిగేయాలి. షాంపూ చేసుకున్నాక కండిషనర్ వాడటం మరవొద్దు. ❑

# పట్టుచీరెలు దాచుకునే పెట్టె..





పెళ్లి కోసం ప్రత్యేకంగా వేలు ఖర్చు పెట్టి కొన్న పట్టుచీరను కూడా కబోర్డ్‌లో కుక్కేస్తే మడతలు పడి, నాణ్యత దెబ్బతింటుంది కదా.. వాటికి ఏమైనా మరకలు పడితే వాటినంత సులువుగా శుభ్రం చేయలేం. అందుకే మనసుకు నచ్చి కొనుక్కున్న పట్టు చీరలను అపురూపంగా దాచుకునేందుకు వచ్చినవే ఈ శారీబాక్స్‌లు. వివిధ వర్ణాల్లో, మెడళ్లలో మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ఇంకెందుకు ఆలస్యం మీరూ తెచ్చేసుకోండి.









# రుచుల పొడులు



వంట చేయడానికి కూరగాయలు ఎంత అవసరమో అందులో వేసే దినుసులు, పొడులూ అంతే ముఖ్యం. ముఖ్యంగా మసాలా పొడుల ప్రాముఖ్యం చాలా ఎక్కువ. వీటితోనే కూర రుచి పెరుగుతుంది. మరి అంతటి రుచుల పొడులు మీ వంట గదిలో ఉన్నాయా.

**దాల్చినచెక్క పొడి..** నాన్‌వెజ్ కూరల్లో మసాలాలతో కలిపి దీన్ని వాడుతారు. ప్రత్యేకంగా స్వీట్లు, పెరుగులో, వేసుకుంటారు. వంటకాలకు మరింత తియ్యదనం కావాలంటే దీన్ని చేర్చుకుంటే సరి.

**బిర్యానీ ఆకులు...** వీటిని అన్ని శాకాహార, మాంసాహార వంటకాల్లో, సూపుల్లో వేసుకోవచ్చు. అయితే పరిమితంగా వాడుకోఆలి. ఎక్కువ వేస్తే చేదవుతుంది. నట్‌మగ్ పొడి.. జాజికాయ గింజలను మెత్తగా నూరి ఈ పొడి తయారుచేస్తారు. ఏదైనా వంటకానికి తీపిని జోడించే మసాలా, తక్కువ మోతాదులోనే వాడాలి సుమా.

**జీలకర్ర పొడి..** వేయించిన జీలకర్ర పొడి వంటల్లో వాడుకోవాలి. ఇది కూరకు ఘాటును, రుచిని అందిస్తుంది. రైతా, చాట్‌లలోనూ వేసుకోవచ్చు. కాసింత జీలకర్రను వేయించి పొడి చేసి పెట్టుకుంటే అవసరమైనప్పుడు వాడుకోవచ్చు. ధనియాలపొడి.. ఇది లేనిదే చాలా మంది కూ వండరు. కొత్తిమీరకు ప్రత్యామ్నాయంగా వాడుకునే ఇది రుచితోపాటు మంచి ఆసనను ఇస్తుంది.

**కూర కారం..** ధనియాలు, జీలకర్ర, ఆవాలు, పల్లీలు, సెనగపప్పు, చింతపండు, ఎండుమిర్చీ, వెల్లుల్లిని వేయించి పొడి చేసి పెట్టుకోవాలి. ఈ కారాన్ని కూరల్లో వేసుకుంటే రుచి అమోఘంగా ఉంటుంది. కారాన్ని పక్కన పెట్టేయండి మరి. ❑


## చెలి చిట్కా



చక్కెర గట్టిపడకుండా ఉండాలంటే ఆ డబ్బాలో ఎండిన నారింజ తొక్క వేస్తే చాలు. ఎంతకాలమైనా పొడిపొడిగా ఉంటుంది. ❑

# వేళ్లు బలంగా ఉండాలంటే ..

అసలే 'డెస్క్' ఉద్యో గాలు.. ఆపై ఎడతెరిపిలేని పని ఒత్తడులు.. ఇక వ్యాయామానికి తీరిక ఎక్కడుంటుందనుకొనేవారికి ఇప్పుడు కావ ల్సినంత సమయం. శరీరంపై నిజంగా శ్రద్ధ ఉం డాలే కానీ.. పెద్ద గా సమయం, శ్రమ లేకుండానే ఫిట్‌గా ఉండవచ్చు. అలా పది నిమిషాల లోపే కానిచ్చేసే ఎక్సరేసైజ్ అది. దీని వల్ల చేతి వేళ్లు, మణికట్టు బలంగా తయారవుతాయి.



**మణికట్టు :** అరచేతిపైకి కనిపించేలా పెట్టా, కుడి చేతిని ముందుకు చాచండి. ఇప్పుడు అరచేతిని వెనక్కు వంచి, వేళ్లను మరో చేతి వేళ్లతో పట్టుకొని, నిదానంగా మీ వైపునకు లాగండి. బలప్రయోగం వద్దు. సాధ్యమైనంత వరకు వంచండి. ఐదు సెకన్లు అలాగే ఉంచుతూ, మూడుపార్లు ఇలా చేయండి. తరువాత చేతితో ఇదే విధంగా చేయాలి. వేళ్లకు కుడిచేయి ముందుకు చాచి, అరచేతి నేలను చూస్తున్నట్టు పెట్టండి. బొటన వేలిని రెండో చేత్తో నెమ్మదిగా సాధ్యమైనంత సాగదీసి 25 సెకన్లపాటు ఉంచండి. ఇప్పుడు బొటనవేలిని అరచేతి వైపు పుష్ చేసి, 25 సెకన్లు ఆగండి. ఇలాగే అన్ని వేళ్లతో చేయండి.

**పంజాల్టా:** చేతులు ముందుకు చాచి, అం చేతులు మిమ్మల్ని చూసేలా వంచండి. బొటనవేలు బయటకు ఉండాలి. ఇప్పుడు ప్రతి వేలి కొన.. ఆ వేలి మొదళ్లను తాకేలా బెండ్ చేయండి. అలా 30 నుంచి 50 సెకన్లు ఉన్న తరువాత వేళ్లను వదిలే యండి ఇలా నాలుగుసార్లు చేయండి. ❑

# మంచి ఫ్రెండ్స్ మీరే !



**చిట్టితల్లికి వచ్చే సందేహాలన్నీ మాస్టారులా మీరే తీర్చాలి. వాళ్ల కబుర్లకు ఊఊ కొట్టాలి. ఎన్ని పనులున్నా.. వారి కోసం కాస్త ఎక్కువ సమయం కేటాయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే..**

- ఆదివారం పార్కుకు తీసుకెళతా. పండగకు అమ్మమ్మవాళ్ల ఇంటికెళదాం.. అంటూ చిన్నారులకు అమ్మలు అప్పుడప్పుడు చెబుతుంటారు. ముఖ్యంగా పిల్లలకు చెప్పడం కంటే వారికి నచ్చినవి చేసినప్పుడు మరింత ఆనందపడతారు.
- రోజులో ఎక్కువసార్లు చిన్నారిని దగ్గరకు తీసుకోవాలి. మీ వెచ్చని స్పర్శ వారికి వెయ్యి ఏనుగుల బలాన్నిస్తుంది. మెచ్చుకోలుగా చిన్న కౌగిలింత, ఓ ముద్దు ద్వారా మీ ప్రేమను వ్యక్తపరుస్తూ ఉండాలి. ఇవి వారిలో మీ పట్ల ప్రేమను రెట్టింపు చేయడమే కాకుండా మీరున్నారనే భరోసా కలుగుతుంది. 3. కొందరు చిన్నారులు చురుగ్గా ఉంటారు. మరికొందరు ఏ పనైనా నెమ్మదిగా చేస్తారు. అలాంటప్పుడు వారికి చదువు చెప్పే సమయంలో, పనులు అప్పగించేటప్పుడు మృదువుగా వ్యవహరించాలి. సరిగా చేయకపోతే మరోసారి బాగా చేయమని ప్రోత్సహించాలే తప్ప కోప్పడొద్దు. వారికి చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ అలవాటు చేయాలి. ఈ క్రమంలో కాస్త కఠినంగా ఉన్నా ఫరవాలేదు.
- చిన్నారి భద్రత గురించి అన్ని రకాలుగా ఆలోచించాలి. అన్ని సందర్భాల్లో తను ఆనందంగా, ధైర్యంగా ఉండేలా చూడాలి. స్కూలుకెళ్లే వారైతే ఆ రోజు స్కూల్లో ఏం జరిగిందో అడిగి తెలుసుకోవాలి. వారికి కావాల్సినవి, వారు భయపడిన సందర్భం, ఇష్టాలు.. ఇలా అన్నింటిని అడిగి తెలుసుకోవాలి. వారితో ఎక్కువ సమయం గడపాలి.
- చాలామంది తల్లిదండ్రులు తమ బిడ్డలను ఇతరుల పిల్లలతో లేదా తోబుట్టువులతో పోలుస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. ఇలా చేస్తే వారిలో ఆత్మన్యూనతా భావం పెరిగిపోతుంది. క్రమంగా ఎవరితోనూ కలవకుండా ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడతారు.
- టెన్నిస్, క్రికెట్, తాడాట, బంతాట.. ఇలా వారికి నచ్చిన ఆటను ఇద్దరూ కలిసి ఆడితే వారి ఆనందానికి అవధులుండవు.. ఇలా చేస్తే మీకూ ఆనందం, ఆరోగ్యం రెండూ సొంతమవుతాయి. ❑

# అక్షరాభ్యాసం

విద్య బతుకు తెరువును చూపేది మాత్రమే కాక. బతుకు పరమార్థాన్ని తెలిపేది అని కూడా మని పెదల్ల అభిప్రాయం. ఈ దృష్టితోనే అక్షరాభాస్యాన్ని ఒక పవిత్రమైన సంస్కారంగా మన వాళ్లు రూపొందించారు. పర్వదినాలు అక్షరాభాసానికి అనువైనవి. ముఖ్యంగా విజయదశమీ, శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రం ఉన్న రోజు, శ్రీపంచమి వంటి పర్వదినాలలో ఈ కార్యక్రమం చేయటంవల్ల ఆ దేవతల ఆశీస్సు లూ అనుగ్రహమూ లభించి, విద్యాభివృద్ధికి దోహదం కలిగిస్తుం దని మన నమ్మ కం. సర్వసాధారణంగా అక్షరాభాస్యసం ఐదో ఏట చేస్తారు. ఆ వయస్సు వచ్చే సరికి విషయాన్ని గ్రహించి అర్థం చేసుకుని మనస్సులో నిలుపుకొనే శక్తి విద్యార్థికి లభిస్తుంది. ఈ కాలంలో దేశకాల పరిస్థితులను బట్టి మూడవయేటనే అక్షరాభాస్యం చేస్తున్నారు. ఉదయం వేళ ఇంట్లోగానీ, దేవాలయంలోగానీ, పాఠశాలలోగానీ, పెద్దలు, గురువుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించవచ్చు. మన సంప్రదాయంలో విద్యాధిదేవతలు కొందరున్నారు. అక్షరాభ్యాసం నాడు ఆ దేవతలను పూజించి విద్యార్థిచేత అక్షరాలు దిద్దించటం సంప్రదాయం. సకల విఘ్నాలనూ తొలగించే వినాయకుణ్ణి, విద్యల దేవత అయిన సరస్వతీ దేవిని అర్చించి ఈ కార్యక్రమాన్ని ప్రారం భిస్తారు. దక్షిణామూర్తి, దత్తాత్రే యుడు, విష్వక్సే నుడు మొదలైన వారిని విద్యా దేవతలుగా పూజిస్తారు. ఆ తరువాత 'ఓం నమః శివాయంః సిద్ధం నమః' అనే అక్షరా లను విద్యార్థిచేత దిద్దిస్తారు. విద్యాధి దేవత సర స్వతి అయినా, జ్ఞాన స్వరూపు డు శివుడు కాబట్టి 'నమశ్శివాయ' అక్షరాలు దిద్దడంతో అక్షరాభ్యాసం ప్రారంభమ వుతుంది. విద్యార్థితో తొలి అక్షరాలను బియ్యంపై రాయించే ఆచారం కొన్నిచోట్ల ఉంది. ఆ చిన్నారికి ఎప్పుడూ ధనధాన్యాలు సమృద్ధిగా చేకూరాలని దీవించడమే ఇందులోని అంతరార్థం. ❑



ఆధ్యాత్మికం

# రాజస్థాన్‌పై ఆర్సీబీ 'రాయల్' విక్టరీ

ఆట

## ఏడు పరుగుల తేడాతో రాజస్థాన్ ఓటమి



**బెంగళూరు:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 32వ మ్యాచ్‌గా బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ రాజస్థాన్‌రాయల్స్ పోటీలో చివరకు ఆర్సీబీ ఏడు పరుగుల తేడాతో విజయం సాధించింది. చివరి ఓవర్‌లో రాజస్థాన్ విజయానికి 20 పరుగులు అవసరం కాగా హార్షల్ పటేల్ బౌలింగ్‌కు వచ్చాడు. తొలి బంతికి అశ్విన్ ఫోర్ బాదాడు. రెండో బంతికి రెండు పరుగులు తీసాడు. మూడో బంతికి అశ్విన్‌మరో ఫోర్ బాదాడు. దాంతో రాజస్థాన్ విజయసమీకరణం మూడు బంతులకు పది పరుగులుగాచేరింది. నాలుగో బంతికి భారీ షాట్‌కువెళ్లిన అశ్విన్ క్యాచౌట్ అయ్యాడు. తర్వాత రెండు బంతులకు హార్షల్‌పటేల్ కేవలం రెండు పరుగులు మాత్రమే ఇచ్చాడు. దాంతో ఆర్సీబీ ఏడు పరుగుల తేడాతో విజయం అందుకుంది. 190 పరుగు లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో ఆరువికెట్లకు 182 పరుగులు చేసింది. దేవ్‌దత్ పడిక్కల్ 34 బంతుల్లో 52పరుగులుచలేసాడు.


ఏడుఫోర్లు ఒకసిక్స్ తన ఖాతాలో వేసాడు. యశస్విజైస్వాల్ 37 బంతుల్లో 47 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు రెండు సిక్సర్లతో రాణించాడు. చివరిలో ధ్రువ్ జురెల్ 16 బంతుల్లో 34పరుగులు చేయడంతో పాటు రెండు ఫోర్లు, రెండు సిక్సర్లు బాది విజయం కోసం ఒంటరిపోరాటంచేసాడు. మ్యాచ్‌లో విరాట్‌కోహ్లీకెప్టెన్సీ అదిరినా గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరగడం ఫ్యాన్స్‌ను తీవ్ర నిరాశకు గురిచేసింది. బౌలింగ్‌లోమార్పులుచేస్తూ రాజస్థాన్‌ను కట్టడిచేసాడు. టాస్‌ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ గ్లెన్ మాక్స్‌వెల్ 77 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో చెలరేగాడు. డుప్లెసిస్ 62 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లు, రెండు సిక్స్‌లతో ఇద్దరూ అర్ధసెంచరీలు బాదారు. రాజస్థాన్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్, సందీప్ చెరో రెండు వికెట్లు తీసారు. అశ్విన్, చాహల్ చెరో వికెట్‌తీసారు. ఆర్సీబీ టీమ్‌లో డుప్లెసిస్ సుయాస్ హాసరంగాలరూపంలో ముగ్గురు రనౌట్ అయ్యారు. అలాగే చివరి ఏడు ఓవర్లలో ఏడు వికెట్లను బెంగళూరు టీమ్ నష్టపోయింది. అయినా కూడా 189 పరుగులుచేయగలిగిందంటే అది కేవలం డుప్లెసిస్, మాక్స్‌వెల్‌ల జోరుతోనేనని స్పష్టం అయింది. మొదటి బాల్‌కే కెప్టెన్ కోహ్లీ ట్రెంట్ బౌల్ట్ బౌలింగ్‌లో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన షబాజ్ అహ్మద్ రెండుకూడా ట్రెంట్‌బౌల్ట్ క్రీజులో నిలవనీయలేదు. కానీ నాలుగో నెంబరులో వచ్చిన గ్లెన్ మాక్స్‌వెల్‌తోకలిసి డుప్లెసిస్ ఒక్కసారిగా రాజస్థాన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మాక్స్‌వెల్ స్విచ్‌హిట్‌తో రాజస్థాన్ స్పిన్నర్లని టార్గెట్‌చేయగా డుప్లెసిస్ ఫాస్ట్‌బౌలర్లపై ఫోకస్ పెంచాడు. 13.1 ఓవర్లు గడిచేసరికి రెండు వికెట్ల నష్టానికి 139 పరుగులతో తిరుగులేని స్థితిలో ఆర్సీబీ కనిపించింది. కానీ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో లేనిపరుగుకోసం ప్రయత్నించి డుప్లెసిస్ రనౌట్ అయ్యాడు. మిడాఫ్‌లో బంతిని అడ్డుకున్న యశస్విజైస్వాల్ గురిచూసి వికెట్లపైకి బంతిని విసిరాడు. దాంతో 127 పరుగులతో మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత కాసేపటికే అశ్విన్‌బౌలింగ్‌లో మాక్స్‌వెల్ బ్యాక్‌టుబ్యాక్ స్విచ్‌హిట్ ఆడబోయి సింపుల్‌గా హోల్డర్‌కి క్యాచౌట్ అయ్యాడు. అక్కడినుంచి ఆర్సీబీ వెనుకబడింది. చివరిలో మహీపాల్ లూమర్ ఎనిమిది, హాసరంగా ఆరు ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. ఫినిషర్ దినేశ్‌కార్తీక్ మాత్రం 13 బంతుల్లో రెండు ఫోర్లతో 16 పరుగులుచేసాడు. 200 పైచిలుకు పరుగులుచేయాలని భావించిన ఆర్సీబీ చివరకు 189 పరుగులకే పరిమితం అయింది. అయితే తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్‌జట్టును తమ బౌలింగ్‌తో కట్టడిచేయడంలో ఆర్సీబీ బౌలర్లు సఫలీకృతులయ్యారు. ఎట్టకేలకు ఏడుపరుగుల తేడాతో ఆర్సీబీ విజయం సాధించింది.



# గోగ్రీన్ మ్యాచ్‌లో కోహ్లీ మళ్లీ గోల్డెన్‌డక్!

**బెంగళూరు:** ఐపిఎల్‌లోప్రతిసీజన్‌లోను కనీసం ఒక్క మ్యాచ్‌లో రాయల్‌ఛాలెంజర్స్ జట్టు గ్రీన్ జర్సీతో ఆడటం ఆనవాయితీగా వస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివారం చిన్నస్వామి స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో గ్రీన్ జెర్సీలో ఆర్సీబీ ఆడుతోంది. ఈమ్యాచ్‌లో టాస్‌గెలిచిన రాజస్థాన్ ఫీల్డింగ్‌ఎంచుకోగా ఓపెనర్‌గా వచ్చిన తాత్కాలిక కెకెప్టెన్ విరాట్‌కోహ్లీ గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. అదికూడా మ్యాచ్‌లో మొదటి బంతికే ఆతడు ఎల్బీడబ్ల్యుగా ఔట్ అయ్యాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌వేసిన ఎడమచేతి వాటం ఫాస్ట్‌బౌలర్‌ట్రెంట్ బౌల్ట్ మొదటి బంతిని ఇన్‌స్వింగర్‌రూపంలో సంధించాడు. దాంతో బంతి నేరుగా వెళ్లి ప్యాడ్‌ణి తాకింది. ఈక్రమంలో ఎల్బీడబ్ల్యుకోసం రాజస్థాన్ రాయల్స్ అప్పీల్‌చేయగా ఫీల్డ్ అంపైర్‌వేలెత్తేశాడు. ఔట్ అయిన తీరుతు షాక్‌కి గురయిన కోహ్లీ కనీసం డిఆర్ఎస్‌కోరేసాహసంకూడా చేయలేదు. రిప్లేలో బంతినేరుగా వెళ్లి మిడిల్‌స్టంప్‌ను తాకేలా కనిపించింది. గ్రీన్‌జెర్సీలో మ్యాచ్ ఆడుతూ కోహ్లీ ఇలా గోల్డెన్‌డక్‌గా ఔట్ కావడం ఇది రెండోసారి.

# వేలంలో అన్‌సోల్డ్‌హీరో ఇపుడు గ్రేట్ ఐపిఎల్ క్రికెటర్!



**అహ్మదాబాద్:** టీమిండియా బౌలర్ మోహిత్‌శర్మ కెరీర్ ఆకస్మికంగా మలుపులు తిరిగింది. ఐపిఎల్‌లో అత్యధిక వికెట్లు తీసి పర్పుల్ క్యాప్‌సొంతంచేసుకున్న ఈపేసర్ తర్వాత వేలంలో ఎవరూ తీసుకోకూపోవడంతో నెట్‌బౌలర్‌గా అవతారం ఎత్తాడు. తన ప్రతిభతో మళ్లీ ఐపిఎల్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చి గుజరాత్ టైటాన్స్ విజయాల్లో కీలకపాత్రపోషిస్తున్నాడు. 2013నుంచి 2015వరకూ చెన్నైతరపున ఆడిన మోహిత్‌శర్మ ధోనీకి నమ్మకస్తుడైన బౌలర్‌గా మారాడు. 2014సీజన్‌లో 16 మ్యాచ్‌ల్లో 23 వికెట్లతో పర్పుల్‌క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు. కానీ చెన్నై ఫ్రాంచైజీపై బిసిసిఐ రెండేళ్లపాటు నిషేధం విధించడంతో మోహిత్ పంజాబ్‌కు మారాడు. 2016:18 వరకూ ఆతడు పంజాబ్‌కింగ్స్ తరపున ఆడినా పెద్దగా రాణించలేకపోయాడు. 2019లో తిరిగి చెన్నై జట్టులోకి వెళ్లిన మోహిత్ గాయం కారణంగా ఒకే ఒక మ్యాచ్ ఆడాడు. 2020 సీజన్‌లో ఆతడు ఢిల్లీ కేపిటల్స్ తరపున ఆడాడు. తర్వాత ఫ్రాంచైజీలు వేలంలో మోహిత్‌శర్మను పట్టించుకోలేదు. సర్దరేచేయించకుని క్రికెట్ ఆడాలనిచూస్తున్న మోహిత్‌శర్మకు షాక్‌తగిలింది. 2022లో గుజరాత్ టైటాన్స్ ఐపిఎల్‌లోకి ఎంట్రీ ఇవ్వగా ఆఫ్రాంచైజీ హెడ్‌కోచ్‌గా బాధ్యతలుచేపట్టిన ఆశిష్‌నెహ్రానుంచి మోహిత్‌శర్మకు పిలుపు వచ్చింది. తర్వాత గుజరాత్ మేనేజ్‌మెంట్ వేలంలో 50 లక్షల బేస్‌ప్రైస్‌కు కొనుగోలుచేసింది. మొదటి మూడు మ్యాచ్‌లు ఛాన్స్‌రాలేదు. పంజాబ్‌తోజరిగిన మ్యాచ్‌లోకి వచ్చిన మోహిత్ 18రన్స్‌మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. రాజస్థాన్‌తోమ్యాచ్‌లో రెండు ఓవర్లే బౌలింగ్‌చేసిన మోహిత్ ఏడు రన్స్‌మాత్రమే ఇచ్చాడు. లక్నోతో జరిగిన మ్యాచ్‌లోకూడా రెండు వికెట్లుతీసాడు.





# అర్షదీప్ బంతి వేగానికి బిసిసిఐకి 60 లక్షల నష్టం!

**ముంబయి:** వాంఖడే వేదికగా ముంబయి ఇండియన్స్‌తోజరిగిన ఉత్కంఠపోరులో పంజాబ్‌కింగ్స్ చివరి ఓవర్‌లో విజయం సాధించింది. చివరి ఓవర్‌లో అర్షదీప్‌సింగ్ అద్భుతంగా బౌలింగ్‌చేసి పంజాబ్‌ను గెలిపించాడు. చివరి రెండు ఓవర్లలో ముంబై విజయానికి 31 పరుగులు అవసరం అయితే 19వ ఓవర్‌లో 15 వచ్చాయి. చివరి ఓవర్‌లో ముంబయి విజయానికి 16 పరుగులకు చేరింది. దీనితో పంజాబ్‌కెప్టెన్ సామ్‌కరన్ అర్షదీప్‌చేతికి బంతిని ఇచ్చాడు. ఒత్తిడిమధ్య టీమిండియా తరపున ఫైనల్ ఓవర్‌వేసి గెలిపించిన అనుభవం ఉన్న అర్షదీప్ చివరి ఓవర్‌ను అద్భుతంగా బౌలింగ్‌చేసాడు. మొదటి రెండు బంతులకు ఒక్కపరుగుమాత్రమే ఇచ్చిన అర్షదీప్ మూడో బంతికి అద్భుత యార్కర్‌తో తిలక్‌వర్మను బౌల్డ్‌చేసాడు. అర్షదీప్ బంతి వేగానికి మిడిల్‌స్టంప్ విరిగిపోయింది. నాలుగోబంతికి అచ్చుగుద్దినట్లు అదేలావేసిన అర్షదీప్ నేహాల్ వదేరాలను బౌల్డ్‌చేసాడు. ఈసారి కూడా మిడిల్‌స్టంప్ రెండు ముక్కలయింది. దీనితో రెండు వికెట్లు నష్టపంచేయడమేకాకుండా పంజాబ్‌జట్టు 13 పరుగుల తేడాతో విజయం అందుకోడానికి అర్షదీప్ కీలకం అయ్యాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 13 వికెట్లు తీసిన అర్షదీప్ పర్పుల్‌క్యాప్‌ను సొంతంచేసుకున్నాడు. అర్షదీప్ విరగ్గొట్టిన ఎల్ఇడి స్టంప్స్ జత ధర వేలడార్లలో ఉంటుంది. కెమేరా, ఎల్ఇడి లైట్లు, జింగ్ బెయిల్స్ ఉండటంతో ఈ స్టంప్స్ ధర ఎక్కువ. ఒక్కటి దెబ్బతిన్నా సెట్‌మొత్తం మార్చాలి. ఎల్ఇడి స్టంప్‌ధర రూ.24 లక్షలనుంచి రూ.30 లక్షలవరకూ ఉండే అవకాశం ఉంది. రెండు స్టింప్‌లకు కలిపి అర్షదీప్‌కారణంగా బిసిసిఐకి రూ.60లక్షలవరకూ నష్టం వాటిల్లింది.

# రిషబ్‌పంత్‌కు స్టార్ స్పోర్ట్స్ బంపర్ ఆఫర్



**న్యూఢిల్లీ:** రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఆటకు దూరం అయిన టీమిండియా వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్‌పంత్‌కు బంపర్ ఆఫర్ వచ్చింది. ఐపిఎల్‌సహా క్రికెట్‌మ్యాచ్‌లు ప్రసారంచేస్తున్న స్టార్‌స్పోర్ట్స్‌నుంచి ఆఫర్ భారీగా వచ్చింది. దేశంలోక్రికెట్‌పాపులారిటీని పెంచేందుకు స్టార్ స్పోర్ట్స్ కొత్తకొత్త క్యాంపెయిన్లు చేపడుతోంది. ఇందుకోసం ప్రముఖ క్రికెటర్లతో బిలీవ్ అంబాసిడర్లుగా ఒప్పందంచేసుకుంటోంది. ఈ అంబాసిడర్లు దేశంలో వివిధప్రాంతాలనుంచి వస్తారు. వేరువేరు ఐపిఎల్ టీమ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. విస్తృత ప్రచారంతో క్రికెట్, ఐపిఎల్‌పాపులారిటీపెంచడంతోపాటు ఫ్యాన్స్‌లో మరింతజోష్ తెచ్చేందుకు ప్రయత్నిస్తామని వెల్లడించింది. తమ ఫోకస్‌మొత్తం యంగ్‌టర్క్‌లపైనే ఉంటుందని వివరించింది. ప్రస్తుతం ఈతరహా అంబాసిడర్లు ఇద్దరుమాత్రమే ఉంటే ఇపుడు ఆ సంఖ్యను ఆరుగురికి పెంచింది. వీరిలో విరాట్‌కోహ్లీ, హార్దిక్‌పాండ్యా వంటి స్టార్‌ప్లేయర్లు ఉన్నారు. ఈ బృందంలోకి రిషబ్‌పంత్‌ను కూడా ఇపుడు ఎంపికచేసింది. పంత్ ఈసంస్థతో కలిసి పనిచేయడంవల్ల క్రికెట్‌పాపులారిటీ పెరుగుతుందని విశ్వసిస్తున్నట్లు స్టార్‌స్పోర్ట్స్ నిర్వాహకులు తెలిపారు. స్టార్‌స్పోర్ట్స్ బిలీవ్ అంబాసిడర్‌గా సంస్థతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందని పంత్ వెల్లడించాడు. క్రికెట్‌కు మరింత పాపులారిటీ తీసుకువస్తానని, కుర్రాళ్లలో ఈ క్రీడపట్ల క్రేజ్‌ను పెంచుతానని అన్నాడు.

# 8 బ్యాంకులపై ఆర్‌బిఐ వేటు!

**ముంబై, ఏప్రిల్ 23:** గత కొన్నేళ్లుగా బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు కఠిన చర్యలు తీసుకుంటోంది. దీంతో కొన్ని బ్యాంకుల లైసెన్స్‌ను ఆర్‌బిఐ రద్దు చేసింది. ఇది మాత్రమే కాదు, సెంట్రల్ బ్యాంకు



కొన్ని పెద్ద బ్యాంలకుపై భారీ జరిమానాలు విధించింది. రిజర్వ్ బ్యాంకు ఈ చర్య వల్ల సహకార బ్యాంకులు గరిష్ట నష్టాలను చవిచూస్తున్నాయి. మరోవైపు సహకార బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను వేగంగా విస్తరించాయి. అయితే ఈ బ్యాంకుల్లో అక్రమాలు వెలుగులోకి రావడంతో ఆర్‌బిఐ కఠిన చర్యలు తీసుకుంది. మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఎనిమిది సహకార బ్యాంకుల లైసెన్స్‌ను ఆర్‌బిఐ రద్దు చేసింది. నిబంధనలు పాటించని బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు 114 సార్లు జరిమానా విధించింది. సహకార బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను వేగంగా విస్తరించాయి. అయితే ఈ బ్యాంకుల్లో అక్రమాలు వెలుగులోకి రావడంతో ఆర్‌బిఐ కఠిన చర్యలు తీసుకుంది. ఈ బ్యాంకుల ద్వంద్వ స్థితి, బల హీనమైన ఫైనాన్సింగ్ వ్యాపారం కారణంగా ఈ సహకార బ్యాంకులు స్థానిక రాకీయ నాయకుల జోక్యంతో సమస్యను ఎదుర్కొంటున్నాయి. నిబంధనలను ఉల్లంఘిస్తున్న నేపథ్యంలో సహకార బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు చర్యలు ప్రారంభించింది. గత యేడాది ఎనిమిది బ్యాంకుల లైసెన్సులను రద్దు చేశారు. ముధోల కో-ఆపరేటివ్ బ్యాంకు, మిలాత్ కో-ఆపరేటివ్ బ్యాంకు, శ్రీ ఆనంద్ కో-ఆపరేటివ్ బ్యాంకు, రూపి కో-ఆపరేటివ్ బ్యాంకు, దక్కన్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు, లక్ష్మీ కో-ఆపరేటివ్ బ్యాంకు, సేవా వికాస్ కో-ఆపరేటివ్ బ్యాంకు, బాబాజీ డేట్ ఉమెన్స్ అర్బన్ బ్యాంకు వంటి బ్యాంకులపై కొరడా ఝులిపించింది. తగినంత మూలధనం లేకపోవడం, బ్యాంకింగ్ నియంత్రణ చట్టాన్ని పాటించకపోవడం వంటి కారణాలతో ఆర్‌బిఐ ఈ బ్యాంకుల లైసెన్స్‌లను రద్దు చేసింది. భవిష్యత్తులో ఆదాయం తగ్గేఅవకాశం ఉన్నందున ఈ బ్యాంకుల లైసెన్స్‌లు రద్దు చేసినట్లుగా ప్రకటించింది. గత కొన్నేళ్లుగా సహకార బ్యాంకింగ్ రంగంపై ఆర్‌బిఐ పటిష్ట పర్యవేక్షణ ఏర్పాటు చేసింది.

# విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

**ముంబై, ఏప్రిల్ 23:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటాప్రకారం భారత్‌లో విదేశీ మారక నిల్వలు వరుసగా రెండవ వారం కూడా పెరిగాయి. ప్రస్తుతం విదేశీ మారక నిల్వలు మొత్తం 586.41 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతకుముందు వారం కంటే ఇది 1.65బిలియన్లు ఎక్కువ. గత వారంలో మొత్తం నిల్వలు 6.306 బిలియన్ డాలర్లు పెరిగి 584.755 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2021 అక్టోబర్‌లో భారత్ విదేశీ నిల్వలు 645 బిలియన్ డాలర్ల రికార్డు స్థాయికి చేరాయి. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో రూపాయి విలువ పడిపోకుండా చూసే క్రమంలో రిజర్వ్ బ్యాంకు భారీగా డాలర్లు వ్యయం చేయడంతో గరిష్టస్థాయి నుంచి 100 బిలియన్ డాలర్లకుపైగా పడిపోయాయి. ఏప్రిల్ 14తో ముగిసినవారానికి యుఎస్‌ఇ 2.204 బిలియన్లు పెరిగి యుఎస్‌డి 516.635 బిలియన్లకు చేరుకుంది. యుఎస్-యేతర లాభం లేదా తరుగుదల విలువ విదేశీ మారక నిల్వలలో ఉన్న యూరో, పౌండ్, యెన్ వంటి కరెన్సీలు డాలర్‌పరంగా నిర్ణయించబడిన విదేశీకరెన్సీ ఆస్తులలోచేర్చారు. అపెక్స్ బ్యాంకు గణాంకాల ప్రకారం రిపోర్టింగ్ వారంలో ఐఎంఎఫ్‌తో భారత్



రిజర్వ్‌స్థానం యుఎస్‌డి 12 మిలియన్లు పెరిగి యుఎస్‌డి 5.19 బిలియన్లకు చేరుకుంది. భారతదేశం విదేశీ నిల్వలు వరుసగా రెండవ వారంలో పెరిగాయని కూడా వెల్లడించింది. దేశీయ కరెన్సీలో స్థిరత్వాన్ని కొనసాగించేందుకు విదేశీ మార్కెట్లలో ఆర్‌బిఐ జోక్యంతో ఏప్రిల్ 14, 2023న ఇది 584.76 బిలియన్ డాలర్ల నుంచి 1.657 బిలియన్ డాలర్లు పెరిగి 586.421బిలియన్లకు చేరిందన్నారు. విదేశీ నిల్వలు 9 నెలల్లో అత్యధికంగా పెరిగాయన్నారు. బంగారం నిల్వలు యుఎస్‌డి 521మిలియన్లు తగ్గి యుఎస్‌డి 46.125 బిలియన్లకు చేరుకున్నాయి. సెంట్రల్ బ్యాంకు ప్రకారం, స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ యుఎస్‌డి 38మిలియన్లు తగ్గి యుఎస్‌డి 18.412 బిలియ న్లకు చేరుకున్నాయి. మరో వైపు డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 81.77 నుంచి 82.09కు పడిపోయింది.

# వాణిజ్యం

# టాక్స్ పేయర్లపై సైబర్ నేరగాళ్ల ఫోకస్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** మోసాలు చేసి బతికే వాళ్లకు ప్రతి దానిలోనూ అవకాశాలు కనిపిస్తూనే ఉంటాయి. పైగా ప్రస్తుతం డిజిటల్ యుగం విస్తృతంగా వ్యాప్తి చెందిన తరుణంలో అన్ని పనులు ఉన్న చోటు నుంచే పూర్తి చేసుకోవడం పెరిగింది. సైబర్ నేరగాళ్లు వీటిని అదునుగా తీసుకుని కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. పాత ఆర్థిక సంవత్సరం ముగిసిన తరుణంలో చాలా మంది తమ టాక్స్ రిటర్న్లు ఫైల్ చేసే కంగారు లో ఉన్నారు. ఇప్పటి వరకు క్రెడిట్ కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఆధార్ కెవైసి మోసాలకు పాల్పడిన సైబర్ కేటుగాళ్ల వలలో ఇప్పుడు టాక్స్ పేయర్స్ చిక్కుకుంటున్నారు. అలా డబ్బు పోగొట్టుకుంటున్న ఘటనలు తాజాగా వెలుగులోకి వస్తున్నాయి. పన్నులు చెల్లించే వారి వివరాలు తెలుసుకుంటున్న సైబర్ నేరగాళ్లు, వారికి ఫేక్ ఎస్ఎంఎస్, ఇ-మెయిల్స్ పంపుతున్నారు. పాన్, ఆధార్ వంటి వివరాలను వెంటనే అప్‌డేట్ చేయాలని లేకుండా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని నమ్మ బలుకుతున్నారు. పొరపాటున వారి మాటలు నమ్మిన వారు పంపిన మేసేజీల్లోని లింక్స్ క్లిక్ చేస్తే, ఒక యాప్ మీ స్మార్ట్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ అవుతుంది. అందులో మీ బ్యాంకు వివరాలు, ఆధార్ వంటి కీలక సమాచారానికి సంబంధించి వివరాలను అడుగుతున్నారు. పొరపాటున వాటని నింపితే ఇక అంతే సంగతులు. విలువైన మీ పర్సనల్ సమాచారం సైబర్‌మోసగాళ్ల చేతిలోకి వెళ్లిపోతుంది. అందువల్ల వ్యక్తిగత వివరాలు,



సున్నితమైన బ్యాంకింగ్‌సమాచారం. ఫిన్‌నంబర్లు వంట వాటివివరాలను మోసగాళ్లకు అందకుండా జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఇందుకోసం ముందుగా అనుమానాస్పద లింక్స్, మెసేజీలకు దూరంగా ఉండడంచాలాముఖ్యం. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు అనుమానం వస్తే ముందుగా మీ బ్యాంకుకు సంప్రదించడం ఉత్తమం.

# యాక్సిస్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. ఎంపిక చేసిన కాలవ్యవధులపై బ్యాంకు 5 బేసిస్ పాయింట్లు పెంచా



మని బ్యాంకు ఒక ప్రకటనలో వెల్లడించింది. రూ.2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లపై 9 నెలల నుంచి యేడాది, 24 నెలల కాలవ్యవధిపై 5బేసిస్ పాయింట్లు పెంచడంతో వడ్డీరేటు 6శాతానికి మార్చింది. మొత్తంగా 7 రోజుల నుంచి 10 యేళ్లలోపు ఎఫ్‌డిలపై బ్యాంకు 3.5శాతం నుంచి 7.20శాతం మధ్య వడ్డీ ఇస్తోంది. 2 యేళ్ల నుంచి 30 నెలల మధ్య డిపాజిట్లకు అత్యధికంగా 7.20 శాతం వడ్డీని బ్యాంకు ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు 7.95శాతం వడ్డీని బ్యాంకు అందచేస్తోంది. బ్యాంకు అధికారం వెబ్‌సైట్ ప్రకారం, 7-45 రోజుల డిపాజిట్లకు 3.5శాతం, 46-60 రోజులకు 4శాతం, 61 రోజుల నుంచి 3 నెలలకు 4.5శాతం, 3-6నెలల మధ్య 4.75శాతం, 6-9నెలల మధ్య కాలానికి 5.75శాతం, యేడాది నుంచి యేడాది 24రోజులకు 6.8శాతం, యేడాది 24 రోజుల నుంచి 13 నెలలకు 7.1శాతం, 13 నెలల నుంచి 2యేళ్ల వరకు 7.15శాతం, 30 నెలల నుంచి 10యేళ్ల వరకు 7 శాతం వడ్డీ లభిస్తుంది. అన్ని కాలవ్యవధులపై సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50 శాతం వడ్డీ వర్తిస్తుంది.

# ఐటిసి అరుదైన ఘనత

**ముంబై, ఏప్రిల్ 23:** భారత్ ఎఫ్ఎంసిజి దిగ్గజం ఐటిసి మార్కెట్ విలువపరంగా అరుదైన ఘనతను సాధించింది.



దేశంలోనే 7వ అతిపెద్ద భారతీయ సంస్థగా నిలిచింది. ద్రవ్యోల్బణం, గ్రామీణ మార్కెట్లో బలహీన అమ్మ కాలు ఉన్నప్పటికీ కంపెనీ మెరుగ్గా రాణిస్తోంది. ఈ యేడాది ప్రారంభం నుంచే 21శాతం, గతేడాది కాలంలో 56శాతం మేర పుంజుకుంది. దాంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.5 లక్షల కోట్ల మార్కును కూడా దాటింది. ఈ మైలు రాయిని చేరిన 11వ కంపెనీగా మారిన అనంతరం, హెచ్‌డిఎఫ్‌సిని అధిగమించి ఏడవ అతిపెద్ద దేశీయ కంపెనీగా ఎదిగింది. గత మూడు సెషన్లలోనే ఐటిసిలో పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్ల సంపద రూ.11,400 కోట్లకు పైగా పెరిగింది. ఇదే సమయంలో కంపెనీ 56 శాతం రాబడిని ఇవ్వగా, ఇది మరో దిగ్గజం హిందుస్థాన్ యూనిలీవర్ స్టాక్ 13శాతం రాబడిని ఇచ్చింది.

# రికరింగ్ డిపాజిట్లపై బ్యాంకుల సూపర్ వడ్డీ ఆఫర్..

**ముంబై, ఏప్రిల్ 23:** స్వల్ప కాలిక అవసరాల కోసం పెట్టుబడులు పెట్టేందుకు మనలో చాలా మంది రికరింగ్ డిపాజిట్లను ఎంచుకుంటుంటారు. ఇందులో యేడాది యేడాది నుంచి 10 యేళ్ల కాలానికి డబ్బు దాచుకునేందుకు వెసులుబాటు ఉంటుంది. రెగ్యులర్ ఇన్‌కమ్ ఉండేవారు వీటిలో మంచి వడ్డీ ఆదాయాన్ని పొందవచ్చు. రిజర్వ్ బ్యాంకు వరుసగా ఆరుసార్లు వడ్డీరేట్లను పెంచడంతో అనేక పెట్టుబడి సాధనాల వడ్డీరేట్లు పెరిగాయి. ఈ క్రమంలో 5యేళ్ల కాలానికి చేసే ఆర్డీలపై మంచి రేటు ఆఫర్ చేస్తున్న ఫైనాన్స్ సంస్థల జాబితాలో డిసిబి బ్యాంకు ముందు స్థానంలో నిలిచింది. రికరింగ్ డిపాజిట్లపై బ్యాంకు 7.60శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఇన్వెస్టర్లు ఐదేళ్లపాటు ప్రతి నెల రూ.5వేలు ఇన్వెస్ట్ చేస్తే చివర్లో రూ.3.66 లక్షలు పొందుతారు. ఇక సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఐదేళ్ల కాలవ్యవధికి 7.5శాతంవడ్డీని అందిస్తుంది. చిన్నఫైనాన్స్ బ్యాంకుల్లో సూర్యోదయ్ ఉత్తమ రేటుతో ఐదేళ్లపాటు నెలకు రూ.5వేలు ఇన్వెస్ట్ చేస్తే రూ.3.65లక్షలు పొందవచ్చు. ఇక ప్రైవేట్ బ్యాంకర్ ఇండస్ ఇండ్ ఐదేళ్ల కాల వ్యవధి





కోసం ఆర్‌డిలపై 7.25 శాతం వడ్డీని అందిస్తోంది. ఇందులో ఐదేళ్ల పాటు నెలకు రూ.5వేలు పొదుపు చేసే వారికి రూ.3.62 లక్షలు లభిస్తాయి. ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ఉజ్జీవన్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు ఐదేళ్ల కాలవ్యవధి ఆర్‌డిలపై 7.20శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. వీటిలో ఎవరైనా ఇన్వెస్టర్ నెలకు రూ.5వేలు పెట్టుబడి పెడితే, వారు డిపాజిట్ ముగిసే సమయంలో రూ.3.62 లక్షలు అందుకుంటారు. చివరగా ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజాలైన యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకులతో సహా ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులు ఐదేళ్ల కాలానికి ఆర్‌డిలపై 7శాతం వడ్డీని అందిస్తున్నాయి. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు, ఆర్‌బిఎల్ బ్యాంకు, ఎస్ బ్యాంకులతో సహా ఇతర చిన్న ప్రైవేట్ బ్యాంకులు కూడా ఐదేళ్ల కాలానికి 7శాతం వడ్డీని అందిస్తామని హామీ ఇస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.